
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖ సిటీ
శుక్రవారం 18 ఆగస్టు 2017 | 16





ఎన్నికలపై మహా సంకటం

- భీమిలి కనెక్టివిటీపై తర్జనభర్జన
- ఆ ఐదు గ్రామాలను మినహాయించేస్తే పాలనాపరమైన ఇబ్బందులు
- జీవీఎంసీ అధికారుల వాదన
- ఆనందపురం, వేములవలస, గంభీరం గ్రామాలైనా కలపాలని ప్రతిపాదన
- కోర్టు కేసులపైనా అయోమయం
- ప్రభుత్వానికి లేఖ రాసే యోచనలో అధికారులు

మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) పరిధిలో వార్డుల సంఖ్యను 72 నుంచి 81కి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం జారీచేసిన గెజిట్ నోటిఫికేషన్ అధికారులను గందరగోళానికి గురిచేస్తోంది. జీవీఎంసీలో భీమిలి, అనకాపల్లి మునిసిపాలిటీలను విలీనం చేస్తూ ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీచేసింది. అయితే భీమిలికి జీవీఎంసీకి మధ్య వున్న ఐదు పంచాయతీలను విలీనం నుంచి మినహాయించడంతో రెండు ప్రాంతాలకు భౌగోళికంగా సంబంధాలు లేకుండా పోయినట్టయింది. దీనికితోడు కోర్టుల్లో వున్న కేసుల సంగతి కూడా ఉత్తర్వులో ప్రస్తావించకపోవడం అధికారులను అయోమయానికి గురిచేస్తోంది. వీటన్నింటిపైనా స్పష్టత కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయాలనే యోచనలో అధికారులు వున్నారు.

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

గత ఐదున్నరేళ్లుగా పాలకవర్గం లేకుండా ప్రత్యేక అధికారి పాలనతో నెట్టుకొస్తున్న జీవీఎంసీకి ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం బుధవారం జీవో నంబర్ 311ని విడుదల చేసింది. అనకాపల్లి మునిసిపాలిటీతోపాటు అనకాపల్లి-విశాఖ నగరం మధ్యన వున్న సలాపువానిపాలెం, వల్లూరు, తాడి, రాజులపాలెం, కొప్పాక పంచాయతీలను కూడా జీవీఎంసీలో విలీనం చేస్తున్నట్టు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. అయితే భీమిలిని విలీనం చేస్తున్నట్టు పేర్కొంటూనే నగరానికి భీమిలికి మధ్య వున్న కాపులుప్పాడ, చేపలుప్పాడ, జేవీ అగ్రహారం, నిడిగట్టు, నగరపాలెం పంచాయతీల విలీనంపై అభ్యంతరాలు వున్నందున వాటిని మినహాయిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఐదు గ్రామాలను మినహాయించేయడం వల్ల ... మిగతా 14వ పేజీలో



- లంబసింగిలో రూ.5 కోట్లతో రిసార్ట్స్, రెస్టారెంట్
- టెండర్లు ఖరారు.. నెలాఖరులో పనులు ప్రారంభం

డల్లాపల్లిలో పూల్ కాటేజీలు

- యారాడ, మంగమారిపేట, రుషికొండ బీచ్‌ల అభివృద్ధికి గ్రీన్‌సిగ్నల్
- రూ.17 కోట్లు విడుదల
- పర్యాటక ప్రాజెక్టులకు మోక్షం

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

పర్యాటక ప్రాజెక్టులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఏజెన్సీలోని లంబసింగి, డల్లాపల్లి గ్రామాల్లో రిసార్ట్స్ నిర్మాణానికి టెండర్లు ఖరారయ్యాయి. ఇంకా యారాడ, మంగమారిపేట, రుషికొండ బీచ్‌ల ... మిగతా 14వ పేజీలో

1234 రూ.2.11 లక్షలు



666... రూ.2.1 లక్షలు

- ఫ్యాన్సీ నంబర్లకు పెరిగిన పోటీ 11
- రవాణా శాఖకు రెండవ రోజు రూ.9.2 లక్షల ఆదాయం
- ప్రతి నంబర్ వేలం వేసిన అధికారులు

విచారణకు గడువు కోరాం

- మరో 2 నెలలు అవసరం
- రేపోమాపో ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు

'ఆంధ్రజ్యోతి'తో సిట్ ముఖ్య అధికారి వినీత్ బ్రిజ్‌లాల్



- రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్, ప్రభుత్వ భూముల కబ్జాకు సంబంధించిన 337 ఫిర్యాదులపైనే దర్యాప్తు
- ఇప్పటివరకూ 112 ఫిర్యాదులపై విచారణ పూర్తి
- 450 ఎకరాల వివరాలు రాబట్టగలిగాం
- మరో 100 ఎకరాల వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం
- మాజీ సైనికుల పేరిట భూముల కేటాయింపుపై దృష్టి
- ఇప్పట్లో ఐఏఎస్‌లను ప్రశ్నించే అవకాశం లేదు
- మెడ్‌టెక్ భూములకు పరిహారం పంపిణీపై పరిశీలన
- ముదపాక వ్యవహారంపై ఇప్పటికే కేసు నమోదు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

విశాఖ భూకుంభకోణంపై దర్యాప్తునకు మరో రెండు నెలల సమయం అవసరమని, ఆ మేరకు ప్రభుత్వం నుంచి ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశం వున్నదని సిట్ ముఖ్య అధికారి వినీత్‌బ్రిజ్‌లాల్ ... మిగతా 11వ పేజీలో

గణేష్ భార్యను విచారించిన సిట్ 11

- మరొక మహిళను కూడా...

జైలుశిక్ష పడిన ఉద్యోగికి జీతం!

- విధుల్లోను కొనసాగింపు
- రెండు నెలల క్రితం ఉద్యోగుల సంఘం ఫిర్యాదు 2

అక్టోబర్ 6 వరకు తిరుమల బెర్తులు ఫుల్ 6



ఇగ్నో కోర్సుల ప్రవేశాలకు నేటితో గడువు పూర్తి

ఎంవీపీకాలనీ, ఆగస్టు 17:
ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) మాస్టర్స్, పీజీ డిప్లొమా, డిప్లొమా కోర్సులలో జూలై-2017 సెషన్ ప్రవేశాల గడువు శుక్రవారంతో ముగుస్తుందని ఇగ్నో ప్రాంతీయ కేంద్రం సంచాలకుడు డాక్టర్ ఎస్.రాజారావు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమ గోదావరి, యానాం నివాసితులు విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. కాగా బీఏ, బీకాం, బీఎస్సీ, బీటీఎస్, బీఎస్‌డబ్ల్యు కోర్సులలో చేరాలనుకునే ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఎటువంటి ప్రవేశ రుసుములో చెల్లించనవసరం లేదని, రాయితీ కల్పిస్తున్నామన్నారు. అభ్యర్థులు పూర్తి సమాచారం కోసం విశాఖలోని ఉషోదయ జంక్షన్‌లో వున్న ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని కానీ విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, గాజువాక, విజయనగరం, శ్రీకాకుళం, ఎచ్చెర్ల, అమలాపురం, రాజాం, తుని, అనకాపల్లిలలోని ఇగ్నో అధ్యయన కేంద్రాలను గాని సంప్రదించవచ్చని తెలిపారు. లేదా Website:https://onlin-eadmis-sion.igno.uac.in/admission సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు 0891-2511200/300/400, 8499084428 ఫోన్ నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

సెప్టెంబర్ 6 నుంచి స్పెషల్ డ్రైవ్ పరీక్షలు

ఎంవీపీకాలనీ, ఆగస్టు 17:
ఆంధ్ర విశ్వవిద్యాలయం బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల స్పెషల్ డ్రైవ్ పరీక్షలు సెప్టెంబరు ఆరో తేదీ నుంచి నగరంలోని బీవీకే కళాశాలలో జరుగుతాయని ఏయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఒక ప్రకటనలో తెలిపింది. పరీక్షల టైమ్‌టేబుల్ aucoe.infoలో లభ్యమవుతుందని, అభ్యర్థులు తమ హాల్ టికెట్లను పరీక్షలకు మూడు రోజులు ముందుగా పరీక్ష కేంద్రం నుంచి తీసుకోవాలని పేర్కొంది. వివరాలకు 0891-2844029 ఫోన్ నంబర్‌ను సంప్రదించవచ్చు.

పోలీసు దర్యాప్తునకు సహకరిస్తున్నాం: సిట్

విశాఖపట్నం, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి):
ఏ ఒక్కరినీ సిట్ అరెస్టు చేయదని... పోలీసు దర్యాప్తునకు సహకరిస్తుందని సిట్ అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. సిట్ ప్రభుత్వ మార్గదర్శకాల ఆధారంగా మాత్రమే విచారణ కొనసాగిస్తుందన్నారు. సిట్ ఎఫ్ఐఆర్‌ల నమోదు, కేసు దర్యాప్తు వంటివి చేయదని స్పష్టం చేశారు. ఫిర్యాదులపై సిట్ విచారణ విధానానికి, పోలీసు దర్యాప్తునకు తేడా వుందన్న విషయాన్ని గుర్తించాలని ప్రకటనలో తెలిపారు. పోలీసు దర్యాప్తు అధికారులు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ పరిధిలో దర్యాప్తు చేయదన్నారు. సిట్ విచారణ ప్రభుత్వ ఉత్తర్వులలో ఉదహరించిన ప్రకారం జరుగుతుందని, భూ రికార్డుల అవకతవకలు, అక్రమ భూ బదలాయింపులు, భాగస్వామ్యం వున్న ప్రభుత్వ, ప్రైవేటు వ్యక్తుల గుర్తింపు, అక్రమంగా లబ్ధి పొందినవారిని గుర్తించడం, అక్రమ నిరభ్యంతర పత్రాల జారీలో ఉద్యోగుల ప్రమేయంపై సిట్ విచారణ సాగిస్తుందని బ్రిజ్‌లాల్ పేర్కొన్నారు.

హోటల్ గ్రాండ్‌బేలో బెంగాలీ ఫుడ్ ఫెస్టివల్

మహారాణిపేట, ఆగస్టు 17:
వెల్‌కమ్ గ్రూప్ హోటల్ గ్రాండ్‌బే కేఫ్ ఓషానిక్‌లో శుక్రవారం నుంచి ఈ నెల 27 వరకు రాత్రి డిన్నర్‌గా బెంగాలీ రుచులను అందిస్తూ 'బెంగాలీ ఫుడ్ ఫెస్టివల్'ను నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో హోటల్ మాస్టర్ చెఫ్ శరత్ కారే మాట్లాడుతూ బెంగాలీ సంప్రదాయాలకు అనుగుణంగా ఈ ఫెస్టివల్‌లో వివిధ రకాల వంటకాలను అందిస్తామన్నారు. బెంగాల్‌లో పేరొందిన మురుగిర్ రోష్, చిన్‌గిరి మలాయి కర్రీ, మచ్చెర్‌జోల్ తదితర వంటకాలను సందర్శకులకు అందిస్తామన్నారు. వీటిని ప్రత్యేకంగా బెంగాలీ చెఫ్ సత్యజిత్ గోసామి తయారుచేస్తారని పేర్కొన్నారు.



స్మార్ట్‌సిటీ లక్ష్యానికి తూట్లు

మహా నగరంలోని వీధి రోడ్లనే పశువుల కొట్టాంగా మార్చుతున్న వైనం

పరిసర ప్రాంతాల్లో రాజ్యమేలుతున్న దుర్గంధం

తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు

ఫిర్యాదులొచ్చినా పట్టించుకోని జీవీఎంసీ అధికారులు



ఏయూ డౌన్‌లో రోడ్డుపై పశువులను కట్టిన దృశ్యం




కలెక్టరేట్ సమీపంలో..

విశాఖపట్నం, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి):
స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకుంటున్న విశాఖ నగరానికి పలువురు పశువుల పెంపకందారులు తూట్లు పొడుస్తున్నారు. వీధి రోడ్లను పశువుల కొట్టాంగా మార్చుకుని రోడ్డుకు ఇరువైపులా పశువులను కట్టేస్తున్నారు. దీనివల్ల రోడ్లన్నీ చిత్తడిగా మారడంతోపాటు పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య సమస్య తలెత్తుతుండడంతో పాటు దుర్గంధం రాజ్యమేలుతోంది. మహానగరంలోని మిగిలిన ప్రాంతాల్లోని పరిస్థితిని పక్కన పెడితే స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చేయాలని ప్రతిపాదించిన బీచ్‌రోడ్డు, కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొనడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. నగరంలో అత్యంత సంపన్నులైన వారిలో ఎక్కువమంది బీచ్‌రోడ్డులోని కిర్లంపూడిలే అవుట్‌లో నివాసముంటున్నారు. అటువంటి ప్రాంతంలో జీవీఎంసీ గెస్ట్‌హౌస్‌కు ఆనుకుని వున్న ప్రదేశంలో పశువులు ఇష్టారాజ్యంగా సంచరిస్తున్నాయి. ఈ ప్రాంతానికి చెందిన కొంతమంది పశువుల పెంపకందారులు రోడ్డుపైనే ఆవులు, గేదెలను కట్టేస్తున్నారు. దీనివల్ల పశువుల పేడ, మూత్రంతో రోడ్లన్నీ చిత్తడిగా మారిపోతున్నాయి.

అంతేకాక పశువుల పేడను తీసి పక్కనే వున్న డ్రైనేజీల్లో పడేస్తుండడంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. డ్రైనేజీల్లో పేడ పేరుకుపోవడంతో మురుగునీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి అప్పుడప్పుడు డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నాయి. దీనిపై కిర్లంపూడి లేఅవుట్ రెసిడెంట్స్ వెల్ఫేర్ ఆసోషియేషన్ ప్రతినిధులు జీవీఎంసీ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా తగిన స్పందన లేదంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అదేవిధంగా కలెక్టరేట్‌కు ఆనుకుని వున్న పందిమెట్ట పరిసరప్రాంతాల్లో కూడా రోడ్లపైనే పశువులను కట్టేస్తుండడంతో స్థానికులతోపాటు వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్మార్ట్‌సిటీ ప్రాజెక్టుల అమలు తీరును పరిశీలించేందుకు దేశ, విదేశాల నుంచి ప్రతినిధి బృందాలు తరచూ నగరానికి వస్తున్నాయి. ఆయా బృందాలకు ఇలాంటి దృశ్యాలు కంటపడితే కోట్లాది రూపాయల వ్యయంతో నగరాన్ని సుందరీకరించిన జీవీఎంసీ అధికారుల శ్రమ బూడిదలో పోసిన పన్నీరులా మారిపోయే ప్రమాదం వుంది. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు సమస్య పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా వుంది.



దుర్గంధభరితంగా డ్రైనేజీ..



కిర్లంపూడి లేఅవుట్‌లో నడిరోడ్డుపై ఉన్న పశువులు

జైలుశిక్ష పడిన ఉద్యోగికి జీతం!

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)
ఇది ఓ విచిత్రమైన కేసు. ఓ గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్‌ఓ) లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖాధికారులకు దొరికిపోయాడు. ఆ కేసు ఏసీబీ న్యాయస్థానంలో రుజువైంది. రెండు సెక్షన్ల కింద న్యాయమూర్తి రెండేళ్ల చొప్పున జైలుశిక్ష, రూ.2 వేలు చొప్పున జరిమానా విధించారు. ప్రభుత్వ ఉద్యోగికి జైలుశిక్ష పడితే వెంటనే ఉద్యోగం నుంచి తొలగించాల్సి వుంటుందని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. ఈ కేసులో ఆ ఉద్యోగిని జైలుకు తరలించకుండా, తిరిగి మరో ప్రాంతానికి బదిలీ చేసి అక్కడ కొనసాగిస్తూ నెలనెలా జీతాలు ఇచ్చారు. ఈ విషయం ఈ నోట ఆ నోట పాకి బయటకు రావడంతో ఆకస్మికంగా ఆ ఉద్యోగి అదృశ్యమైపోయాడు. దీనిపై ఉద్యోగ సంఘాలు జిల్లా రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి రెండు నెలలైంది. ఇప్పటివరకు ఎటువంటి చర్యలు లేవు.

> విధుల్లోను కొనసాగింపు
>
> రెండు నెలల క్రితం ఉద్యోగుల సంఘం ఫిర్యాదు

ఇవీ లోపాలు..

- రోలుగుంట తహసీల్దార్‌కు తీర్పు కాపీ అందించలేదు.
- కొయ్యూరు తహసీల్దార్‌కు కూడా కేసు విషయం తెలియపరచలేదు. అక్కడి నుంచి బదిలీ చేశారు.
- జి.మాడుగుల తహసీల్దార్‌కు కూడా సురేశ్‌పై కేసు వున్న విషయం, శిక్ష పడిన సంగతి తెలియదు. దాంతో విధుల్లో చేర్చుకున్నారు. అక్కడ ఆయనకు సుమారుగా రూ.2 లక్షలకు పైగా జీతం అందించారు.
- ఆకస్మికంగా ఎందుకు విధులు మానేసి వెళ్లిపోయాడో విచారణ కూడా లేదు.

ఇదీ జరిగింది

పిల్లిగుల్లి సురేశ్ అనే గ్రామ రెవెన్యూ అధికారి రోలుగుంట మండలం కుసర్లపూడిలో పనిచేస్తున్నప్పుడు రూ.2 వేలు లంచం తీసుకుంటూ 2008లో ఏసీబీకి దొరికిపోయాడు. ఈ కేసు ఏసీబీ న్యాయస్థానంలో చాలాకాలం విచారణ జరిగింది. చివరకు ఆయన లంచం తీసుకున్నట్టు రుజువైంది. రెండు సెక్షన్ల కింద వీఆర్‌ఓ సురేశ్‌కు రెండేళ్ల జైలుశిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. అంటే నాలుగేళ్ల జైలు, రూ.4 వేల జరిమానా కట్టాలి.

ఈ తీర్పుపై వీఆర్‌ఓ అప్పీల్‌కు వెళ్లవచ్చు. కానీ వెళ్లలేదు. అంటే శిక్ష అమలు కావాలి. అయితే ఆయన జైలుకు వెళ్లలేదు. విధుల్లోనే కొనసాగాడు. ఈ తీర్పు (26-11-2014) వచ్చినప్పుడు ఆయన కొయ్యూరు మండలంలో పనిచేస్తున్నాడు. వెంటనే అక్కడి నుంచి జి.మాడుగులకు బదిలీ చేశారు. ఇది పూర్తిగా నిబంధనలకు విరుద్ధం.

జి.మాడుగులలో 2015 జనవరి నుంచి ఫిబ్రవరి 2016 వరకు జీతం తీసుకున్నాడు. అక్రమంగా విధుల్లో కొనసాగుతున్నాడని బయటకు రావడంతో అక్కడి నుంచి అదృశ్యమైపోయాడు. ఈ వీఆర్‌ఓ ఉద్యోగ సంఘ నాయకులకు కావలసిన వ్యక్తి కావడంతో వారంతా అతడిని రక్షించడానికి ఈ విధంగా చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఫిర్యాదు అందింది, విచారణ చేస్తున్నాం

-చంద్రశేఖరరెడ్డి, డీఆర్‌ఓ

వీఆర్‌ఓ సురేశ్ విషయమై ఫిర్యాదు అందిందని, దానిపై విచారణ చేస్తున్నామని జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరెడ్డి తెలిపారు.

పరమానందయ్య శిష్యులు షూటింగ్ ప్రారంభం



క్లాప్ కొడుతున్న వీసీ జి.నాగేశ్వరరావు

బీచ్ రోడ్డు : జయంబి క్రియేషన్ వారి పరమానందయ్య శిష్యులు చిత్రం గురువారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది. తొలి సన్నివేశానికి ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు క్లాప్ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరమానందయ్య శిష్యులు అంటే మనందరికి వినోదంతో కూడిన కథ గుర్తుకు వస్తుందన్నారు. సమాజంపై సినిమా ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. దేశం మేలు కోసం ఈ సినిమాలోని పరమానందయ్య శిష్యులు దేనికైనా సిద్ధపడే క్యారెక్టర్ పోషిస్తున్నారన్నారు. దీని వల్ల యువత అదే మార్గంలో ప్రయాణించి దేశ రక్షణ కోసం ఆలోచిస్తారన్నారు. వైజాగ్‌కు చెందిన యువకులు ఈ సినిమా ద్వారా పరిచయం అవ్వడం చలా సంతోషమన్నారు. అదే విధంగా విశాఖ నగర అందాలు చిత్ర పరిశ్రమకు చాలా ఉపయోగపడుతుందన్నారు. అనంతరం చిత్ర దర్శకుడు డీఎస్ వర్మ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం మా పరమానందయ్య శిష్యులు ఏ విధంగా పోరాడారో...వాళ్లు దేశానికి చేసిన మంచి ఏమిటో ఈ చిత్రం ద్వారా చూపిస్తున్నట్టు తెలిపారు. ఈ సినిమాలో నూతన నటీనటులతో పాటు సీనియర్ నటులు కూడా నటిస్తున్నారని చెప్పారు. ఈ చిత్రాన్ని 60 శాతం విశాఖలో, మిగిలిన 40 శాతం విదేశాల్లో చిత్రీకరించనున్నట్టు తెలిపారు. సుమారు రూ.5 కోట్లతో నిర్మించనున్న ఈ చిత్రానికి నిర్మాతగా సుధాకర్, చాయా గ్రహణం వీఆర్ జగంత్, సంగీతం తేజ్ మెర్విన్ అందిస్తున్నారని తెలిపారు.

లడ్డూ, పులిహోర విక్రయాలు అదుర్స్

అప్పన్న ఆలయానికి రూ.11.65 లక్షల ఆదాయం



ప్రసాదాలు తయారు చేస్తున్న సిబ్బంది

సింహాచలం : వరుస సెలవుల నేపథ్యంలో అప్పన్న ఆలయానికి భక్తుల తాకిడి పెరగడంతో ప్రసాదాల విక్రయాలు గణనీయంగా పెరిగాయి. ఈనెల 12 నుంచి వరుసగా నాలుగు రోజులు సెలవులు రావడంతో 81,500 లడ్డూలు, 70వేల పులిహోర ప్రసాదాల విక్రయాలు జరిగాయి. లడ్డూ ప్రసాదాల విక్రయాల ద్వారా రూ.8,15,000, పులిహోర ప్రసాదాల విక్రయాల ద్వారా రూ.3,50,000 వెరసి రూ.11.65లక్షల ఆదాయం సమకూరినట్టు దేవాలయ అధికారులు తెలిపారు.

సిటీ పోలీస్ లోగో డిజైన్ విజేత క్రాంతిస్వరూప్



క్రాంతిస్వరూప్‌కు బహుమతి అందిస్తున్న సీపీ

విశాఖపట్నం, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): విశాఖ సిటీ పోలీస్ లోగో డిజైన్ పోటీల్లో నగరానికి చెందిన కె. క్రాంతిస్వరూప్ విజేతగా నిలిచారు. ఈ మేరకు క్రాంతిస్వరూప్‌కు సీపీ యోగానంద్ రూ.20 వేల నగదు బహుమతిని గురువారం అందజేశారు. సిటీ పోలీసులకు ప్రత్యేకంగా లోగో ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఉత్తమ డిజైన్లను తయారుచేసి పంపాలంటూ నగర పోలీసులు కొద్దిరోజుల కిందట నగరవాసుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించారు. చాలామంది దీనికి స్పందించి లోగోలను డిజైన్ చేసి పంపించారు. వీరిలో సిటీ స్పెషల్‌బ్రాంచిలో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న శ్రీనివాసరావు కుమారుడు క్రాంతిస్వరూప్ అన్ని అంశాలను ప్రతిబింబించేలా రూపొందించిన లోగోని సీపీ యోగానంద్ ఎంపిక చేశారు. ఉత్తమ డిజైన్ పంపిన వారికి రూ.10 వేలు నగదు బహుమతి ఇవ్వనున్నట్టు ముందుగా ప్రకటించినప్పటికీ తర్వాత దీనిని రూ.20 వేలకు పెంచారు. సివిల్ సర్వీస్‌కు ఎంపిక కావడమే లక్ష్యంగా పెట్టుకున్న క్రాంతిస్వరూప్‌ని సీపీ యోగానంద్ అభినందించారు.

నీటి పన్ను కేటగిరి మార్పులపై అభ్యంతరాల స్వీకరణ

విశాఖపట్నం: జీవీఎంసీ పరిధిలో కుళాయి కనెక్షన్ల కేటగిరి మార్పు గురించి తీసుకున్న నిర్ణయంపై ఈనెల 22లోగా అభ్యంతరాలను తెలియజేసేందుకు జీవీఎంసీ నీటి సరఫరా విభాగం అధికారులు నగరవాసులకు అవకాశం కల్పించారు. నగరంలో బల్క్, సెమీబల్క్, డొమెస్టిక్ కేటగిరిల్లో ప్రస్తుతం 1.90 లక్షల నీటి కనెక్షన్లు వున్నాయి. వీటన్నింటి వల్ల ఏటా సుమారు రూ.198 కోట్లు చార్జీలు వసూలు కావాల్సి వుండగా, రూ.190 కోట్ల వరకూ వసూలవుతోంది. డొమెస్టిక్ కనెక్షన్ కలిగిన వారు నెలకు రూ.120, బీపీఎల్ కుటుంబాలు రూ.60, 3/4 ఇంచుల కనెక్షన్ కలిగినవాళ్లు రూ.160 చొప్పున చెల్లిస్తున్నారు. అయితే కొంత మంది కమర్షియల్ కేటగిరిలో ఆస్తిపన్ను చెల్లిస్తున్నప్పటికీ, నీటి చార్జీలను మాత్రం డొమెస్టిక్ కేటగిరి కిందనే చెల్లిస్తున్నారు.

దీనివల్ల జీవీఎంసీ ఆదాయానికి భారీగా గండిపడుతోంది. దీంతో ఆస్తిపన్ను కమిర్షియల్ కేటగిరిలో చెల్లిస్తున్న వారంతా నీటి చార్జీలను కూడా కమర్షియల్ కేటగిరిలోనే చెల్లించేలా నీటి సరఫరా విభాగం అధికారులు ప్రణాళికలు రూపొందించారు. జీవీఎంసీ పరిధిలో కమిర్షియల్ కేటగిరిలో ఆస్తిపన్ను

చెల్లిస్తూ డొమెస్టిక్ కేటగిరిలో నీటిపన్ను చెల్లిస్తున్న అసెస్‌మెంట్ల సంఖ్య సుమారు ఎనిమిది నుంచి పది లక్షల వరకూ కనెక్షన్లు వుండవచ్చునని అంచనా వేస్తున్నారు. వారందరినీ కమర్షియల్ కేటగిరిలో తీసుకువచ్చినట్టయితే జీవీఎంసీకి ఏటా నాలుగైదు కోట్ల రూపాయల వరకూ ఆదాయం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. దీనిపై ఎవరికైనా అభ్యంతరాలు వుంటే తమకు తెలియజేయాలంటూ ఈ నెల 16 నుంచి 23 వరకూ గడువు ఇచ్చినట్టు నీటిసరఫరా విభాగం ఎస్ఈ ఆనందరావు తెలిపారు.

కళలకు నిలయం విశాఖ : ఏయూ వీసీ

ఎంవీపీకాలనీ: విశాఖ నగరం కళలకు నిలయమని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఉదయం ఏయూ సంగీత విభాగంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా బెంగళూరుకు చెందిన సంగీతకారులు శంకరశాస్త్రిని వర్సిటీ తరపున సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నిపుణుల మార్గదర్శకం ఎంతో అవసరమన్నారు. ప్రత్యక్షంగా నేర్చుకుంటూ ఆసక్తితో ముందుకు సాగాలని, ఏయూ గర్వించే స్థాయికెదగాలని ఆకాంక్షించారు. కర్ణాటక సంగీత విద్వాంసుడు శంకరశాస్త్రి మాట్లాడుతూ గాయకుడు, శ్రోత సంగీతాన్ని ఆస్వాదించగలరన్నారు. కర్ణాటక సంగీత సాధన, అభ్యసన విధానాలను వివరించారు. విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ కార్యదర్శి జీఆర్‌కే ప్రసాద్ (రాంబాబు), విభాగాధిపతి ఆచార్య సరస్వతి పాల్గొన్నారు.

మొసలికి నాలుగు పిల్లలు

ఆరిలోవ: ఇందిరా గాంధీ జంతు ప్రదర్శన శాలలోని బురద నీటి మొసలికి నాలుగు పిల్లలు పుట్టాయి. బుధవారం ఒక పిల్ల గుడ్డు నుంచి బయటకు రాగా, గురువారం మూడు పిల్లలు గుడ్ల నుంచి వచ్చాయని జూ అధికారులు తెలిపారు. శుక్రవారం మరిన్ని పిల్లలు బయటకు రానున్నాయని తెలిపారు.

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం రేపు

బీచ్ రోడ్డు : 177వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ అధ్యక్షుడు పీఎన్ మూర్తి తెలిపారు. వైజాగ్ ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 6:30 గంటలకు బీచ్ రోడ్డులో వున్న కాళీమాత ఆలయం నుంచి ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. సబ్‌మైరన్ మ్యూజియం వరకు ర్యాలీ ఉంటుందన్నారు. శని, ఆదివారాల్లో విశాఖ మ్యూజియంలో ఫొటో ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.

అప్పన్న నిత్యాన్న పథకానికి విరాళం

సింహాచలం : అప్పన్న నిత్యాన్నప్రసాద పథకానికి పెందుర్తికి చెందిన ఈటి రామకృష్ణ దంపతులు రూ.లక్ష విరాళంగా సమర్పించారు. ఆ మొత్తాన్ని చెక్కు రూపంలో గురువారం సహాయ కార్యనిర్వాహణాధికారి మోర్తా వెంకట కృష్ణమాచార్యులకు అందజేశారు.

అప్పన్న సేవలో ప్రముఖులు

అప్పన్న ఆలయాన్ని ఛత్తీస్‌గఢ్ రాజ్య వన వికాస్ నిగమ్ లిమిటెడ్ ఛైర్మన్ మాడి శ్రీనివాసరావు దంపతులు గురువారం దర్శించుకున్నారు. అంతరాలయంలో పూజల అనంతరం ఆలయ అధికారులు స్వామి ప్రసాదం అందించారు.

సింహగిరిపై పెళ్లిళ్లు

సింహగిరిపై ఈనెల 16, 17 తేదీల్లో 76జంటలు పెళ్లిళ్ల చేసుకున్నారు. అలాగే ఇతర ప్రాంతాల్లో పెళ్లిళ్ల చేసుకున్న నవ దంపతులు స్వామి దర్శనానికి తరలిరావడంతో అప్పన్న ఆలయం కిటకిటలాడింది.

పోటు నూతన భవనం ప్రారంభం రేపు

వరాహలక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో సుమారు రూ.8కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టిన పోటు(పాకశాల)లోని రెండో నూతన భవనాన్ని శనివారం ప్రారంభించేందుకు దేవాలయ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

దిగుడు బావులకు రక్షణ గోడలు నిర్మించాలి

ప్రమాదాల నివారణకు ముందస్తుగా 72వ వార్డు పరిధిలో గల దిగుడు బావులకు రక్షణ గోడలు నిర్మించాలని అధికారులను మదరిం డియా చారిటబుల్ ట్రస్ట్ వార్డు కో-ఆర్డినేటర్ వి.బాలభానుమూర్తి కోరారు.

మంత్రి అనుచిత వ్యాఖ్యలకు నిరసన

కొమ్మాది: మంత్రి ఆదినారాయణరెడ్డి ఎస్సీ వర్గ ప్రజలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా వైసీపీ ఎస్సీ సెల్ నాయకుడు సియాద్రి కనకరాజు ఆధ్వర్యంలో కొమ్మాదిలోని అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు.

రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛ సమ్‌వాద్

విశాఖపట్నం: తూర్పుకోస్తా రైల్వే వాల్తేరు డివిజన్ నిర్వహిస్తున్న స్వచ్ఛతా పక్వాడా పక్షోత్సవాల్లో భాగంగా గురువారం రైల్వే స్టేషన్‌లో పరిశుభ్రతపై అవగాహన (స్వచ్ఛ సమ్‌వాద్) కార్యక్రమం నిర్వహించారు. నేరుగా ప్రయాణికులకు వద్దకు వెళ్లి పారిశుధ్య నిర్వహణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వాల్తేరు డివిజన్ డీసీఎం కో-ఆర్డినేషన్ జి.సునీల్‌కుమార్, స్టేషన్ డైరెక్టర్ దివాకర్ పండా, కమర్షియల్ మేనేజర్ రామకృష్ణ, ప్రభాకర్‌తోపాటు సంత్ నిరంకారి మిషన్ సేవాదళ్ సభ్యులు, జ్ఞానాపురం ప్రవేశ ద్వారం వద్ద ఉన్న ఆటో డ్రైవర్ల యూనియన్ సభ్యులు పాల్గొని రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌పారమ్‌లను శుభ్రం చేశారు. స్టేషన్ పరిసరాల్లో చెత్తా చెదారాన్ని ఎత్తివేయడంతోపాటు పిచ్చిమొక్కలను తొలగించారు. స్వచ్ఛ సమ్‌వాద్ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత నిర్వహణ అనే అంశంపై పాఠశాలలో విద్యార్థులకు పెయింటింగ్, పోస్టర్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజేతలతోపాటు ప్రాతినిధ్యం వహించిన చిన్నారులందరికి ధ్రువ పత్రాలు అందజేశారు.

• వానొస్తే చెరువే...



భీమిలిలో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. బస్టాండు, మెయిన్‌రోడ్డు, గంటస్తంభం, సెయింటాన్స్ పాఠశాల ప్రాంతాల్లో నీరు నిలిచిపోయింది. పాదచారులు, వాహనచోదకులు రాకపోకలకు అవస్థలు పడ్డారు.
-భీమునిపట్నం

జోన్ వన్ కార్యాలయం కోసం స్థల పరిశీలన

పీఎంపాలెం: మధురవాడ జోనల్ కార్యాలయానికి భవన నిర్మాణం చేపట్టేందుకు జాయింట్ కలెక్టర్ సృజన గురువారం ఉదయం స్థల పరిశీలన జరిపారు. అన్యాక్రాంతానికి గురైన మధురవాడ సర్వే నంబరు 363/1 కు చెందిన ప్రభుత్వ భూమిని ఈ నెల 4వ తేదీన రూరల్ తహసీల్దార్ స్వాధీనం చేసుకున్న సంగతి విదితమే. ఈ మేరకు సదరు సర్వే నంబరులో 74 సెంట్లు, అలాగే 325/2 లో 26 సెంట్ల ఎకరా భూమి విస్తీర్ణ స్థలాన్ని మధురవాడ జోనల్ కార్యాలయం భవన నిర్మాణానికి కేటాయించేందుకు జేసీ సృజన క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు.ఆమె వెంట మధురవాడ జోనల్ కమిషనర్ పి.ఎం.సత్యవేణి, రూరల్ తహసీల్దార్ భాస్కరరెడ్డి తదితరులు ఉన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న జేసీ సృజన

రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం

సింహాచలం : మహావిశాఖ 72వ వార్డు గోశాల లేఅవుట్‌కు చెందిన ముగ్గు సంపత్ వినయ్ కిందట నెల 29వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో కోమాలో ఉన్నాడు. బాధితుడికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.3.45లక్షలు మంజూరయ్యాయని అడివివరం సహకార సంఘం పాలకమండలి అధ్యక్షులు కర్రి అప్పలస్వామి తెలిపారు. మంత్రి గంటా శ్రీనివాసరావు స్వయంగా సీఎం దృష్టికి సమస్యను తీసుకువెళ్లి ఆర్థిక సహాయాన్ని అందించడంలో కృషి చేశారని తెలిపారు. మంజూరైన సొమ్మును చెక్కు రూపంలో గురువారం బాధితుడి మావయ్య తాలాడ రామారావుకు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు గంట్ల కిరణ్‌కుమార్, రాజనాల సత్యనారాయణ, బాధితుడి తల్లిదండ్రులు సుగుణ, అప్పలరాజు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ధ్రువపత్రాల పరిశీలన

పద్మనాభం: మండల పరిషత్తు కార్యాలయంలో స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ధ్రువపత్రాలను గురువారం పరిశీలించారు. పద్మనాభంలోని ఆంధ్రబ్యాంకు, ఏపీ గ్రామీణ వికాస్‌బ్యాంకు పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్ల ద్వారా దరఖాస్తు చేసుకున్న సుమారు 500మంది లబ్ధిదారులకు చెందిన ఆధార్, కుల, ఆదాయ ధ్రువపత్రాలను మండల కమిటీ ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు, ఎంపీడీవో సీహెచ్.నిర్మలాదేవి, ఆంధ్రా బ్యాంకు, ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంకుల మేనేజర్లు మనోజ్‌కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పీఎంపాలెం : స్వయం ఉపాధి పథకం కింద రుణాలు మంజూరు చేసేందుకు ఎస్‌బీఐకు చెందిన వివిధ బ్రాంచిల అధికారులు మధురవాడ జోనల్ కార్యాలయం ఆవరణలో లబ్ధిదారులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు.జడ్పీ సీఈవో సత్యవేణి పర్యవేక్షణలో జరిగిన ఈ ఇంటర్వ్యూలో ఎస్సీ కులాలకు 35 యూనిట్లు, బీసీ కులాలకు 40 యూనిట్లు, కాపు కులాలకు 15 యూనిట్లు, అలాగే ఏపీ మైనార్టీ (ముస్లిం)లకు 3 యూనిట్లు, క్రిస్టియన్లను 2 యూనిట్లకు ఇంటర్వ్యూలు జరిగాయి.

ఆధునిక సేద్యంతో అధిక దిగుబడి

పద్మనాభం: ఆధునిక సేద్య పద్ధతులను అవలంబించడం ద్వారా రైతులు అధిక దిగుబడి సాధించవచ్చునని అనకాపల్లి వ్యవసాయ పరిశోధనా కేంద్రం సహాయ సంచాలకులు ఎం.ఎస్.వసంతకుమారి, టి.దాసు తెలిపారు. మండలంలోని వెంకటాపురం, పద్మనాభం, పొట్నూరు గ్రామాలలో విత్తనోత్పత్తి, ఆధునిక సేద్య పద్ధతులపై రైతులకు గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. వరినాట్లు వేసేటప్పుడు నారు చిగుళ్లను తుంచి వేయడం వల్ల తెగుళ్లను నివారించవచ్చన్నారు. బురదగా ఉన్న సమయంలోనే నాట్లు వేయాలన్నారు. చదరపు మీటరుకు 33 మొనలు వేయడం వలన చేను బాగా దుబ్బు చేయడమే కాకుండా దిగుబడి బాగుంటుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు ధనలక్ష్మి, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బంగారమ్మ పండగ

ఎండాడ: జీవీఎంసీ ఆరో వార్డు పరిధిలోని దసపల్లా లే అవుట్ ప్రాంతంలో గల బంగారమ్మ అమ్మవారి పండగను ఆలయ అధ్యక్షుడు ఉప్పులూరి నారాయణ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

కల్యాణ మండపం ప్రారంభం

కొమ్మాది : పీఎంపాలెం రామాలయం వద్ద రూ.35 లక్షలతో నిర్మించిన కల్యాణ మండపాన్ని గురువారం వినియోగంలోకి తీసుకు వచ్చారు. మౌలిక వసతులు కల్పించకపోవడంతో చాలా కాలం నుంచి ఇది నిరుపయోగంగా ఉంది. మంత్రి గంటా ఆదేశాలతో జీవీఎంసీ దీనిఇ మరమ్మతులు చేపట్టి, మౌలిక వసతులు కల్పించడంతో వినియోగంలోకి తీసుకు వచ్చారు. కార్యక్రమంలో టీడీపీ అర్బన్ జిల్లా కార్యదర్శి దాసరి శ్రీనివాస్, పార్టీ జిల్లా నేత గొల్లంగి ఆనందబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగింపు



కొమ్మాది: సాయిరాం కాలనీలో ఆక్రమణలను విశాఖ రూరల్ రెవెన్యూ సిబ్బంది, జీవీఎంసీ సిబ్బందితో కలిసి గురువారం తొలగించారు. సర్వే నంబర్ 3, 26, 27లో ని అక్రమ నిర్మాణాలను తొలగించారు. కార్యక్రమంలో వీఆర్వోలు అప్పారావు, పద్మ, శ్రీనివాస్, వీఆర్ఏలు బంగార్రాజు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

చిట్ నిర్వాహకురాలి అరెస్టు

తగరపువలస : గ్రామంలో చీటీల పేరుతో సొమ్ము వసూలు చేసి పరారైన కొరగంజల శ్రీదేవి భీమిలి పోలీసులకు లొంగిపోవడంతో ఆమెను అరెస్టు చేశారు. చీటీల మొత్తాన్ని పాటదారులకు చెల్లించకుండా ముఖం చాటేయడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం ఆమె పోలీసు స్టేషన్‌లో లొంగిపోయింది. తాను అప్పుల పాల య్యానని పోలీసులకు తెలిపింది. ఆమెపై చీటింగ్ కేసు నమోదు చేశామని, వివరాలు రాబడుతున్నామని సీఐ బాల సూర్యారావు తెలిపారు.

సినిమా గైడ్

తగరపువలస
తాతా: మాయా మహల్

చిట్టివలస
సప్తగిరి: ఫిదా
గణేష్: గౌతమ్ నంద

మధురవాడ
దుర్గ: నక్షత్రం

ప్రారంభానికి సిద్ధంగా కేజీబీవీ భవనం



భీమునిపట్నం: భీమిలిలో కసూరిబా గాంధీ బాలికల విద్యాలయం భవన నిర్మాణం పూర్తయింది. గత ఏడాది మే 14న స్థానిక కృష్ణాకాలనీ కొండ ఏటవాలు ప్రాంతంలో రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో రూ.1.25 కోట్ల నిధులతో నిర్మించతలపెట్టిన ఈ భవనానికి రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం గొల్లలపాలెం ఆనందవనంలో అద్దె భవనంలో నిర్వహిస్తున్న ఈ విద్యాలయాన్ని పలుమార్లు ఆ భవనం యజమాని ఖాళీ చేయమని, తాళాలు వేసేసి ఇబ్బందులకు గురిచేసిన సంగతి విదితమే. తర్వాత మంత్రి గంటా జోక్యంతో కొన్ని నెలలు అగ్రిమెంట్ పొడిగించడంతో సమస్య పరిష్కారమవుతూ వస్తోంది. దీంతో శంకుస్థాపన సమయంలోనే ఏడాదిలోగా భవనాన్ని పూర్తి చేయాలని గంటా సర్వశిక్షా అభియాన్ అధికారులను ఆదేశించడంతో శరవేగంగా పనులు పూర్తయ్యాయి. అయితే ఈ భవనం కొండ ఏటవాలు ప్రాంతంలో నిర్మించడం వల్ల విషపురుగులు ఈ భవనంలోనికి ప్రవేశిస్తున్నాయని తెలిసింది. అంతేకాకుండా బాలికల విద్యాలయం కనుక వెంటనే ప్రహరీ నిర్మించాలని, సమీపంలోనే ఉన్న శ్మశానాన్ని వేరే చోటుకు తరలించాలని పలువురు సూచిస్తున్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

భీమునిపట్నం(రూరల్): చిట్టివలస విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో నిర్వహణ పనులు చేపడుతున్నందున తాళ్లవలస, మజ్జివలస, లక్ష్మీపురం, నారాయణ రాజు పేట, నగరపాలెం, తాటితూరు, దాకమర్రి, బొడమిట్లపాలెం, సింగనబందలో శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్టు ట్రాన్స్‌కో ఏఈ ఎస్‌వీఎస్ రామ్మూర్తి తెలిపారు.

పార్కు స్థలంలో అక్రమ నిర్మాణం?

భీమునిపట్నం: స్థానిక కృష్ణాకాలనీలోని పార్కు స్థలంలో అక్రమంగా గృహ నిర్మాణం చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాలనీ నిర్మాణ సమయంలో సంబంధిత స్థలాన్ని పార్కు కోసం విడిచిపెట్టారని చెబుతున్నారు. నగరానికి చెందిన ఒక వ్యక్తి ఇటీవల ఆ స్థలంలో పునాదులుతీసి పిల్లర్లు వేశారని చెప్పారు. సుమారు రెండు సెంట్ల స్థలంలో ఈ నిర్మాణం జరుగుతోందని అంచనా. ఈ విషయమై, భీమిలి తహసీల్దార్ గంగాధరరావుతో బుధవారం మాట్లాడగా, వీఆర్వో వీర్రాజును వివరణ కోరారు. గతంలో సంబంధిత స్థలం మండల కార్యాలయం నాలుగో తరగతి వారికి పట్టాలు ఇచ్చారని తెలుస్తుందని సమాధానంగా చెప్పగా, ఏమైనా ఆరోపణ వచ్చినందున తక్షణమే నిర్మాణపనులు నిలిపివేసి వారివద్ద వున్న డాక్యుమెంట్‌పత్రాలు తీసుకు రావాలని ఆదేశించారు.

ఎక్సైజ్ కార్యాలయం ముందు మహిళల ధర్నా



భీమునిపట్నం: భీమిలిలో ధర్నా చేస్తున్న మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఎక్సైజ్ ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం మరోసారి మహిళలు ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపిన సీఐటీయూ ఎస్‌ఐ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. పాండ్రంగిలో మద్యం దుకాణాన్ని తొలగించాలని వీరు ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. మద్యం దుకాణాన్ని తొలగిస్తామని హామీ ఇవ్వడంతో పాటు ఎస్‌ఐ క్షమాపణ చెప్పడంతో ఆందోళన విరమించారు.

యథేచ్ఛగా ఇసుక తరలింపు

అనధికార స్టాక్ పాయింట్లు
రాత్రి వేళల్లో అమ్మకాలు

భీమునిపట్నం(రూరల్): అధికారుల కళ్లు కప్పి ఇసుకాసురులు గోస్తనీ పరీవాహక ప్రాంతాల నుంచి అనధికారికంగా ఇసుక తరలించేస్తున్నారు. అయితే తరలింపులో వారు వినూత్న పంథా అవలంబిస్తున్నారు. వివరాలిలా వున్నాయి... నదులు, గెడ్డలనుంచి లారీలతో ఇసుకను తరలిస్తే విజిలెన్స్, రెవెన్యూ, నీటి పారుదల శాఖాధికారులు దాడులు చేసి పట్టుకుంటున్నారు. అయితే ఇళ్లల్లో చిన్నచిన్న అవసరాల కోసం పరివాహక ప్రాంతాల సమీపంలో ఇసుక తీసుకోవడానికి ఎటువంటి అభ్యంతరం లేదు. దీనిని అవకాశంగా తీసుకుని కొంత మంది ఇసుకను చాకచక్యంగా తరలిస్తున్నారు. ఈ విధంగా ఇసుకను సేకరించడం ద్వారా కొంతమంది వ్యాపారులు స్టాక్ పాయింట్లు నిర్వహిస్తున్నారు. భీమిలి మండలంలో తాటితూరు, నగరపాలెం, మజ్జివలస తదితర ప్రాంతాలలో గోస్తనీ నది ప్రవహిస్తోంది. ఈ సమీపంలో గెడ్డలు, నీటిపాయలు నదిలో కలుస్తుంటాయి. ప్రస్తుతం అవి ఎండిపోయి నీరు లేకుండా ఉన్నాయి. మొక్కలు పెరిగిపోయి ఉన్న ఈ ప్రాంతంలో కూడా నీటి ప్రవాహం వల్ల చేరిన ఇసుక ఉంటోంది. ఈ ఇసుకను కొంతమంది తట్టలు, బుట్టలతో తీసుకుని పోతున్నారు. ఈ విధంగా తీసుకోవడం ఎవరూ నేరంగా పరిగణించడం లేదు. ఈ విధమైన తరలింపునకు అభ్యంతరాలు కూడా ఉండడం లేదు. ఈ విధంగా సేకరించిన ఇసుకను సమీపంలో ఉన్న పొలాలలో స్టాక్ పాయింట్లకు చేరవేస్తున్నారు. అక్కడి నుంచి రాత్రిపూట కావల్సినవారికి ఎడ్లబండ్ల మీద తరలించి తీసుకునిపోతున్నారు. చాకచక్యంగా జరుగుతున్న ఈ ఇసుక తరలింపు ఈ పరిసర ప్రాంతాలలోనే ఎక్కువమంది కూలీలను పెట్టి చేస్తున్నారు. లారీలు, ట్రాక్టర్లపై అయితే అధికారులు దాడులు చేసి పట్టుకుంటున్నారు. ఇటువంటి వాటి విషయంలో అసలు స్థానికులు కూడా పట్టించుకోవడం లేదు. అందువల్ల చాపకింద నీరులా ఇసుక తరలింపు యథేచ్ఛగా జరుగుతోంది.



గోస్తనీ తీరంలో ఇసుక తీస్తున్న కూలీలు

'వైసీపీ బలోపేతానికి కృషిచేయాలి'

ఆనందపురం: గ్రామ స్థాయిలో వైసీపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషిచేయాలని ఆ పార్టీ కేంద్ర పాలిత మండలి సభ్యుడు కె.శ్రీకాంత్ రాజు పిలుపునిచ్చారు.మండలంలోని వేములవలసలో పార్టీ మండల అధ్యక్షుడు బంక సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పార్టీ సీనియర్ నాయకుడు అక్కరమాని వెంకటరావు మాట్లాడుతూ అన్న వస్తున్నాడు కార్యక్రమంలో భాగంగా ప్రతి కార్యకర్త గడప గడపకు వెళ్లి జగన్ అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టనున్న నవరత్నాల కార్యక్రమాలపై విశేషంగా ప్రచారం నిర్వహించాలన్నారు. అనంతరం పార్టీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కాకర్లపూడి వరహాల రాజు, మజ్జి వెంకటరావు, కోరాడ వెంకటరావు, బోని అప్పలనాయుడు, పడాల రాము, లెంక రాంబాబు, చందక సూరిబాబు, చందక బంగారునాయుడు, కోరాడ అప్పలస్వామినాయుడు, గుషిడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నేతలు

అనధికార డంపింగ్‌యార్డ్‌తో అవస్థలు

ఎండాడ: జీవీఎంసీ ఆరో వార్డు పరిధి లక్ష్మీప్రసాద్ లేఅవుట్‌లోని పలు ప్రాంతాలు డంపింగ్ యార్డుల్లా ఉన్నాయి. లేఅవుట్‌లోని గొల్లల ఎండాడకు వెళ్లే మార్గంతో పాటు ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకు పోతోంది. లేఅవుట్ శివారు ప్రాంతం కావడంతో పలు ప్రాంతాల నుంచి భవన నిర్మాణ వ్యర్థాలను, చెత్తా చెదారం తీసుకొచ్చి ఇక్కడ డంప్ చేస్తున్నారు. దీంతో ఈ మార్గంలో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. పాద చారులు, వాహనచోదకులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు.



లక్ష్మీప్రసాద్ లేఅవుట్‌లో చెత్తాచెదారం

పార్కు స్థలం కబ్జాకు చెక్

సాగర్‌నగర్: ముసలయ్యపాలెం ఆర్టీవో లేఅవుట్‌కు చెందిన పార్కు స్థలం కబ్జాకు గురికాకుండా జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ చెక్‌పెట్టారు. పై లేఅవుట్‌కు సంబంధించి పార్కు నిమిత్తం 52సెంట్ల భూమిని కేటాయించారు. సర్వే నంబర్ 124లోని 6ఎ,7,8 సబ్‌డివిజన్‌లు పరిధిలో వున్న పార్కు స్థలంపై కొంతమంది కబ్జాదారుల కన్నుపడింది. దీంతో పార్కు చుట్టు నిర్మించిన బేస్‌మెంట్‌ను తొలగించి పార్కుకు చెందిన వెయ్యి గజాల స్థలం ఆక్రమించుకునే యత్నం చేశారు.ఈవిషయాన్ని ఆరోవార్డు ముసలయ్యపాలెం శ్రీకృష్ణసాయియువజన సేవాసంఘం సిట్‌కు ఫిర్యాదు చేసింది.అంతే కాకుండా ఇటీవల క్షేత్రపర్యటనలో భాగంగా జీవీఎంసీ కమిషనర్ గ్రామానికి రావడంతో ఆయన దృష్టికి పార్కు కబ్జా విషయం తీసుకువచ్చారు. ఆయన కబ్జాకు గురవుతున్న పార్కు స్థలాన్ని పరిశీలించారు. పార్కుకు ప్రహరీ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. దీనిలో భాగంగా పార్కులో తుప్పలను తొలగించి పార్కు చుట్టు ప్రహరీ నిర్మించే పనులు ప్రారంభమయ్యాయి.



పార్కులో తుప్పలు తొలగిస్తున్న దృశ్యం

వలలకు రక్షణ కరవు

- భద్రతకు భవనం నిర్మించాలని మత్స్యకారుల విజ్ఞప్తి



కుప్పలుగా పోసిన వలలు

భీమునిపట్నం (రూరల్): మండలంలో నాగమయ్యపాలెం,అన్నవరం గ్రామ తీర ప్రాంతంలో చేపలవేటకు వినియోగించే వలలు పాడైపోతున్నాయని మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. వేలాది రూపాయల విలువైన వలలకు రక్షణ లేనందువల్ల వీరు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిసర గ్రామాలలో రెండు వందలమంది మత్స్యకారులు కేవలం చేపల వేట జీవనాధరంగా చేసుకుని కుటుంబాలను పోషించుకుంటున్నారు. వీరు ఉదయాన్నే పడవలతో సముద్రంలోకి వెళ్లి మధ్యాహ్నం తీరానికి వస్తుంటారు. సముద్రంలో పెద్దచేపలు పడినప్పుడు, నీటిలోపల రాళ్లు ఉన్నప్పుడు వలలు చిరిగిపోతున్నాయని మత్స్యకారులు అంటున్నారు. తీరంలో పడవలు చేరిన తర్వాత ఈ వలలు కుప్పలుగా పోస్తుంటారు. వీటికి ఎటువంటి రక్షణ ఉండదు. ఈ వలల్లో ఇరుక్కున్న చిన్న చేపపిల్లలను తినడానికి ఎలకలు వలల్లోకి వెళుతుంటాయి. ఇందువల్ల కూడా వలలు తరచూ చిరిగిపోతున్నాయని అంటున్నారు. ఒకసారి వల కొనుగోలు చేస్తే కనీసం ఏడాది పాటు ఎటువంటి మరమ్మతులు లేకుండా ఉండాలి కానీ కొన్న ఒకటిరెండు నెలల్లోనే పాడైపోతున్నాయని వీరు అంటున్నారు. నాగమయ్యపాలెం, అన్నవరం తీరంలో ఇటువంటి పాడైపోయిన వలలు కుప్పలుగా కనిపిస్తుంటాయి. వలల చిరుగులను సరిచేయడానికి స్వల్ప మొత్తంలో రుణ సదుపాయాలు కల్పించాలని వీరు కోరుతున్నారు. అలాగే వలలు, సామగ్రి దాచుకోవడానికి ఒక భవనం నిర్మించాలని వారు కోరుతున్నారు.

గురుకుల విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సినేషన్

సింహాచలం: స్థానిక మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలోని విద్యార్థులకు స్థానిక గ్రామీణ ఆరోగ్యకేంద్రం సిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్లను గురువారం వేశారు. 15ఏళ్లలోపు విద్యార్థులందరికీ నర్సులు, ఏఎన్‌ఎంలు వాక్సినేషన్ వేశారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కేబీబీరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్టోబర్ 6 వరకు తిరుమల బెర్తులు ఫుల్

తిరుపతి ప్రత్యేక రైలుకు ఆదరణ ● డబుల్ డెక్కర్‌కు ఖాళీలు

హౌరా-యశ్వంత్‌పూర్, భువనేశ్వర్-తిరుపతి రైళ్లకు తీవ్ర డిమాండ్



వేంకటేశ్వరస్వామి దర్శనానికి పయనమయ్యే విశాఖ చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు ముందుగా తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో ఖరారు బెర్తులు లభించే అనుకూల తేదీలపై దృష్టి సారించాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. ఏడాదికేడాది తిరుపతి ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నా కేవలం ఒకే ఒక్క డైలీ ఎక్స్‌ప్రెస్ రైలును కొనసాగించడం గమనించదగ్గ విషయం. విశాఖ నుంచి తిరుపతికి సుమారు 28 ఎక్స్‌ప్రెస్ రైళ్లు అందుబాటులో వున్నా తిరుమల ఎక్స్‌ప్రెస్ మాదిరిగా మరో ఆరిజినేటింగ్ డైలీ రైలు అందుబాటులో లేకపోవడం శోచనీయం. భారతీయ రైల్వేలో అనేక అనూహ్య మార్పులు తీసుకువస్తున్న రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే బోర్డు అధికారులకు తిరుపతి ప్రయాణికుల అవస్థలపై నిర్లక్ష్యం చూపడం విచారకరం.

విశాఖపట్నం: తిరుమల ఎక్స్‌ప్రెస్‌కు తీవ్ర రద్దీ ఏర్పడింది. గతంతో పోల్చితే ఈ ఏడాది మరింత డిమాండ్ పెరిగింది. సాధారణంగా ఈ రైలుకు ఏడాది పొడుగునా డిమాండ్ వున్నా సంక్రాంతి, వేసవి, దసరా సెలవుల సమయంలో మినహా మిగిలిన సమయంలో బెర్తులు కాస్త లభించే అవకాశాలుండేవి. ప్రస్తుత పరిస్థితి చూస్తే తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో ఖరారు బెర్తు కావాలంటే మూడు నెలల ముందస్తు రిజర్వేషన్ పొందాల్సిందే. విశాఖ నుంచి తిరుపతి వెళ్లేందుకు సుమారు 28 ఎక్స్‌ప్రెస్ రైళ్లు అందుబాటులో వున్నా ప్రతిరోజూ అందుబాటులో వుండే ఏకైక ఆరిజినేటింగ్ రైలు కావడంతో అత్యధిక మంది ప్రయాణికులు ప్రాధాన్యతనిస్తున్నారు.

ప్రత్యేక రైలుకు ఆదరణ

విశాఖ నుంచి ప్రతి సోమవారం బయలుదేరే విధంగా ప్రవేశపెట్టిన విశాఖ-తిరుపతి ప్రత్యేక రైలుకు ఆదరణ లభిస్తోంది. తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో బెర్తు లభించని కొందరు ప్రయాణికులు నేరుగా విశాఖ నుంచి బయలుదేరుతున్న ప్రత్యేక రైలును ఆశ్రయిస్తున్న నేపథ్యంలో ఈ రైలుకు 21, 28 తేదీల్లో స్లీపర్‌లో బెర్తులు నిండిపోగా థర్డ్ ఏసీ ఖాళీలున్నాయి. వచ్చే నెల 4న కూడా అతికొద్ది సీట్లు మాత్రమే అందుబాటులో వుండడం గమనించదగ్గ విషయం.

6 వరకు ఫుల్

తిరుమల ఎక్స్‌ప్రెస్ (17488) అక్టోబరు ఆరో తేదీ వరకు బెర్తులు నిండిపోయి నిరీక్షణ జాబితా చోటుచేసుకున్నది. మధ్యలో సెప్టెంబరు 17 నుంచి 19, 26 నుంచి 29 (ఆరు రోజులు) వరకు ఆర్‌ఏసీ (సీట్లు) మాత్రమే అందుబాటులో వున్నాయి. ఇక ప్రతి ఆదివారం వయా విశాఖ మీదుగా వెళ్లే భువనేశ్వర్, తిరుపతి ఎక్స్‌ప్రెస్‌కు (22871) కూడా అక్టోబరు పదో తేదీ వరకు బెర్తులు నిండిపోయి నిరీక్షణ జాబితా ఏర్పడింది. విశాఖ మీదుగా ప్రతిరోజూ నడిచే హౌరా-యశ్వంత్‌పూర్ (12863) ఎక్స్‌ప్రెస్‌కు కూడా తీవ్ర డిమాండ్ ఏర్పడి అక్టోబరు పదో తేదీ వరకు బెర్తులు లభించే పరిస్థితి లేదు.

డబుల్ డెక్కర్‌కు ఖాళీలు

ప్రతి సోమ, గురు, శనివారం అందుబాటులో డబుల్ డెక్కర్ (22707) బెర్తు, సీట్లు అందుబాటులో వున్నాయి. ఈ రైలుకు ఈనెల 21న 571, 24న 510, 26న 546, 28న 573, 31న 546, సెప్టెంబరు రెండో తేదీన 579... ఇలా అక్టోబరు వరకు సీట్లు ఖాళీలున్నాయి.

పరిశ్రమలకు సూచీ సంఖ్య కీలకం



సమావేశంలో పుస్తకం విడుదల చేస్తున్న దృశ్యం

ఆశీల్‌మెట్ట: పరిశ్రమల స్వల్ప కాలిక పనితీరును పారిశ్రామిక ఉత్పత్తి సూచీ సంఖ్య తెలియజేస్తుందని స్టాటిస్టికల్ కార్యాలయం అధికారి లక్ష్మి పేర్కొన్నారు. నగరంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ కార్యాలయంలో పలు రాష్ట్రాల ప్రతినిధులతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ పారిశ్రామిక ఉత్పత్తి సూచీ సంఖ్యకు సంబంధించిన ఆధారిత సంవత్సరాన్ని కేంద్ర ప్రభుత్వం మార్చిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నాయన్నారు. పరిశ్రమల సూచీ సంఖ్యలతో అనేక ఉపయోగాలున్నాయన్నారు. విధాన నిర్ణయాలకు, పరిశ్రమల పనితీరును విశ్లేషించడానికి ఈ సూచీ సంఖ్యను వినియోగిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యాక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరికి చెందిన అధికారులు పాల్గొన్నారు.

పీఎల్‌కే మూర్తికి ఉత్తమ సేవా పురస్కారం

అక్కయ్యపాలెం: స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా జిల్లా పరిషత్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 'రోటరీ 3020 పబ్లిక్ ఇమేజ్' చైర్మన్ పీఎల్‌కే మూర్తికి ఉత్తమ సేవా పురస్కారం లభించింది. ఈ అవార్డును జడ్పీ చైర్‌పర్సన్ లాలం భవానీ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోటరీ క్లబ్‌లో మూర్తి అనేక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ మన్ననలు అందుకుంటున్నారని చెప్పారు. జిల్లాలో అనేక ప్రాంతాలత్లో మినరల్ వాటర్ ప్లాంట్ల ఏర్పాటుకు చొరవ చూపారని, ఏజన్సీ ప్రాంతాల్లో సైతం ప్లాంట్ల ఏర్పాటుకు ఆయన సహకారం అందజేశారని పేర్కొన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ప్రదానం చేశారని వెల్లడించారు.



పురస్కారం అందజేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ భవానీ

'ఆదాయపు పన్నుల శాఖ' పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సత్యప్రసాద్



విశాఖపట్నం, లీగల్: కేంద్ర ఆదాయపు పన్నుల శాఖ ప్రత్యేక న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నగరానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఎస్.వి.ఎస్.ప్రసాద్ (సత్యప్రసాద్) నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర ఆదాయపు పన్నుల శాఖ రాష్ట్ర విభాగం అదనపు కమిషనర్ గురుశంకర్‌సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. 1950లో జన్మించిన సత్యప్రసాద్.. ఏయూ నుంచి న్యాయశాస్త్ర పట్టా అందుకున్నారు. దేశంలోని పేరుపొందిన 20 అంతర్జాతీయ కంపెనీలకు న్యాయ సలహాదారుడిగా ఉన్నారు. ఉభయ రాష్ట్రాలకు చెందిన ఆదాయపు పన్నుల కేసుల్లో ప్రాసిక్యూటర్‌గా పనిచేశారు. సత్యప్రసాద్ నియామకంపై విశాఖ న్యాయవాదుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పూసర్ల బాలకృష్ణ, కాండ్రేగుల జగదీశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.




మత్స్యకార బాలికల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

సింహాచలం: మత్స్యకార బాలికల కోసం జిల్లాలో తొలిసారిగా ప్రత్యేకంగా ప్రారంభం కానున్న గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా కన్వీనర్, సింహాచలం గురుకుల పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కె.బి.బి.రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భీమిలి మండలం అన్నవరం గ్రామంలో మత్స్యకార బాలికల కోసం ప్రత్యేకంగా గురుకుల పాఠశాల ప్రారంభం కానుందన్నారు. ఈ పాఠశాలలో ఐదు, ఆరు తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. దరఖాస్తులను సింహాచలం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కార్యాలయం నుంచి పొందవచ్చు అని, పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 21వ తేదీ సోమవారం సాయింత్రం ఐదు గంటలలోగా అదే పాఠశాల కార్యలయంలో అందజేయాలని సూచించారు. నూతన మత్స్యకార గురుకుల పాఠశాలలో ఐదో తరగతి, ఆరో తరగతులలో 18 చొప్పున సీట్లు ఉన్నాయాన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభం కానున్న ఈ బాలికల ప్రత్యేక గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం 9866559620 నంబర్లలో సంప్రతించాలని సూచించారు.

స్వదేశానికి విద్యార్థి మృతదేహం

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): మూడు రోజుల క్రితం యారాడ బీచ్‌లో మునిగి మృతి చెందిన ఆంధ్ర విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాల భారత్‌ఆలీ హుస్సేనీ(28) మృతదేహాన్ని గురువారం స్వదేశం ఆఫ్ఘనిస్తాన్‌కు పంపారు. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ఫైనలియర్ చదువుతున్న హుస్సేనీ ఈనెల 14న కొందరు మిత్రులతో కలిసి యారాడ బీచ్‌కు వెళ్లాడు. స్వతహాగా ఈతగాడైన హుస్సేనీ సముద్రంలో కెరటాలకు కొట్టుకుపోతున్న సమయంలో కేకలు వేయడంతో కొందరు కాపాడినా ఫలితం లేకపోయింది. ఈ విద్యార్థి ఏయూలో విదేశీ హాస్టల్‌లో కాకుండా ఆదర్శనగర్‌లో ఇల్లు అద్దెకు తీసుకుని వుంటున్నాడు. ప్రమాదం జరిగిన విషయం అదే రోజు రాత్రి ఏయూ పాలకులకు సమాచారం అందింది. 15న స్వాతంత్ర్య దినోత్సవం కావడంతో బుధవారం హుస్సేనీ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. విద్యార్థి మృతి సమాచారాన్ని ఢిల్లీలో ఆఫ్ఘనిస్తాన్ రాయబారి కార్యాలయానికి ఏయూ పాలకులు అందించారు. ఢిల్లీ నుంచి ఒక అధికారి విశాఖ వచ్చారు. ఆ దేశానికి చెందిన మరో వ్యక్తి కూడా ఆఫ్ఘనిస్తాన్ వెళ్లడానికి ఏయూ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యులు, విద్యార్థులు చందాలు వేసుకుని ఇచ్చారు. కాగా ఏయూలో చదువుతున్న విదేశీ విద్యార్థి మృతి చెందడంతో పాలకులు అప్రమత్తమయ్యారు. వీసీ నాగేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఉమామహేశ్వరరావు, విదేశీ విద్యార్థుల విభాగం డీన్ మోహన్ వెంకటరామ్‌లు సమావేశమై విదేశీ విద్యార్థుల రక్షణపై సమీక్షించారు.



పద్మశాలీల అభ్యున్నతికి కృషి

అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు శ్రీధర్


శ్రీధర్, రమేష్‌లను సత్కరిస్తున్న దృశ్యం

సీతంపేట: పద్మశాలీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందేందుకు తాను కృషి చేస్తానని అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు సుంకరవార్ శ్రీధర్ తెలిపారు. మహారాష్ట్ర నుంచి తొలి సారిగా విశాఖకు వచ్చిన శ్రీధర్, ప్రధాన కార్యదర్శి శ్రీపతి రమేష్‌లను శంకర మఠం రోడ్డులోని పద్మశాలి భవన్‌లో పద్మ శాలి సంఘం ప్రతినిధులు గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ చేనేత కుటుంబాలకు చేయూతనిచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత భక్త మార్కెండేయ ట్రస్ట్ (తిరుపతి) గౌరవ అధ్యక్షుడు నీలి గిరిధర్, పద్మశాలి ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు ప్రసాద్, సెంట్రల్ కమిటీ సభ్యులు కొడిదాస్ శ్రీనివాసరావు, ఉత్తరాంధ్ర అధ్యక్షుడు కొప్పుల రమేష్, ప్రధాన కార్యదర్శి పిట్ట సత్యనారాయణ, పద్మశాలి భవన్ అధ్యక్షుడు కులపాక సన్యాసిరావు, సంఘం ప్రతినిధులు బీపీఎస్ కళ్యాణి, వెంకటేశ్వర్లు, వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ట్రాఫిక్‌పై సదస్సు

విశాఖపట్నం: నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి తీసుకుకోవాల్సిన చర్యలపై నగరవాసుల నుంచి సలహాలు, సూచనలు తీసుకునేందుకు శుక్రవారం సదస్సు నిర్వహించనున్నట్టు ట్రాఫిక్ ఏడీసీపీ మహేంద్రపాత్రుడు తెలిపారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ సదస్సుకు నగరవాసులు హాజరై తమ అభిప్రాయాలతోపాటు సలహాలు, సూచనలను ఇవ్వాలని ఆయన కోరారు.

ఆరు లైన్ల రోడ్డు విస్తరణకు 719 ఎకరాల సేకరణ

నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బరాజు

సబ్బవరం రూరల్: అనకాపల్లి- ఆనందపురం ఆరు లైన్ల రోడ్డు విస్తరణకు 719 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేటు భూమిని సేకరించినట్టు జాతీయ రహదారుల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎ.సుబ్బరాజు తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ అనకాపల్లి మండలంలో 76 ఎకరాలు, సబ్బవరంలో 233, పెందుర్తిలో 258, ఆనందపురంలో 130, గాజువాకలో 22 ఎకరాలు సేకరించామన్నారు. ఇందులో ఎయిర్‌పోర్టు నుంచి సబ్బవరం సాగరమాల రోడ్డుకు సంబంధించి సేకరించిన స్థలం కూడా ఉందని తెలిపారు. భూములిచ్చిన రైతులకు మెరుగైన పరిహారం చెల్లించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. సంబంధిత మంత్రి, అధికారులతో చర్చలు జరిపినట్టు చెప్పారు. ఈ ఏడాది చివరికి క్షేత్రస్థాయి ప్రక్రియను పూర్తి చేస్తామని వెల్లడించారు.

దూరవిద్య దరఖాస్తుల విక్రయాలు ప్రారంభం

ఎంవీపీకాలనీ: ఆంధ్రవిశ్వవిద్యాలయం దూరవిద్య 2017-18 విద్యాసంవత్సరానికి గాను వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల విక్రయాలు ప్రారంభించారు. ఈ కేంద్రంలో ఆరు నెలల వ్యవధి సర్టిఫికెట్ కోర్సులు, డిప్లొమా కోర్సులు, గ్రాడ్యుయేట్ కోర్సులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు, ఒక సంవత్సర కాలవ్యవధి పీజీ డిప్లొమా కోర్సులకు దరఖాస్తులు విక్ర యిస్తున్నారు. దరఖాస్తుల గడువు నవంబర్ 1వ తేదీ వరకు ఉందని, రూ. 200 అపరాధ రుసుముతో నవంబర్ 30వ తేదీ వరకు అందజేయవచ్చని దూరవిద్య సంచాలకులు తెలిపారు.

కనకమహాలక్ష్మికి పూజలు


వన్‌టౌన్: శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రావణమాసోత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉభయదాతలతో శ్రావణలక్ష్మీ ప్రత్యేక కుంకుమ పూజలు జరిపారు. లక్ష్మీహోమం, పూర్ణాహుతి జరిపారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో అమ్మవారికి పంచామృతాభిషేకాలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.















బీచ్ రోడ్డులో టీయూ-142 ల్యాండింగ్

■ సిద్ధమవుతున్న యుద్ధ విమానం మ్యూజియం


కాక్‌పిట్


ప్రొఫెల్లర్ అమరిక







భారత నౌకాదళంలో సుదీర్ఘకాలం సేవలందించిన టీయూ-142 యుద్ధ విమానం సాగరతీరంలో ల్యాండ్ అయింది. బీచ్ రోడ్డులో కురుసురా మ్యూజియం ఎదుగా ఏర్పాటు చేస్తున్న ఈ యుద్ధ విమానాన్ని మ్యూజియంగా తీర్చిదిద్దుతున్న విషయం తెలిసిందే. మూడు నెలల క్రితం ఐఎన్ఎస్ డేగాలో భాగాలుగా విడదీసి బీచ్ రోడ్డుకు చేర్చిన విమానాన్ని మళ్లీ ఒక్కటిగా చేస్తున్న పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఇప్పటికే ప్రధాన భాగం, రెక్కల అనుసంధానం పూర్తికాగా ప్రొఫెల్లర్‌ల పనులు సాగుతున్నాయి. వెనుక తోక, దాని రెక్కలు, లోపల సాంకేతిక పరికరాల అమరిక మాత్రమే మిగిలి వుంది. వాస్తవానికి ఆగస్టు 15 నాటికే మ్యూజియంను సిద్ధం చేయాలని భావించినా వర్షాలు, ఇతరత్రా సాంకేతిక కారణాల వల్ల వీలుకాలేదు. వంద టన్నుల బరువున్న ఈ విమానం చాలా ఎత్తులో ఉంటుంది. సైలర్స్ నిచ్చెనసాయంతో ఎక్కేవారు. సందర్శకులకు ఇది సాధ్యంకానందున లిఫ్ట్ ఏర్పాటు చేస్తున్నారు. కేఫ్టేరియా, సావనీర్ షాపులు కూడా మ్యూజియంకు అనుబంధంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ మ్యూజియం ఏర్పాటు కోసం దాదాపు 10.65 కోట్లు వెచ్చిస్తున్న వుడా ఈనెలాఖరు నాటికి మ్యూజియంను సందర్శకులకు అందుబాటులోకి తెచ్చే ఆలోచనలో ఉంది. - (ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం)

పర్యావరణ హితం.. సోలార్ ఆటో

- బ్యాటరీతోనూ నడిచే వాహనం
- ఇద్దరు ఔత్సాహికుల స్వయం కృషి



గోపాలపట్నం : పర్యావరణ హితం ఇప్పుడు అందరి మాట... పర్యావరణానికి జరుగుతున్న హానిలో ప్రధాన భూమిక పోషిస్తున్నవి పరిశ్రమలైతే ఆ తర్వాత స్థానం వాహనాలదే. వాహన కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరింది. ఈ స్థితిలో కాలుష్య రహిత వాహనాలపై పలు కంపెనీలు తమ వంతు ప్రయత్నాలు చేస్తునే ఉన్నాయి. ఇందులో భాగమే బ్యాటరీ కార్లు, ద్విచక్ర వాహనాలు. ఇదే స్ఫూర్తితో ఇద్దరు ఔత్సాహికులు బ్యాటరీ, సోలార్ పవర్‌తో నడిచే ఆటోలు తయారుచేసి శెభాష్ అనిపించుకున్నారు. పరిశ్రమలకు ఈ తరహా ఆటోలు అందించేందుకు ఓ చిన్న కర్మాగారం ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. జీవీఎంసీ 66వ వార్డు కొత్తపాలెం గ్రామానికి చెందిన రాపేటి లోకేష్ కుమార్, అతని బంధువు చదరం గజదీష్ సాధించిన ఘనత ఇది. లోకేష్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ చదివి ఆటోమొబైల్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. జగదీష్‌కు ఆటోమొబైల్ రంగంలో అపార అనుభవం ఉంది. ఇద్దరూ తమ సృజనాత్మకతకు పదునుపెట్టి నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టారు.

ఏమిటీ ఆటోల ప్రత్యేకత?

ఆటో తరహా ఈ వాహనాలు పూర్తిగా బ్యాటరీ లేదా సోలార్ సిస్టమ్‌తో నడుస్తాయి. వీటికి 130 ఏహెచ్ సామర్థ్యం ఉన్న నాలుగు బ్యాటరీలు అమర్చారు. ఒకసారి చార్జింగ్‌కి కేవలం ఐదు యూనిట్ల విద్యుత్ మాత్రమే ఖర్చవుతుంది. ఒకసారి చార్జింగ్ చేస్తే 80 నుంచి 100 కిలోమీటర్ల దూరం ప్రయాణించవచ్చు. అంటే కిలోమీటరు దూరానికి కేవలం 30 పైసలు ఖర్చవుతుంది. డ్రైవర్‌తో సహా ఏడుగురు కూర్చునే విధంగా రూపొందించే ఈ వాహనాలు గంటకు 30 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. బ్యాటరీలకు అదనంగా వాహనం పైభాగాన నాలుగు సోలార్ ప్యానల్స్ అమర్చుతున్నారు. కేవలం బ్యాటరీ కారైతే రూ.1.15 లక్షలకు, సోలార్ ప్యానల్స్ కూడా అమర్చితే రూ.1.7 లక్షలకు అందుబాటులోకి వస్తుందని నిర్వాహకులు చెబుతున్నారు. వీటిని రోడ్డుపై తిప్పేందుకు ప్రభుత్వ అనుమతి కోసం మరో రూ.10 వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ వాహనాల వల్ల ప్రధాన లాభం నిర్వహణ ఖర్చు అత్యల్పంగా ఉంటుందని లోకేష్, జగదీష్ చెబుతున్నారు. తమిళనాడులో వీటికి మంచి మార్కెట్ ఉందని, తాము తయారు చేసిన వాహనాలను ఇప్పటికే ఆ రాష్ట్ర వినియోగదారులకు కొన్ని అమ్మామని చెప్పారు. నగరంలో కొన్ని పారిశ్రామిక సంస్థలు, ఇతరులు వీటి కొనుగోలుకు ఆసక్తి చూపిస్తుండడంతో ఆర్డర్‌పై సరఫరా చేస్తున్నామని చెప్పారు. మార్కెట్ పెరుగుతుండడంతో కర్మాగారం ఏర్పాటు ప్రయత్నంలో ఉన్నట్లు వీరిద్దరూ చెప్పారు.



పర్యావరణ పరిరక్షణ లక్ష్యం



పర్యావరణ హితం మా లక్ష్యం. మా ప్రయత్నానికి మద్దతు కూడా లభిస్తోంది. మేము సోలార్ వాహనాలు, ఇతర పరికరాల తయారీలో ఉన్నాము. వాహన కాలుష్యం నివారించాలంటే సోలార్, బ్యాటరీ వాహనాలే బెస్ట్. అందుకే మా ఈ ప్రయత్నం. ప్రతి ఒక్కరూ సాధ్యమైనంత వరకు సోలార్ వినియోగం కోసం కృషిచేస్తే ఇంధన పొదుపు, కాలుష్య నివారణ సాధ్యమవుతుంది. **- చదరం జగదీష్**

సోలార్ వస్తువుల తయారీ



సోలార్ ఆటో తయారీతో ఆనందంగా ఉంది. ఇతర సోలార్ పరికరాల తయారీకి కృషి చేస్తున్నాం. ప్రభుత్వం కూడా ఇటువంటి కార్యక్రమాలపై ఔత్సాహికులను ప్రోత్సహిస్తే పర్యావరణ పరిరక్షణతో పాటు ఉపాధి అవకాశాలు పెంపునకు దోహదపడుతుంది. **- రాపేటి లోకేష్‌కుమార్**

మన హార్డ్‌డిస్క్ భద్రమేనా?

- శరీరంలో అతి ముఖ్యమైన అవయవం మెదడు
- మనల్ని నడిపించే ఇంజన్ అదే
- మనలో జరిగే ప్రతి క్రియ, ప్రతిక్రియ దాని ఆదేశాల మేరకే జరుగుతుంది
- మెదడు ఆరోగ్యమే మన ఆరోగ్యం
- శరీరంలో అత్యంత శక్తి వినియోగదాయని
- పోషకాహారంతోనే సంపూర్ణ శక్తి
- అనునిత్యం మైండ్ ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలి



శరీరంలో అతి ముఖ్యమైన భాగం మెదడు. కంప్యూటర్‌కు హార్డ్ డిస్క్ ఎలాంటిదో శరీరానికి మెదడు అలాంటిది. కోటాను కోట్ల జ్ఞాపకాలను భద్రపర్చుకునే శక్తి దీని సొంతం. శరీరంలోని అన్ని అవయవాలతో అనుసంధానమై ఉండే ఏకైక అవయవం మెదడు. శరీరానికి ఏ సమస్య వచ్చినా తొలుత స్పందించేది మెదడే. ఇంతటి ప్రయోజనవంతమైన మెదడు మనం చేసే కొన్ని పనుల వల్ల అనారోగ్యం బారిన పడుతోంది. జరుగుతున్న నష్టం తెలిసినా చాలామంది ఆ పనుల గురించి ఆలోచించరు. చిన్న పనులుగా కనిపించే వాటి వల్ల మెదడు ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. - మద్దిలపాలెం

ఏ యంత్రమైనా పనిచేయాలంటే శక్తి తప్పనిసరి. శరీరం కూడా యంత్రం వంటిదే. అందువల్ల ఆహారం ద్వారా దీనికి శక్తిని అందించాలి. పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటే అది వివిధ ప్రక్రియల ద్వారా రక్తంలో కలిసి ఆయా రంగాలకు శక్తి అందుతుంది. అందువల్ల క్రమం తప్పకుండా ఆహారం తీసుకోవాలని వైద్యులు చెప్పేది అందుకే. ఇక మెదడు చురుకుగా పనిచేయాలంటే ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తప్పనిసరిగా చేయాలి. ఎందుకంటే రాత్రి భోజనం చేశాక ఎన్నోగంటల విరామం లభిస్తుంది. లాంగ్ గ్యాప్ వల్ల శరీరం శక్తి కోసం ఆతృతగా ఎదురు చూస్తుంది. ఈ క్రమంలో మెదడు చురుకుగా పనిచేయాలంటేఉదయాన్నే పోషకాహారం అందించడం తప్పనిసరి. తీసుకునే ఆహారంలో మంచి పోషకాలుంటే మెదడు చక్కగా పనిచేస్తుంది. బ్రేక్ ఫాస్ట్ చేయకపోతే శరీరానికి శక్తి సరిగ్గా అందదు. గ్లూకోజ్ లెవల్స్ పడిపోతాయి. దీనివల్ల రోజంతా చురుకుగా ఉండలేరు. ఏ పని సరిగ్గా చేయడం కుదరదు. చక్కెర ఎక్కువగా ఉండే తీపి పదార్థాలు, గ్లూకోజ్ ఎక్కువగా ఉండే కార్బొహైడ్రేట్లు ఉండే పదార్థాలను ఎక్కువగా తినకూడదు. అవి తింటే మెదడుకు పోషణ సరిగ్గా అందదు. దీని వల్ల మెదడు సరిగ్గా అభివృద్ధి చెందదు. మానసికంగా ఎదుగుదల తగ్గుతుంది.





ఓవర్ రియాక్ట్ అవడం

కొందరు చిన్న విషయాలకు ఓవర్‌గా రియాక్ట్ అవుతారు. ఇది మంచిది కాదు. ఓవర్‌గా రియాక్ట్ అవడం వల్ల మెదడుపై తీవ్ర ప్రభావం పడుతుంది. అది మెదడులోని రక్తనాళాలను బ్లాక్ చేస్తుంది. దీని వల్ల మానసిక శక్తి సన్నగిల్లుతుంది. అంతే కాకుండా గాలిలో కాలుష్యం ఎక్కువుగా ఉన్న ప్రాంతాల్లో ఉండకూడదు. ఉంటే మెదడుకు ఆక్సిజన్ సరిగ్గా అందదు. ఫలితంగా మెదడు కణాలు నాశనమవుతాయి. దీనివల్ల మెదడు పనితనంపై ప్రభావం పడుతుంది.

ఎటువంటి ఆహారం తీసుకోవాలి

వాల్‌నట్స్: వాల్‌నట్స్‌లోని ఫోలిఫినాల్స్ న్యూరాన్స్ మెదడు కమ్యూనికేషన్స్ అభివృద్ధి చేస్తుంది. గుప్పెడు వాల్‌నట్స్ తీసుకోవడం వల్ల 19 శాతం జ్ఞాపకశక్తిని మెరుగుపరుచుకోవచ్చు.

కాఫీ: కాఫీలోని కెఫిన్ మెదడు చురుగ్గా ఉండడానికి పనిచేస్తుంది. కెఫిన్ అధికంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదు. ఒకటి, రెండు కప్పుల కంటే ఎక్కువ కాఫీ తీసుకోకూడదు.

చేపలు: చేపల్లో ఒమేగా 3 ఫ్యాటి యాసిడ్స్ ఎక్కువగా వుంటాయి. ఇవి మెదడు చురుగ్గా ఉండడానికి సహాయపడతాయి. చేపలను రోజు డైట్‌లో తీసుకోవడం వల్ల మెదడు శక్తి పెరుగుతుంది.

ఆకుకూరలు : శరీరం మొత్తం, మెదడుకు విస్తరించిన రక్తనాళాలకు అవసరమయ్యే మెగ్నీషియం ఆకుకూరల్లో ఎక్కువగా ఉంటుంది. అందుకే మెదడు పవర్‌కు ఆకుకూరలు చాలా అవసరం.

ఫ్లాక్ సీడ్స్ : ఇవి చూడడానికి చాలా చిన్నవిగా ఉంటాయి. ఈ చిన్న వాటిలో ప్రోటీన్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ విత్తనాలు బ్రెయిన్ పవర్‌ను పెంచుతాయి. వీటిని పెరుగు, ఇతర వాటిలో కలుపుకుని తినవచ్చు.



ముస్సేల్స్: ముస్సేల్స్‌లో మెదడు కణాలను నిరోధించడానికి సహాయపడే విటమిన్ బి 12 అత్యధికంగా ఉంటుంది.

చాక్లెట్స్ : మెదడుకు రక్త ప్రవాహం మెరుగు పరచడంలో చాక్లెట్‌లు బాగా పనిచేస్తాయి. వీటిలో డార్క్ చాక్లెట్స్ మెదడును చురుగ్గా ఉంచేందుకు దోహదపడతాయి.

పెరుగు: చిక్కటి పెరుగులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. మెదడుకు సంబంధించిన అన్ని పనులు, మెదడు ఆరోగ్యాన్ని పెంచడంలో పెరుగు చక్కని ఆహారం.

ఆస్పరాగస్: ఫోల్లెట్ లెవల్స్ తక్కువ ఉన్నవారు డిప్రెషన్‌తో బాధపడుతుంటారు. ఆస్పరాగస్‌లో ఫోల్లెట్ ఎక్కువగా ఉంటుంది. ఇది తీసుకోడంలో డిప్రెషన్ నుంచి ఉపశమనం లభిస్తుంది.

పుదీనా : తాజా పుదీనా వాసన మెదడు పనితీరు పెంచడంలో ఉపయోగపడుతుంది. అంతేకాకుండా మెదడును చురుగ్గా ఉంచేలా చేస్తుంది.

బ్లూ బెర్రీస్ : ఇవి శరీర ఆరోగ్యంతోపాటు బ్రెయిన్ ఫుడ్‌గా తీసుకుంటారు. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల మెదడును చురుగ్గా ఉంటుంది.

పసుపు: అల్జీమర్స్ వ్యాధిని నివారించడంలో పసుపు మంచి ఆహారం. అందుకే వంటకాల్లో పసుపు వేస్తుంటారు. వంటల్లో పసుపు వినియోగించడం వల్ల మెదడుకు సంబంధించిన ప్రమాదకర వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చు.



టమాటా : మెదడు కణాలను నాశనం చేసే ఫ్రీరాడికల్స్ నుంచి రక్షించే లైకోపిన్ అనే పవర్‌ఫుల్ యాంటి ఆక్సిడెంట్‌లు టమాటాలో పుష్కలంగా ఉంటాయి. టమాటాలను రోజు తీసుకోవడం మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది.

అరటిపండ్లు: అరటిపండ్లలో మ్యాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. మెదడు పెరుగుదలలో మ్యాంగనీస్ చాలా ఉపయోగపడుతుంది.


గుడ్లు : గుడ్డులోని పచ్చసొన మెదడుకు ఉపయోగపడుతుంది. ఇందులోని పోషకాలు బ్రెయిన్ సెల్స్‌కు హెచ్చరికలను అందజేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తాయి.

నీరు : బ్రెయిన్ యాక్టివ్‌గా వుండాలంటే నీరు చాలా అవసరం. మానసిక స్థితి మెరుగుపరచడంలో నీళ్లు చాలా కీలకం. శరీరంలో హైడ్రేషన్‌లో ఉంచడానికి నీరు అవసరం ఉంది.

ప్రతిరోజూ 7 నుంచి 8 గ్లాస్‌లు నీరు తప్పనిసరిగా తాగాలి. ఇవేకాకుండా ఆపిల్స్, చెర్రీస్, ద్రాక్ష, బ్రకోలీ, ఎండు ద్రాక్ష, గుమ్మడి గింజలు, ఓట్స్, బీట్‌రూట్, ధాన్యపు ఆహారం తీసుకోవడం మెదడు ఆరోగ్యానికి ఉపయోగపడతాయి.

మెదడుకు మేత

నిత్యం రొటీన్ జీవితం గడిపేవారు అప్పుడప్పుడు మెదడుకు పని కల్పించాలి. సుడోకు ఆడడం, పజిల్స్ నింపడం, క్రియేటివ్‌గా ఆలోచించి వస్తువులు తయారుచేయడం వంటి పనులు చేస్తే మెదడు నిత్యం చురుకుగా పనిచేస్తుంది. ఎక్కువగా మాట్లాడకుండా వుండడం కూడా మంచిది కాదు. మితభాషిగా ఉండడం మంచిదే కానీ అవసరం వచ్చినప్పుడు మాత్రం అనర్గళంగా మాట్లాడాలి. దీనివల్ల కూడా మెదడు చురుగ్గా పనిచేస్తుంది. శరీర బరువులో మెదడు బరువు కేవలం రెండు శాతమే. కానీ గుండె నుంచి పంప్ అయిన రక్తంలో 15 శాతం మెదడే తీసుకుంటుంది. మనం పీల్చే ఆక్సిజన్‌లో 20 శాతం మెదడే స్వీకరిస్తుంది. శరీరానికి అందిన శక్తిలో ఐదో వంతు మెదడు వినియోగించుకుంటుంది. మనకోసం, మన శరీరం కోసం అనుక్షణం ఆలోచించేది మెదడే. ప్రతి ఆలోచన, ప్రతి కదలిక మెదడు ఆదేశాల మేరకే జరుగుతుంది. ఒక్క క్షణం కూడా విశ్రాంతి లేకుండా పనిచేసేది మెదడు. అందువల్లే దానికి శక్తి కూడా ఎక్కువ అవసరం అవుతుంది. మెదడు చురుగ్గా పనిచేయాలన్నా, ఆరోగ్యంగా వుండాలన్నా మంచి ఆహారం తీసుకోవడం తప్పనిసరి.



అనారోగ్యం చేస్తే విశ్రాంతి తప్పనిసరి

శరీరానికి ఆయా సందర్భాల్లో విశ్రాంతి తప్పనిసరి. అనారోగ్యం చేసినా కొంతమంది విశ్రాంతి తీసుకోకుండా పనిచేస్తారు. ఇలా చేయడం మంచిది కాదు. ఎందుకంటే అనారోగ్యంగా ఉన్నప్పుడు మెదడు విశ్రాంతి స్థితిలో వుంటుంది. అలాంటి స్థితిలో పనిచేస్తే మెదడుపై అధిక భారం పడుతుంది. ఫలితంగా మెదడుపై ఒత్తిడి పెరిగి అనారోగ్యం ఇంకా ఎక్కువవుతుంది. నిద్ర కూడా తగినంత ఉండాలి. నిద్ర తక్కువైతే మెదడుకు విశ్రాంతి వుండదు. దీనివల్ల మెదడు కణాలు నశిస్తాయి. ఇది మెదడు పనితీరుపై ప్రభావం చూపుతుంది.



పొగ ప్రభావం

ధూమపానం వల్ల మెదడుకు తీవ్ర హాని జరుగుతుంది. పొగ తాగడం వల్ల మెదడు కుంచించుకుపోతుంది. దీనివల్ల అల్జీమర్స్ అనే మతిమరుపు వ్యాధి వస్తుంది. మెదడు పనితనం తగ్గుతుంది. నిద్రించేటప్పుడు కొందరు తలకు దిండులు, లేదా దుప్పట్లు చుట్టుకుని పడుకుంటారు. ఇలా చేయడం వల్ల మెదడు నుంచి వచ్చే కార్బన్ డయాక్సైడ్ సరిగ్గా బయటకు వెళ్లదు. ఈ చర్యలు కూడా మెదడు పనితీరుపై ప్రభావం చూపుతాయి.



సినిమా గైడ్



- **ఆనందోబ్రహ్మ :** విమ్యాక్స్-2, శారద, శ్రీకన్య, సత్యం (గోపాలపట్నం)
- **ప్రతిక్షణం :** శ్రీ వెంకటేశ్వర, పరమేశ్వరి (కంచరపాలెం), శ్రీనరసింహ (గోపాలపట్నం)
- **అనబెల్ :** మెలోడి, రమాదేవి (ఇంగ్లీష్)
- **లై :** వెంకటేశ్వర, సంగం, లక్ష్మీనరసింహ స్క్రీన్-2 (104 ఏరియా), శంకర (గోపాలపట్నం)
- **నేనే రాజు నేనే మంత్రి :** జోతి, విమ్యాక్స్-3, శ్రీరామ, కామేశ్వరి (2 ఆటలు), ఊర్వశి (గోపాలపట్నం), సుకన్య (గోపాలపట్నం)
- **జయ జానకి నాయక :** విమ్యాక్స్-1, శరత్, కామేశ్వరి (2 ఆటలు), శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1 (104 ఏరియా), మౌర్య (గోపాలపట్నం)
- **ఫిదా :** జగదాంబ, కిన్నెర, సౌజన్య (గోపాలపట్నం)
- **గౌతమ్‌నంద :** లీలామహల్
- **గోకుల్ :** నిన్ను కోరి

రైతు బజార్‌లో ధరలు

ధరలు		(కిలో/ రూ.ల్లో)	
అల్లం (కొత్తది)	48	గోరుచిక్కుడు	24
ఆగాకర	90	చేమదుంపలు	26
ఆగాకర(హైబ్రీడ్)	34	కంద	30
చిలకడదుంప	24	కాకరకాయలు	28
ఆనప	10	పచ్చి బఠాణి	100
అరటికాయ (పె)	8	పొటల్స్	34
అరటికాయ (చి)	6	పొట్లకాయ	12
బీరకాయలు	20	బంగాళాదుంపలు	11
బెండకాయలు	26	ఉల్లిపాయలు	29
బరబాటి	32	ఉల్లిపాయలు (దేశీవాళి)	23
బీన్స్	48	టమాటా	48
బీన్స్ పిక్కలు	52	టమాటా(హైబ్రీడ్)	50
వంకాయలు (తెలుపు)	24	మునగకాయలు (కిలో)	40
వంకాయలు (నలుపు)	26	కర్రపెండలం	20
		పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	36	చిక్కుడు	40
		దేవుడు చిక్కుడు	66
క్యారట్	24	పచ్చబఠాని	64
క్యాబేజీ	18	వెల్లుల్లి	55
క్యాబేజీ (అరకు)	19	కాలీఫ్లవర్	32
కాప్సికమ్	40	మిర్చి (నలుపు)	32
దొండకాయలు	26	మిర్చి (తెలుపు)	24
దోసకాయలు	16	మిర్చి (బజ్జీ)	38
కీరదోస	18	ముల్లంగి	14

చికెన్ ధరలు




	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	87.00	85.00
విత్ స్కిన్	122.00	140.00
స్కిన్ లెస్	144.00	150.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)



విశాఖపట్నం	362
విజయనగరం	366
శ్రీకాకుళం	366

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139

ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182

విశాఖ రైల్వే పోలీసు స్టేషన్... 0891-2746211

యువతిపై దాడి

- తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధితురాలు
- స్నేహితుడి గదిలో ఘటన
- ప్రేమ వ్యవహారమే కారణమని భావిస్తున్న పోలీసులు

తాటిచెట్లపాలెం, ఆగస్టు 17 : ఓ యువతి కత్తిపోట్లకు గురైంది. ఆమె స్నేహితుడే దాడి చేసి గాయపరిచి ఉండవచ్చని, ఇందుకు వీరిద్దరి మధ్య ప్రేమ వ్యవహారమే కారణమని పోలీసులు భావిస్తున్నారు. ప్రస్తుతం అపస్మారక స్థితిలో యువతి కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నది. నగర పరిధి కంచరపాలెంలోని దయానంద్‌నగర్ చాకలిగెడ్డ ప్రాంతంలో గురువారం మధ్యాహ్నం జరిగిన ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

కంచరపాలెంలోని దయానంద్‌నగర్ చాకలిగెడ్డలో బంధువుల ఇంట్లో డబ్బూరి హేమంత్(25) అద్దెకు ఉంటున్నాడు. రిటైర్డ్ పోర్టు ఉద్యోగి అయిన ఇతడి తండ్రి మూడేళ్ల కిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, తల్లి అనారోగ్యంతో రెండేళ్ల కిందట మరణించింది. దీంతో హేమంత్, అతడి చెల్లి గాజువాకలోని ఇంట్లో ఉంటున్నారు. డిగ్రీ పూర్తి చేసిన హేమంత్ జల్సాలకు అలవాటు పడి స్నేహితులతో తిరుగుతుంటాడు. ఇందుకోసం తమ ఇంట్లో ఉంటే ఇబ్బందిగా ఉంటుందని భావించి, దయానంద్‌నగర్‌లోని వారి బంధువు పళ్లా రాజేశ్వరి ఇంట్లో ఓ గదిని అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. ఆ గదిలో రోజూ స్నేహితులతో గడుపుతుండేవాడు.

ఈ క్రమంలో జ్ఞానాపురంలోని బాబూ కాలనీకి చెందిన కె.బిందుకుమారి (28) హేమంత్‌కు ఏడాది కిందట పరిచయమైంది. ఆమె తరచూ హేమంత్ ఉంటున్న గదికి



చికిత్స పొందుతున్న బాధితురాలు



ఘటన జరిగిన ఇల్లు

వస్తుండేది. ఆమెను స్నేహితురాలిగా హేమంత్ చెబుతుండేవాడు.

ఈ నేపథ్యంలో గురువారం ఆమె హేమంత్ ఉంటున్న గదికి వచ్చింది. వీరిద్దరి మధ్య ఏం జరిగిందో తెలియదు గాని మధ్యాహ్నం 12 గంటల సమయంలో రక్తపు మడుగులో పడి ఉండడాన్ని స్థానికులు గమనించి కంచరపాలెం పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే కంచరపాలెం సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ పి.సూర్యనారాయణ ఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ కొన్ని మద్యం సీసాలు పడి ఉన్నాయి. రక్తం మడుగులో వరండాలో బిందుకుమారి అపస్మారక స్థితిలో పడి ఉంది. ఆమె తల, ముఖంపై గాయాలు ఉన్నాయి. వెంటనే పోలీసులు ఆమెను కేజీహెచ్‌కు తరలించారు. హేమంత్ ఆచూకీ లేకపోవడంతో అతడు పరారైనట్టు పోలీసులు భావిస్తున్నారు. వీరిద్దరి మధ్య ప్రేమ వ్యవహారం నడుస్తున్నదని, ఆ క్రమంలో జరిగిన వివాదం ఘర్షణకు దారి తీయడంతో హేమంత్ యువతిపై దాడి చేసినట్టు పోలీసులు భావిస్తున్నారు.

కాగా, గాయపడిన యువతి హేమంత్ గదికి రావడం తాను ఇంతవరకూ చూడలేదని రాజేశ్వరి పోలీసులకు తెలిపారు. కేసును సీఐ చంద్రశేఖర్ దర్యాప్తు చేస్తున్నారు.

ఏటీఎం కేంద్రాల్లో చోరీలకు పాల్పడిన నలుగురి అరెస్టు



విలేఖరులతో మాట్లాడుతున్న ఏసీపీ అర్జున్, (వెనుక) అరెస్టయిన నిందితులు

- పరారీలో మరో నిందితుడు
- నిందితులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారు

తాటిచెట్లపాలెం : నగరంలోని పలు ప్రాంతాల్లోని ఏటీఎం కేంద్రాల్లో నగదు చోరీలకు పాల్పడిన ఉత్తరప్రదేశ్‌కు చెందిన ముఠా సభ్యులు నలుగురిని గురువారం ఎయిర్‌పోర్టు పోలీసులు అరెస్టు చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. నిందితుల నుంచి రూ.60 వేలు, ఏటీఎంను తెరిచేందుకు ఉపయోగించిన నకిలీ తాళాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎయిర్‌పోర్టు పోలీసుస్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఏసీపీ లంకా అర్జున్ కేసుకు సంబంధించిన వివరాలను తెలిపారు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కాన్పూర్‌కు చెందిన గౌరాసింగ్(27), అభిషేక్ సింగ్ చాండల్ (23), దేవేంద్ర సింగ్(26), అజ్‌మత్ ఖాన్ అలియాస్ ఆరిఫ్ (24), షోబిత్ ముఠాగా ఏర్పడ్డారు. వీరు విశాఖ నగరానికి వచ్చి పలు ప్రాంతాల్లోని ఏటీఎం కేంద్రాల్లో నగదు తస్కరించాలని ప్రణాళిక రూపొందించుకున్నారు. ఈ క్రమంలో నకిలీ తాళాన్ని తయారు చేశారు. ఎన్ఏడీ కొత్త రోడ్డు, మురళీనగర్, అక్కయ్యపాలెంతో పాటు విజయవాడలోని పలు ప్రాంతాల్లో పలు దఫాలుగా ఏటీఎం కేంద్రాల్లో రూ.1.4 లక్షలు నగదు చోరీ చేశారు.

ఈ చోరీలపై విశాఖపట్నంలోని కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు మేనేజర్ వి.అప్పలనరసింహం ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోని దిగిన పోలీసులు సీసీ ఫుటేజీలను పరిశీలించి నిందితులను గుర్తించారు. నిందితులు నగరంలోని సంచరిస్తున్నట్టు తెలుసుకుని ప్రత్యేక నేఘా ఏర్పాటు చేశారు. దీంతో ఎన్ఏడీ కొత్తరోడ్డులో సంచరిస్తుండగా గౌరాసింగ్(27), అభిషేక్ సింగ్ చాండల్ (23), దేవేంద్ర సింగ్(26), అజ్‌మత్ ఖాన్ అలియాస్ ఆరిఫ్ (24)ను అరెస్టు చేశారు. మరో నిందితుడు షోబిత్ పరారీలో ఉన్నాడు. ఈ సమావేశంలో ఎయిర్‌పోర్టు సీఐ ప్రభాకర్ పాల్గొన్నారు.

మనస్తాపంతో ఆత్మహత్య



సుధాకర్ మృతదేహం

సింహాచలం : నగర పరిధి 72వ వార్డులోని గాంధీనగర్‌లో బుధవారం ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డారు .వివరాలు ఇలా ఉన్నాయి. రాయగడ డివిజన్‌లో రైల్వే శాఖలో వై.సుధాకర్ (38) ఉద్యోగం నిర్వహించేవాడు. ఇతడికి శైలజ, వరలక్ష్మి ఇద్దరు భార్యలు ఉన్నారు. ఆరోగ్యం బాగా లేకపోవడంతో కొన్నాళ్ల నుంచి విధులకు గైర్హాజరు కావడంతో అతడికి ఉద్యోగం నుంచి తొలగించారు. పెద్ద భార్య శైలజ రాయగడ ప్రాంతంలో ఉంటూ వ్యాపారాలు నష్టాలు రావడంతో అప్పుల పాలైంది. ఇటు ఆరోగ్యం సక్రమంగా లేకపోవడంతో భార్య కారణంగా అప్పుల పాలవడంతో సుధాకర్ తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం సింహాచలం గాంధీనగర్‌లోని అత్తవారింటి నుంచి బయటకు వెళ్లినసుధాకర్ పురుగుల మందు తాగి మధ్యాహ్నం 2.30 గంటలకు ఇంటికి చేరుకుని వాంతులు చేసుకోవడంతో రెండవ భార్య వరలక్ష్మి 108కి సమాచారం అందించారు. ఆ సిబ్బంది వచ్చేసరికి సుధాకర్ మృతి చెందారు. గోపాలపట్నం పోలీసులకు వరలక్ష్మి ఫిర్యాదు చేశారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఎస్ఐ ఎం.శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత ఆత్మహత్య

- భర్త వేధింపులే కారణమంటూ మృతురాలి సోదరుడి ఆరోపణ



లక్ష్మి మృతదేహం

పరవాడ : భర్త వేధింపులు భరించలేక నాయుడు పాలెం పంచాయతీ పరిధి కోరంగివానిపాలెంలో బుధవారం రాత్రి వివాహిత ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. వివరాలిలావున్నాయి.

కోరంగివానిపాలేనికి చెందిన కోరంగి లక్ష్మి, అప్పలరాజుకి సుమారు 20 ఏళ్ల క్రితం వివాహమైంది. అప్పలరాజు ఆటో నడపడం, చిన్న కాంట్రాక్ట్ పనులు చేస్తుంటారు. కొన్నేళ్లుగా భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. అప్పలరాజుకు మరో మహిళతో వివాహేతర సంబంధం ఉందని లక్ష్మి ఆరోపించేది. ఈ క్రమంలో ఇరువురు మధ్య గొడవలు జరుగుతున్నాయి. బుధవారం రాత్రి భార్యభర్తలు భోజనాలు ముగించుకొని మేడపైకి వెళ్లి పడుకున్నారు. అప్పలరాజు తమ్ముడి కూతురు డబ్బులు ఇవ్వడం కోసమని అప్పలరాజు ఇంటికి వచ్చింది. ఇంట్లో లైట్లు ఆపేసి ఉండడంతో మేడ మీదకు వెళ్లి అప్పలరాజును తట్టడంతో మేల్కొన్నాడు. డబ్బులు ఇవ్వడానికి వచ్చానని చెప్పి ఆమె అప్పలరాజు చేతికి డబ్బులు అందజేసింది. డబ్బులు ఇంట్లో పెట్టడానికి ఇద్దరూ కలిసి కిందకు దిగి ఇంట్లోకి వెళ్లారు. అప్పటికే భార్య లక్ష్మి (34) ఫ్యాన్ హుక్‌కు చీరతో ఉరి వేసుకుని కనిపించింది. వెంటనే అప్పలరాజు ఆమెను కిందకు దింపి తన ఆటోలో గాజువాకలోని ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించగా అప్పటికే లక్ష్మి మృతి చెందినట్టు వైద్యులు చెప్పారు. మృతురాలికి కుమారుడు, కుమార్తె వున్నారు. కుమార్తె ప్రమీల ఇటీవల ట్రిపుల్ ఐటీకి ఎంపికైంది. కుమారుడు అశోక్ ప్రైవేటు కళాశాలలో డిప్లమో చదువుతన్నాడు. భర్త అప్పలరాజు పెట్టే చిత్ర హింస లు భరించలేకే లక్ష్మి ఆత్మహత్యకు పాల్పడిందని మృతురాలి అన్నయ్య సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించారు. ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గెడ్డలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం



ఆరిలోవ : ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల సమీపంలో గల గెడ్డలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహంకనిపించింది. బుధవారం ఉదయం స్థానికులు కొందరు గుర్తించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడికి సుమారు 55 ఏళ్లుంటాయి. శరీరంపై దుస్తులు లేకుండా మృతదేహం ఉంది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు.

కృష్ణానగర్‌లో యువకుడికి డెంగ్యూ లక్షణాలు

వేపగుంట : నాయుడుతోట ప్రాంతం కృష్ణానగర్‌లో నివాసముంటున్న టి.శ్రీకాంత్ (22) అనే యువకుడు డెంగ్యూ బారిన పడినట్టు గుర్తించారు. శ్రీకాంత్ నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆ ఆస్పత్రి వైద్యులు రక్త పరీక్షలు చేయించగా డెంగ్యూ జ్వరం సోకినట్టు చెప్పారు. కాగా, కృష్ణానగర్ ప్రాంతంలో మరో బాలుడు కూడా ఏడు రోజులుగా టైఫాయిడ్‌తో బాధపడుతున్నాడు.

దీంతో ఈ ప్రాంతంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

1234..రూ.2.11 లక్షలు

666...రూ.2.1 లక్షలు ● ఫ్యాన్సీ నంబర్లకు పెరిగిన పోటీ ● రవాణా శాఖకు రెండవ రోజు రూ.9.2 లక్షల ఆదాయం



(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

ఫ్యాన్సీ నంబర్ల వేలం ద్వారా రెండో రోజు రవాణా శాఖకు రూ.9.2 లక్షల ఆదాయం సమకూరింది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రవేశపెట్టాక తొలిసారి తొమ్మిది నంబర్లకు వేలం వేయడంతో రాజకీయ నాయకుల అనుచరుల కోలాహలం అధికంగా కనిపించింది. జిల్లాకు చెందిన ఇద్దరు ఎంపీలు, ఇద్దరు మంత్రుల తరపున కొందరు ఫ్యాన్సీ నంబర్ల కోసం కార్యాలయంలో పడిగాపులు కాశారు. గతంలో అయితే.. పోటీకి వచ్చిన వారికి నచ్చజెప్పి కావలసిన నంబరు ప్రజాప్రతినిధులకు దక్కేలే చేసే బాధ్యతను రవాణా అధికారులే తీసుకునేవారు. ఇటీవల కాలంలో ఆ విధానానికి స్వస్తి చెప్పడంతో ఎవరి ప్రయత్నాలు వారు చేసుకోవాల్సి వస్తోంది. ఈ క్రమంలో ప్రభుత్వం నిర్దేశించిన ధర చెల్లించి ఫ్యాన్సీ నంబరు సొంతం చేసుకోవడం దాదాపు అసాధ్యంగా మారింది. ఎంపీల తరపున వచ్చిన కొందరు 1234 నంబరుకు పోటీ పడ్డారు. అయితే అదే నంబరుకు నలుగురు ముందుకు రావడంతో ఆక్షన్ తప్పలేదు. ఈ నంబరు కోసం ప్రభుత్వం నిర్దేశించిన ధర కేవలం రూ.పదివేలు కాగా, పోటీ వల్ల రూ.2.11 లక్షలకు చేరుకుంది. రూ.పది వేల నంబరు రూ.లక్షలు పలకడం అరుదుగా జరిగే విషయం. గతంలో ఒకసారి మాత్రమే ఈ విధంగా జరిగింది. ఈ నంబరు గతంలో రూ.15 వేల నుంచి రూ.25 వేల లోపే దక్కించుకునేవారు. అలాగే 666 నంబరుకు పలువురు పైరవీలు చేశారు.

రూ.6,40,360 లక్షల ఆదాయం

తొలిరోజు వివిధ లక్కీ, ఫ్యాన్సీ నంబర్ల ద్వారా రూ.5.43 లక్షల ఆదాయం రాగా, రెండో రోజు తొమ్మిది నంబర్ల ద్వారా రూ.6.4 లక్షల ఆదాయం లభించింది. ఈ తొమ్మిది నంబర్లతోపాటు వేలానికి వెళ్లిన నంబర్లన్నింటికీ కలిపి ఒక్క రోజులో రూ.9.2 లక్షల ఆదాయం సమకూరింది.

ఇందులో అత్యధికంగా ఏపీ 31 డీఎఫ్ 1234 నంబరుకు రూ.2.11 లక్షలు లభించింది. అలాగే 666కు రూ.2.1 లక్షలు, 567కు 71,500, 1818కు రూ.75 వేలు, 1314కు రూ.30 వేలు, 1899కు రూ.42 వేలు, 2277కు రూ.52,200 లభించింది. దాదాపు అన్ని నంబర్లకు పోటీ అనివార్యం కావడంతో మధ్యాహ్నం బిడ్డింగ్ ప్రక్రియను ఇన్‌చార్జి ఆర్టీఏ మాన్‌దాత్ నిర్వహించారు.

ఒకేసారి పెట్టడంతో..

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల వల్ల ఫ్యాన్సీ నంబర్ల వేలం గత ఏడాదిన్నర కాలంగా నిలిచిపోయింది. చాలాకాలం పాటు వేచిచూసిన వాహన యజమానులు విసుగు చెంది ఇతరత్రా నంబర్లతో సరిపెట్టుకున్నారు. ఎట్టకేలకు ఆఫ్‌లైన్‌లో ఆయా నంబర్లను కేటాయిస్తున్నట్టు అధికారులు ప్రకటించడంతో భారీగా వాహనదారులు ఫ్యాన్సీ నంబర్ల కోసం ఎగబడుతున్నారు. శుక్ర, శనివారాల్లోనూ కొన్ని ముఖ్యమైన ఫ్యాన్సీ నంబర్లు వేలానికి రానున్నాయి. వాటి ద్వారా లక్షలాది రూపాయల ఆదాయం సమకూరనుంది.

దసరా తర్వాత అయితే..

మరికొన్ని సిరీస్‌లకు సంబంధించిన ఫ్యాన్సీ, లక్కీ నంబర్ల వేలం ఇంకా నిర్వహించాల్సి వుంది. వాటిని దసరా సమయంలో నిర్వహించడం ద్వారా వేలాది మంది వాహనదారులు వినియోగించుకునే అవకాశం వుంటుంది. సాధారణంగా దసరా, సంక్రాంతి సమయాల్లో భారీగా వాహనాల కొనుగోళ్లు జరుగుతాయి. ఎంత తక్కువ అనుకున్నా..నాలుగు వేలకు పైగా వాహనాలు గత కొంతకాలంగా ఆయా సీజన్లలో విక్రయిస్తున్నారు. దీంతో ఎక్కువమంది ఫ్యాన్సీ నంబర్లను దక్కించుకునే అవకాశం వుండడంతో పాటు రవాణా శాఖకు ఆదాయం పెరిగేందుకు వీలుంటుంది.

నేడు వేలం వేయనున్న నంబర్లు..

0999, 1111, 2222, 3333, 4444, 1116, 3366, 2345, 2727, 2799, 3636, 3699, 4545, 4554, 4567

విచారణకు గడువు కోరాం

(ఒకటవ పేజీ తరువాయి)

తెలిపారు. ఆయన గురువారం ఏలేరు అతిథిగృహంలో 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో మాట్లాడారు. సిట్‌కు అందిన ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలిస్తున్నామన్న ఆయన ఇప్పటివరకు సాధించిన ప్రగతిని వివరించారు.

ప్రశ్న: విచారణ ఎలా సాగుతోంది..?

జవాబు: ప్రభుత్వం సిట్‌కు రెండు నెలల గడువు ఇచ్చింది. ఈనెల 28తో ఆ గడువు ముగుస్తుంది. నాతోపాటు మరో ఇద్దరు ఐపీఎస్ అధికారులు, జేసీ సిట్‌లో భాగస్వాములుగా వున్నారు. ఫిర్యాదులోని ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలనేది నా ఉద్దేశం. రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్, ప్రభుత్వ భూముల కబ్జాకు సంబంధించి కలెక్టర్‌కు, నేరుగా సిట్‌కు అందిన 337 ఫిర్యాదులను మాత్రమే ముందుగా విచారణకు తీసుకున్నాం. అన్ని శాఖలకు చెందినవారూ పూర్తిగా సహకారం అందిస్తున్నారు. ఇప్పటివరకు 112 ఫిర్యాదులపై విచారణ పూర్తిచేశాం. మరికొన్ని కేసులు ఈ వారంలో పూర్తవుతాయి.

ప్ర: విచారణకు మరికొంత గడువు ఇచ్చే అవకాశం ఉందా...

జ: కలెక్టర్‌కు, సిట్‌కు వివిధ రకాల భూ సమస్యలపై ఒక్క విశాఖ నగర పరిధిలోనివే కాకుండా జిల్లాలోని 32 మండలాల నుంచి సుమారు 2,750 ఫిర్యాదులు అందాయి. వాటిలో 337 ఫిర్యాదులను మాత్రమే సిట్ విచారిస్తోంది. అందిన అన్ని ఫిర్యాదులను పరిశీలించి, అంశాల వారీగా విభజించేందుకు రెవెన్యూ, పోలీస్ శాఖ సిబ్బందికి నెల రోజులు సమయం పట్టింది. ఈ నేపథ్యంలో ఇచ్చిన రెండు నెలల సమయం సరిపోదని ఇప్పటికే ప్రభుత్వానికి లేఖ రాశాం. మరో రెండు నెలలు సమయం ఇస్తూ ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు వచ్చే అవకాశం వుంది.



ప్ర: ఎన్‌వోసీల జారీ విషయంలో ఐఏఎస్‌ల పాత్రపై ఆరా తీస్తున్నారంటున్నారు?

జ: సిట్ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేస్తుంది. మాజీ సైనికుల పేరుతో భూముల కేటాయింపునకు సంబంధించి 24 ఫిర్యాదులపై విచారణ పూర్తిచేశాం. ఈ సందర్భంగా ఎన్‌వోసీల జారీలో ఐఏఎస్‌ల పాత్రపై వివరాలు సేకరిస్తున్నాం. అందిన ఫిర్యాదులపై విచారణ మాత్రమే సిట్ చేస్తుంది. ఏ ఒక్కరిపై నేరుగా కేసులు పెట్టదు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాల వారీగా రెవెన్యూ సిబ్బందితో కలిసి సిట్ పనిచేస్తుంది. ఐఏఎస్‌లను సిట్ ఇప్పట్లో ప్రశ్నించే అవకాశం లేదు.

ప్ర: ఎన్ని ఎకరాల ప్రభుత్వ భూమిని పక్కదారి పట్టించినట్టు గుర్తించారు?

జ: విశాఖ రూరల్, భీమిలి, ఆనందపురం, పెందుర్తి మండలాల్లో ఇప్పటి వరకు సిట్ నిర్వహించిన విచారణలో సుమారు 450 ఎకరాల ప్రభుత్వ భూమి వివరాలు రాబట్టగలిగాం. మూడు వేర్వేరు క్రిమినల్ కేసులను నమోదు చేయించడం ద్వారా ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు తిరిగి స్వాధీనం చేసుకోగలిగారు. మాజీ సైనికుల పేరుతో జారీ అయిన ఎన్‌వోసీలపై విచారణ జరిపి మరో వంద ఎకరాలకుపైగా ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకునే అవకాశం వుంది. మరికొన్ని ఫిర్యాదులపై విచారణ కొనసాగుతున్నందున అదనంగా మరికొన్ని ఎకరాలు వచ్చే అవకాశం వుంది.

ప్ర: మెడ్‌టెక్, ముదపాక భూములపై విచారణ ఎంతవరకు వచ్చింది?

జ: పెదగంట్యాడ మెడ్‌టెక్ భూముల విషయంలో విచారణ కొనసాగుతోంది. ప్రత్యేక బృందాన్ని కేటాయించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వివరాలు సేకరిస్తున్నాం. అర్హత లేని వ్యక్తుల పేరుతో కొందరు ప్రభుత్వ సొమ్మును పక్కదారి పట్టించారనేది ప్రధాన ఆరోపణ. దీనిపై సిట్ బృందం భిన్న కోణాల్లో విచారణ సాగిస్తోంది. కొద్దిరోజుల్లో విచారణ పూర్తవుతుంది. పెందుర్తి మండలం ముదపాక భూములపై సిట్ ఏర్పాటు కాక ముందే వివాదం నడుస్తోంది. దీనిపై నగర సీపీ ఇప్పటికే కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్ర: గ్రామీణ ప్రాంత మండలాల నుంచి అందిన ఫిర్యాదులపై విచారణ ప్రారంభించినట్టు లేదు?

జ: ముందుగా నగర పరిధిలో ఫిర్యాదులపై విచారణ సాగుతోంది. నర్సీపట్నం, అనకాపల్లి రెవెన్యూ డివిజన్ల నుంచి సిట్‌కు అనేక ఫిర్యాదులు అందాయి. వాటిలో ఇప్పటికే రావికమతం, ఎలమంచిలి, బుచ్చెయ్యపేట, పాయకరావుపేట మండలాల్లో కొన్ని ఫిర్యాదులపై సిట్ బృందాలు వివరాలు సేకరిస్తున్నాయి. విచారణకు మరింత గడువు వస్తుంది. అన్ని ఫిర్యాదులపై సమగ్రంగా విచారణ సాగిస్తాం. అందులో ఎటువంటి సందేహం లేదు.

గణేష్ భార్యను విచారించిన సిట్

విశాఖపట్నం, ఆగస్టు 17 (ఆంధ్రజ్యోతి): భూ సర్వే రికార్డుల తారుమారు, నకిలీ రెవెన్యూ రికార్డుల తయారీ ఆరోపణలపై అరెస్టయిన సర్వే ఇన్‌స్పెక్టర్ గేదెల గణేశ్వరరావు భార్య సరితను సిట్ అధికారులు గురువారం ఏలేరు అతిథిగృహంలో విచారించినట్టు తెలిసింది. గణేశ్వరరావు అక్రమ సంపాదనతో కూడగట్టిన ఆస్తులు ఆమె పేరున వున్నట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో అధికారులు ఆమెను ప్రశ్నించినట్టు సమాచారం. గతంలో గణేశ్వరరావుతో సత్సంబంధాలు నెరిపిన మరో మహిళను కూడా సిట్ అధికారులు విచారించి అనేక విషయాలను సేకరించినట్టు తెలిసింది.

మరొక మహిళను కూడా...

సర్వే ఇన్‌స్పెక్టర్, అతని కుమారుడిపై కోడలి ఫిర్యాదు

గణేశ్వరరావుపై కోడలు ఫిర్యాదు

గణేశ్వరరావు, ఆయన కుమారుడు విజయశేఖర్ అక్రమ సంపాదన, వేధింపులపై కోడలు సిట్‌కు ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. కాకినాడకు చెందిన ఆమె వివాహం అయిన ఆరు నెలలకే విజయశేఖర్ నుంచి విడాకులు తీసుకున్నట్టు సమాచారం. తండ్రీ కొడుకుల మాయాజాలంపై ఆమె గురువారం ఏలేరు అతిథిగృహంలో సిట్ అధికారులకు కలిసి ఫిర్యాదు చేసినట్టు తెలిసింది.

దక్షిణ మండల క్రీడలకు గీతం జట్ల ఎంపిక

సాగర్‌నగర్, ఆగస్టు 17: అక్టోబర్ నెల నుంచి ప్రారంభం కానున్న అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ) దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయాల క్రీడా పోటీలలో పాల్గొనే 'గీతం' జట్ల ఎంపికను నిర్వహిస్తున్నట్టు వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు. అక్టోబర్‌లో చెన్నైలోని అన్నా విశ్వవిద్యాలయంలో జరిగే అంతర్ వర్సిటీల చదరంగం పోటీలలో పాల్గొనే 'గీతం' పురుషుల, మహిళల జట్ల ఎంపికను సెప్టెంబర్ నాలుగున గీతంలోని కోడి రామ్మూర్తి ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తామన్నారు. అలాగే అక్టోబర్ 20 నుంచి 25 వరకు కొట్టాయంలోని కన్నూర్ విశ్వవిద్యాలయంలో జరిగే మహిళల వాలీబాల్ పోటీలలో పాల్గొనే జట్టును సెప్టెంబర్ ఐదున ఎంపిక చేస్తామని అక్టోబర్ 17 నుంచి తిరుపతి ఎస్.వి.విశ్వవిద్యాలయంలో జరిగే పురుషుల, మహిళల టెన్నిస్ పోటీలలో పాల్గొనే జట్ల ఎంపికను వచ్చేనెల 12న చేపడతామని పేర్కొన్నారు.

అదేవిధంగా డిసెంబర్ 17న ఏయూలో జరిగే పురుషుల, మహిళల బ్యాడ్మింటన్ పోటీలలో పాల్గొనే గీతం జట్లను సెప్టెంబర్ 13న ఎంపిక చేస్తామని, డిసెంబర్‌లో అన్నా విశ్వవిద్యాలయంలో జరిగే పురుషుల, మహిళల బాస్కెట్‌బాల్ పోటీలలో పాల్గొనే జట్లను సెప్టెంబర్ 18న ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అమృత విశ్వవిద్యాలయంలో నవంబర్‌లో జరిగే పురుషుల, మహిళల టేబుల్ టెన్నిస్ పోటీలలో పాల్గొనే గీతం జట్లను అక్టోబర్ ఐదున, ఎస్ఆర్ఎం వర్సిటీలో జరిగే పురుషుల వాలీబాల్ పోటీలలో పాల్గొనే గీతం జట్లను అక్టోబర్ ఆరున ఎంపిక చేస్తామని రామకృష్ణారావు తెలిపారు.

ఈ ఎంపికలకు హాజరయ్యే విద్యార్థులు తమ వయస్సు ధ్రువీకరణ పత్రాలతో పాటు రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలను విశ్వవిద్యాలయం గుర్తింపును తెలియజేసే ఐడీ కార్డును పరిశీలనకు దాఖలు చేయాలని సూచించారు.

ఇంటి ముందు ఆడుకుంటున్న బాలుడి కిడ్నాప్

హైదరాబాద్‌లో ఘటన...తల్లిదండ్రులు విశాఖవాసులు

హైదరాబాద్, ఆగస్టు 17: ఇంటి ముందు ఆడుకుంటున్న బాలుడిని కిడ్నాప్ చేసిన ఘటన పంజాగుట్టలో బుధవారం కలకలం సృష్టించింది. మొదటి భర్త కుటుంబసభ్యుల పనేనని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్నానికి చెందిన వెంకటరమణ, ప్రవల్లికలు ఆరు నెలల క్రితం నగరానికి వచ్చి పంజాగుట్ట మార్కెట్ బస్తీలో నివసిస్తున్నారు. వెంకటరమణ స్థానికంగా ఉన్న హోటల్‌లో వెయిటర్‌గా పనిచేస్తున్నాడు. ప్రవల్లికకు సత్తిబాబుతో గతంలోనే వివాహం అయింది. వీరికి మూడు సంవత్సరాల వయసుగల నాగ చైతన్య అనే కొడుకు ఉన్నాడు. వెంకట రమణ వైజాగ్‌లో పనిచేసేటప్పుడు ప్రవల్లిక పరిచయం అయింది. అప్పటికే అతడి భార్య చనిపోయింది. వారి పరిచయం ప్రేమగా మారింది. ఇద్దరూ కలిసి ఎవరికీ చెప్పాపెట్టకుండా ఆరు నెలల క్రితం హైదరాబాద్ వచ్చారు. ప్రవల్లిక నాగ చైతన్యను తన వెంట తీసుకొచ్చింది. నాగ చైతన్యం బుధవారం సాయంత్రం పంజాగుట్ట మార్కెట్ బస్తీలో ఇంటి ముందు ఆడుకుంటూ అదృశ్యమయ్యాడు. బాలుడి గురించి ప్రవల్లిక, వెంకటరమణ బస్తీలో ఆరా తీయగా.. ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు నాగ చైతన్యను తీసుకెళ్లారని వారికి చెప్పారు. ఈ విషయమై పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. బస్తీలోని వారిని విచారించడంతోపాటు పంజాగుట్ట ప్రధాన రహదారి, నిమ్స్ ఆస్పత్రిలో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. ప్రవల్లిక మొదటి భర్త సత్తిబాబు కుటుంబసభ్యుల పనేనా, లేదా ఎవరైనా ఆగంతుకులు బాలుడిని అపహరించారా? అనే కోణంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



కిడ్నాప్‌నకు గురైన బాలుడు నాగ చైతన్య

Who can approach Insurance Ombudsman?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **What is PMVVY? Give details.**
   a) Pradhan MantriVayaVandanaYojana (PMVVY)
   b) The scheme is open to people aged 60 years and above
   c) For monthly pension, the minimum amount to be invested is Rs.1.5 lakhs and the maximum is Rs.7.5 lakhs. LIC has been given mandate to operate the scheme
   d) The scheme is exempt from GST
   e) All the above
2. **When currency notes of denominations of Rs. 1000 and Rs. 500 (specified bank notes or SBNs), valued at Rs. 15.4 trillion and constituting 86.9 percent of the value of total notes in circulation, were demonetized?**
   a) 2015 b) November 8, 2016
   c) 2014 d) 2012 e) 2011
3. **MSM releases will also feature salient facts, data and tables that are germane to the topic. What is MSM (in RBI)?**
   a) Money Street Memos
   b) Mint Street Memos
   c) Many Street Memos
   d) Most Stressed Memos
   e) None of these
4. **Current Account and Saving Account (CASA) deposits are called as what?**
   a) High cost deposits b) Costly deposits
   c) Low cost deposits d) Fixed deposits
   e) None of these
5. **Pradhan Mantri Jan-DhanYojana (PMJDY) accounts can be linked with which of the following?**
   a) Aadhar card number and mobile phone number
   b) PMSBY or PMJJBY c) APY
   d) All the above e) None of these
6. **A significant amount of Specified Bank Notes (SBNs) viz., Rs.500 (old) & Rs. 1000 (old) flowed into which of the following special types of accounts in 2016?**
   a) Basic Saving Bank Deposit Account (BSBDA);
   b) PMJDY Accounts; Kisan Credit Card (KCC);
   c) Dormant or inoperative accounts; co-operative banks' accounts with SCBs;
   d) Bullion trader/jewellers' accounts; and loan accounts.
   e) All the above
7. **About 85 per cent of the total collections by LIC of India in November 2016 were under which of the following?**
   a) The 'single premium' policies, which are paid in lump sum
   b) Monthly c) Quarterly
   d) Annually e) None of these
8. **The Reserve Bank's Central Board, at its meeting held recently, approved the transfer of surplus to the Government of India amounting to Rs. 306.59 billion for the year ended________ .**
   a) June 30, 2017 b) December 2016
   c) March 31, 2017 d) April 30, 2017
   e) None of these
9. **Which type of General Insurance Policies can be purchased online?**
   a) Motor (2-wheeler & Private car)
   b) Health/ Personal Accident/
   c) Overseas Mediclaim/ Householder/
   d) Shopkeeper/ Pravasi Bhartiya Bima Yojana
   e) All the above
10. **When a person can renew his general insurance policy?**
    a) Only from 30 days before the expiry date of policy till the date of expiry
    b) Within one year from the date of expiry
    c) Within 2 years from the date of expiry
    d) Within 5 years from the date of expiry
    e) None of these
11. **Who are entitled to join PRADHAN MANTRI SURAKSHA BIMA YOJANA?**
    a) All savings bank account holders in the age 18 to 70 years in participating banks
    b) Below 5 years of age
    c) Below 10 years of age
    d) Below 12 years of age
    e) None of these
12. **What is the premium per member under PMSBY?**
    a) Rs.12/- per annum per member
    b) Rs.100/- c) Rs.150/-
    d) Rs.250/- e) None of these
13. **Who is the Master Policy Holder for PMSBY?**
    a) LIC b) RBI
    c) Participating Bank will be the Master policy holder on behalf of the participating subscribers
    d) NABARD e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

14. **What is "Group insurance"?**
    a) Insurance for only one person
    b) Insurance cover obtained by a group of individuals, either through an employer or otherwise, under a single contract;
    c) Insurance for a married couple only
    d) Insurance only for unmarried person
    e) None of these
15. **What is the method of Appropriation of Premium in PMSBY?**
    a) Insurance Premium to Insurance Company: Rs.10/- per annum per member
    b) Reimbursement of Expenses to BC/ Micro/Corporate/Agent : Rs.1/- per annum per member
    c) Reimbursement of Administrative expenses to participating Bank: Rs.1/- per annum per member
    d) All the above e) None of these
16. **Insurance Ombudsmen are appointed by the Governing Body and are empowered to entertain which type of complaints in respect of personal line insurances?**
    a) any partial or total repudiation of claims by an insurer
    b) Any dispute in regard to premium paid or payable in terms of the policy
    c) any dispute on the legal construction of the policies in so far as such disputes relate to claims
    d) delay in settlement of claims; and non-issue of any insurance document to customers after receipt of premium
    e) All the above
17. **Who can approach Insurance Ombudsman?**
    a) Any aggrieved individual who has taken an insurance policy on persona lines
    b) if deceased the legal heir(s) under such policy
    c) Both (a) and (b) d) Supreme Court
    e) None of these
18. **Is there any time limit to approach the insurance ombudsman?**
    a) Within one year of the rejection by the insurer of the representation of the complaint or the insurer's final reply to the representation
    b) Within 2 years c) Within 4 years
    d) Within 5 years e) None of these
19. **When the accident cover for the member shall terminateand nobenefit will be payable, under PMSBY?**
    a) On attaining the age of 50 years
    b) On attaining age 70 years (age nearest birth day).
    c) On attaining the age of 40 years
    d) On attaining the age of 30 years
    e) None of these
20. **Aninsurance Ombudsman shall be appointed for a term of how many years? Give details?**
    a) 3 years
    b) Shall be eligible for reappointment provided that no person shall hold office as an Ombudsman after he has attained the age of seventy years.
    c) Both (a) and (b)
    d) After the age of 75 years
    e) None of these
21. **"Health insurance business" means the effecting of contracts for which of the following ?**
    a) For sickness benefits
    b) Medical, surgical or hospital expense benefits, whether in-patient or out-patient travel cover and
    c) Personal accident cover
    d) All the above e) None of these
22. **No policy of life insurance shall be called in question on any ground whatsoever after the expiry of how many years from the date of the policy? (i.e., from the date of issuance of the policy or the date of commencement of risk)**
    a) three years b) 4 years c) 5 years
    d) 6 years e) None of these
23. **A contract of marine insurance is an agreement whereby the insurer undertakes to indemnify the assured, in the manner and to the extent thereby agreed, against which of the following?**
    a) Marine losses, that is to say, the losses incidental to marine adventure
    b) Air cargo c) Railway transport
    d) Road transport e) None of these
24. **State Bank of India (SBI) has informed that it has introduced 'Work from Home Policy' for whom? Give details?**
    a) Permanent Officers in the Bank.
    b) The facility can be availed occasionally up to 5 days a month or for a longer duration
    c) It is subject to approval by the Competent Authority not less than officers in the grade of TEGS-VI i.e. Deputy General Manager/TEGSS-I i.e. Chief General Manager
    d) All the above e) None of these
25. **Which bank has launched a facility where by its existing customers can avail personal loansupto Rs.15 lakhs at its ATMs?**
    a) ICICI Bank b) Citi Bank
    c) American Express d) SBI
    e) None of these
26. **The second life insurer in India to go public soonis?**
    a) SBI Life b) LIC
    c) New India Insurance
    d) United India Insurance
    e) Oriental Insurance

Praturi Potayya Sarma

ANSWERS

		7) a	12) a	17) c	22) a
		8) a	13) c	18) a	23) a
1) e	4) c	9) e	14) b	19) b	24) d
2) b	5) d	10) a	15) d	20) c	25) a
3) b	6) e	11) a	16) e	21) d	26) a

ఉద్యోగాలు

బిఎంఆర్‌సిఎల్

బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (బిఎంఆర్‌సిఎల్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సెక్షన్ ఇంజనీర్ పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 20

కాంట్రాక్ట్ వ్యవధి: మూడేళ్లు

విభాగాలు - ఖాళీలు: టెలికం 2, ట్రాక్షన్ 2, ఎఎఫ్‌సి 2, సిగ్నలింగ్ 1, సివిల్ / ఆర్‌ఎస్ఎస్ 2, సిస్టం డిజైన్ 2, ఇ & ఎం లిఫ్ట్స్ & ఎస్కలేటర్స్ 3, టివిఎస్ & ఇసిఎస్ 2, డిపో 2

వేతనం: నెలకు రూ.35910 + ఇతర అలవెన్సులు

అర్హత: (డిప్లొమా/ బిఇ/ బిటెక్)(మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ మెకట్రానిక్స్/ ఎలక్ట్రికల్ పవర్ సిస్టమ్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇండస్ట్రియల్ కంట్రోల్/ టెలి కమ్యూనికేషన్/ అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ సైన్స్/ డిజిటల్ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ నెట్ వర్కింగ్/ పవర్ ఎలక్ట్రానిక్స్/ సివిల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 35 ఏళ్లు మించరాదు

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

అభ్యర్థులు ముందుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని దాని హార్డు కాపీని కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 26

చిరునామా: General Manager(HR), Bangalore Metro Rail Corporation Limited, III Floor, BMTC Complex, K.H.Road, Shanthinagar, Bangalore 560027

వెబ్‌సైట్: www.kannada.bmrc.co.in

అడ్మిషన్స్

ఎస్‌కెఎల్‌టిఎస్‌హెచ్‌యు

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం (ఎస్‌కెఎల్‌టిఎస్‌హెచ్‌యు)- ఉద్యాన **బిఎస్సీ (ఆనర్స్)**లో ప్రవేశానికి ఉద్దేశించిన **హార్టిసెట్ 2017**కు దరఖాస్తులు కోరుతోంది.

దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

దరఖాస్తు పంపాల్సిన చిరునామా: ద రిజిస్ట్రార్, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, రాజేంద్ర నగర్, హైదరాబాద్ - 500030

వెబ్‌సైట్: www.skltshu.ac.in

ఐఐఎఎస్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీ (ఐఐఎఎస్)- కింద పేర్కొన్న రీసెర్చ్ విభాగాల్లో **ఫెలోషిప్**లకోసం దరఖాస్తులు కోరుతోంది

రీసెర్చ్ విభాగాలు: సోషల్/ పొలిటికల్ అండ్ ఎకనామిక్ ఫిలాసఫీ/ కంపేరటివ్ ఇండియన్ లిటరేచర్ (యాన్షెంట్/ మెడ్‌లెవల్/మోడ్రన్/ ఫోక్/ ట్రైబల్)/ కంపేరటివ్ స్టడీస్(ఫిలాసఫీ/ రెలిజియన్/ హిస్టరీ-హిస్టరియోగ్రఫీ, ఫిలాసఫీ ఆఫ్ హిస్టరీ)/ ఎడ్యుకేషన్/ కల్చర్/ ఆర్ట్స్ - పర్ఫార్మింగ్ ఆర్ట్స్, క్రాఫ్ట్స్/ ఫండమెంటల్ కాన్సెప్ట్స్ అండ్ ప్రాబ్లమ్స్ ఆఫ్ లాజిక్ అండ్ మేథమెటిక్స్/ ఫండమెంటల్ కాన్సెప్ట్స్ అండ్ ప్లాబ్లమ్స్ ఆఫ్ నేచురల్ అండ్ లైఫ్ సైన్సెస్/ స్టడీస్ ఇన్ ఎన్విరాన్‌మెంట్/ ఇండియన్ సివిలైజేషన్ ఇన్ ద కాంటెక్స్ట్ ఆఫ్ ఏషియన్ నైబర్స్/ ప్రాబ్లమ్స్ ఆఫ్ కాంటెంపరరీ ఇండియా ఇన్ ద కాంటెక్స్ట్ ఆఫ్ నేషనల్ ఇంటిగ్రేషన్ అండ్ నేషన్ బిల్డింగ్

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 30

చిరునామా: Secretary, Indian Institute of Advanced Study, Shimla- 171005

వెబ్‌సైట్: www.iias.ac.in

భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?

భూగోళశాస్త్రం

1. 'జాగ్రఫీ' పదాన్ని మొదట ఉపయోగించిన శాస్త్రవేత్త?
ఎ) హెకాటియస్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) ఎరటోస్థనీస్ డి) అరిస్టాటిల్
2. భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) రాట్జెల్ బి) హెకాటియస్
సి) అరిస్టాటిల్ డి) అనాగ్జిమెండర్
3. ఆధునిక భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) ఎరటోస్థనీస్ బి) అల్ఇద్రిసి
సి) అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ డి) టాలమి
4. భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) జెమ్స్ రన్నెల్ బి) సర్‌జాన్ ఎవరెస్ట్
సి) విలియం లాంబ్టన్ డి) ఎవరూ కాదు
5. రాజకీయ భూగోళశాస్త్ర వ్యవస్థాపకుడు ఎవరు?
ఎ) అరిస్టాటిల్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) హెకాటియస్ డి) మెర్కెటర్
6. శాస్త్రీయంగా మొదటి ప్రపంచ పటం తయారు చేసింది?
ఎ) హెకాటియస్ బి) అల్ఇద్రిసి
సి) టాలమి డి) అనాగ్జిమెండర్
7. 'అట్లాస్' పదాన్ని తొలిసారి ఉపయోగించింది ఎవరు?
ఎ) మెర్కెటర్ బి) చైనీయులు
సి) రాట్జెల్ డి) కార్ల్ రిట్టర్
8. ప్రపంచ పటంలో దక్షిణాన్ని పైభాగంలో చూపింది ఎవరు?
ఎ) టాలమి బి) అల్ఇద్రిసి
సి) మెర్కెటర్ డి) హెకాటియస్
9. ఖగోళశాస్త్ర బైబిల్ అని ఏ గ్రంథాన్ని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రాలజి బి) కాల్టొగ్రఫి
సి) అల్మజిస్ట్ డి) ఏదీకాదు
10. సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన కోపర్నికస్ ఏ దేశస్థుడు?
ఎ) పోలెండ్ బి) గ్రీక్ సి) స్పెయిన్ డి) హాలెండ్
11. రోదసీ యాత్రికుడికి బయట ఉన్న ఆకారం ఏ రంగులో కనిపిస్తుంది?
ఎ) నీలం బి) ఎరుపు సి) తెలుపు డి) నలుపు
12. కింది వాటిలో విశ్వ ఆవిర్భావ సిద్ధాంతం కానిది ఏది?
ఎ) భూకేంద్రక సిద్ధాంతం బి) బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం
సి) డోలనా సిద్ధాంతం
డి) నిరంతరసృష్టి సిద్ధాంతం
13. డోలనా సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) జార్జ్ అబ్జెలియోటర్
బి) అలెన్‌శాండెజ్
సి) హెర్మన్ బాండీ డి) థామస్ గోల్డ్
14. వాయు పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) లాప్లాస్ బి) ఇమాన్యుయెల్ కాంట్
సి) చాంబర్లీన్ & మౌల్టాన్
డి) రస్సెల్స్
15. గ్రహాల పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) ఇమాన్యుయెల్ కాంట్ బి) లాప్లాస్
సి) జీన్స్ & జెఫ్రిన్ డి) చాంబర్లీన్ & మౌల్టన్
16. విశ్వ దీవులు అని వేటిని అంటారు?



ఎ) గెలాక్సీలను బి) నిహారికలను
సి) దుమ్ముధూళి కణాలను
డి) శూన్య ప్రదేశాన్ని
17. పాలపుంతకు సమీపంలో ఉన్న గెలాక్సీ ఏది?
ఎ) హైడ్రా బి) క్లెస్టర్
సి) ఆండ్రొమెడా డి) బెటిర్‌గ్లక్స్
18. విశ్వంలో అతి పెద్ద నక్షత్రం ఏది?
ఎ) సూర్యుడు బి) సిరియాస్
సి) ప్రాక్సిమాసెంటావరి డి) బెటిల్‌గ్లక్స్
19. విశ్వంలో దూరాలను కొలవడానికి ఉపయోగించే అతి పెద్ద ప్రమాణం ఏది?
ఎ) కాంతి సంవత్సరం బి) అస్ట్రానామికల్ యూనిట్
సి) పార్‌సెక్ డి) ఏదీకాదు
20. ఒక కాంతి సంవత్సరం =
ఎ) 9.3×8^{10} km బి) 9.8×10^{12} km
సి) 9.3×10^{12} km డి) 9.4×10^{12} km
21. దక్షిణ ధృవం వద్ద నుంచి ఆకాశంలో కనిపించే నక్షత్ర సమూహాన్ని ఏమంటారు?
ఎ) ఉర్సమెజర్ బి) గ్రెట్‌బేర్
సి) సప్తర్షి మండలం డి) ఉర్సమైనర్
22. గెలాక్సీలకు, నిహారికలకు మధ్య గల ఖాళీ ప్రదేశ శాతం ఎంత?
ఎ) 97% బి) 98% సి) 99% డి) 96%
23. పాలపుంత అనే గెలాక్సీని 'స్వర్గానికి దారులు' అని ఏ దేశస్థులు పిలుస్తారు?
ఎ) చైనా బి) గ్రీక్
సి) హిబ్రూ డి) ఎస్కిమోలు



పర్వతం నాగార్జున
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్

24. చైనా అంతరిక్ష నావికులను ఏమని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రోనాట్స్ బి) కాస్మోనాట్స్
సి) టైకొనాట్స్ డి) ఏదీకాదు
25. నక్షత్రాలకు జన్మస్థానాలు అని వేటిని అంటారు?
ఎ) గెలాక్సీలు బి) నిహారికలు
సి) పాలపుంత డి) శూన్యప్రదేశం
26. కృష్ణబిలాలను కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?
ఎ) ఐన్‌స్టీన్ బి) రాస్‌గన్
సి) స్టీఫెన్ హాకిన్స్ డి) ఆల్ఫ్‌వెన్
27. కృష్ణబిలాలపై పరిశోధన చేసిన భారతీయుడు ఎవరు?
ఎ) సుబ్రమణ్యం చంద్రశేఖర్
సి) వెంకట్రామన్ రాధాకృష్ణన్
సి) హరగోవింద్ ఖొరానా డి) ఎవరూ కాదు
28. నక్షత్రాల్లో అధిక శాతం గల వాయువు?
ఎ) హీలియం బి) నైట్రోజన్
సి) ఆక్సిజన్ డి) హైడ్రోజన్
29. నక్షత్రాల్లో ఉష్ణోగ్రతను కొలిచే పరికరం?
ఎ) క్రైమోమీటర్ బి) కాస్మోక్రొనా
సి) పైరోమీటర్ డి) ఏదీకాదు
30. గ్రహాల జాబితా నుంచి తొలగించిన ప్లూటో గ్రహానికి ఏ నంబర్ కేటాయించారు?
ఎ) 134340 బి) 144240 సి) 134240 డి) 134342
31. సూర్యుని పరిభ్రమణ కాలం ఎంత?
ఎ) 250 కాంతి సంవత్సరాలు
బి) 250 మిలియన్ సంవత్సరాలు
సి) 27 మిలియన్ సంవత్సరాలు డి) ఏదీకాదు
32. సూర్యుని కాంతి భూమిని చేరడానికి పట్టే కాలం?
ఎ) 500 సెకన్లు బి) 600 సెకన్లు
సి) 450 సెకన్లు డి) 550 సెకన్లు
33. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే భాగం ఏది?
ఎ) ప్రోటోస్పియర్ బి) కరోనా
సి) క్రోమోస్పియర్ డి) ఏదీకాదు
34. ఆకాశంలో ఇంద్రధనస్సు ఏర్పడటానికి కారణం?
ఎ) కాంతి విక్షేపణం బి) కాంతి పరిక్షేపణం
సి) కాంతి అవక్షేపణం డి) కాంతి వివర్తనం
35. సూర్యునికి, భూమికి మధ్య ఉండే గరిష్ఠ దూరం?
ఎ) 147 మిలియన్ కి.మీ.
బి) 149.5 మిలియన్ కి.మీ.
సి) 152 మిలియన్ కి.మీ.
డి) 153 మిలియన్ కి.మీ.
36. సూర్యగ్రహణ సమయంలో సూర్యునిలో కనిపించే భాగం?
ఎ) ఫొటోస్పియర్ బి) క్రోమోస్పియర్
సి) కరోనా డి) ఏదీకాదు
37. సూర్యునిలో అతి చల్లని ప్రాంతం?
ఎ) క్రోమోస్పియర్ బి) సూర్యాంకాలు
సి) కరోనా డి) ఏదీకాదు
38. సూర్యుని గురుత్వాకర్షణశక్తి భూమి కంటే ఎన్ని రెట్లు ఎక్కువ?
ఎ) 28 రెట్లు బి) 27 రెట్లు సి) 13 రెట్లు డి) 29 రెట్లు
39. సూర్యునిలో అత్యంత వేడిగా ఉండే ప్రాంతం?
ఎ) ఫొటోస్పియర్ బి) క్రోమోస్పియర్
సి) కేంద్రం డి) ఏదీకాదు
40. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే రంగులు?
ఎ) ఎరుపు, నారింజ బి) ఎరుపు, ఆకుపచ్చ
సి) ఎరుపు, తెలుపు డి) ఎరుపు - పసుపు

సమాధానాలు

		13) బి	20) సి	27) ఎ	34) ఎ
1) సి	7) ఎ	14) బి	21) డి	28) డి	35) సి
2) బి	8) బి	15) డి	22) ఎ	29) సి	36) సి
3) సి	9) సి	16) ఎ	23) బి	30) ఎ	37) బి
4) ఎ	10) ఎ	17) సి	24) సి	31) బి	38) ఎ
5) బి	11) డి	18) డి	25) బి	32) ఎ	39) సి
6) డి	12) ఎ	19) సి	26) సి	33) సి	40) ఎ

ఉద్యోగాలు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - రెగ్యులర్ & కాంట్రాక్ట్ స్పెషలిస్ట్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21
రెగ్యులర్ పోస్టులు: డిజీఎం(సైబర్ సెక్యూరిటి) 1, ఎజీఎం(సైబర్ సెక్యూరిటి) 1, డీఎం(ఐఎస్ ఆడిట్) 5
కాంట్రాక్ట్ పోస్టులు: వైస్ ప్రెసిడెంట్- కస్టమర్ అనలిటిక్స్(ఎసెట్ ప్రోడక్ట్స్) 1, సీనియర్ మేనేజర్(ప్రోడక్ట్ స్పెషలిస్ట్) 2, వైస్ ప్రెసిడెంట్ - కంప్లయింట్స్ మేనేజ్‌మెంట్ 1, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (ఐఎస్ ఆడిట్) 5, సీనియర్ మేనేజర్ (ఐఎస్ ఆడిట్) 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.sbi.co.in

సిసిఆర్‌హెచ్

సెంట్రల్ కౌన్సెల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి (సిసిఆర్‌హెచ్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన **జూనియర్ రీసెర్చ్ ఫెలో**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
క్యాంపస్‌లు: రీజనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, గుడివాడ క్లినికల్ రీసెర్చ్ యూనిట్, తిరుపతి
వేతనం: నెలకు రూ.25,000 + హెచ్ఆర్ఏ
ఎంపిక: టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 26న
వెబ్‌సైట్: www.ccrhindia.nic.in

ఐఐఎఫ్‌పిటి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ (ఐఐఎఫ్‌పిటి)- కింది పోస్టుల భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
పోస్టులు - ఖాళీలు: రీసెర్చ్ అసోసియేట్ 1, సీనియర్ రీసెర్చ్ ఫెలో 2, జూనియర్ రీసెర్చ్ ఫెలో 4, ప్రాజెక్ట్ అసిస్టెంట్ 2
దరఖాస్తు ఫీజు: 500 **ఇంటర్వ్యూ:** ఆగస్టు 22న
వేదిక: Indian institute of food processing Technology, pudukkottai road, Thanjavur-613005, Tamilnadu.
వెబ్‌సైట్: www.iifpt.edu.in

ఎన్ఐపిసిసిడి

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కో ఆపరేషన్ & చైల్డ్ డెవలప్‌మెంట్ (ఎన్ఐపిసిసిడి)- కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(సైన్స్/ కామర్స్/ సోషల్ సైన్స్) లేదా తత్సమాన అర్హత ఉన్నవారు అర్హులు. పిహెచ్‌డి/ ఎంఫిల్ + ప్రొఫెషనల్ / టెక్నికల్ నాలెడ్జ్ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
వయసు: 65 ఏళ్లకు మించరాదు
వేతనం: నెలకు రూ.45,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.nipccd.nic.in/vac.html

సిఎస్ఐఆర్ - ఐఎంఎంటి

సిఎస్ఐఆర్ ఆధ్వర్యంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (ఐఎంఎంటి)- **ప్రాజెక్ట్ స్టాఫ్** భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 13
అర్హత: బిఎస్సీ(మినరల్ ప్రాసెసింగ్/కెమిస్ట్రీ)/ ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) / ఎంటెక్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్/ సైన్స్/ మినరల్ ప్రాసెసింగ్/ కెమికల్ ఇంజనీరింగ్/ బయో టెక్నాలజీ)/ (బిఇ/ బిటెక్)(మెటలర్జీ/ కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్)/ డిప్లొమా (మెటలర్జీ/ మెకానికల్/ కెమికల్) పూర్తిచేసి ఉండాలి.
ఇంటర్వ్యూలు: ఆగస్టు 29, 30
వెబ్‌సైట్: www.immt.res.in

బిఆర్ఎయు

డా. బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ - ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
విభాగాలు: లా 1, సోషల్ వర్క్ 1, బయో టెక్నాలజీ 1, మేథమెటిక్స్ 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ 1
దరఖాస్తు ఫీజు: రూ.2000
పోస్ట్ ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 29 **వెబ్‌సైట్:** www.brau.edu.in

ఐడబ్ల్యుఎస్‌టి

బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఉడ్ సైన్స్ & టెక్నాలజీ (ఐడబ్ల్యుఎస్‌టి)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 6
పోస్టులు: స్టెనోగ్రాఫర్ (గ్రేడ్ 2)1, ఎల్‌డిసి 3, ఫారెస్ట్ గార్డ్ 2. అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: Director, Institute of Wood Science & Technology, 18 th Cross, PO Malleswaram, Bengaluru- 560003
వెబ్‌సైట్: http://iwst.icfre.gov.in

డల్లాపల్లిలో పూల్ కాటేజీలు

... మొదటి పేజీ తరువాయి

అభివృద్ధికి ప్రభుత్వం రూ.17 కోట్లు నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

డల్లాపల్లిలో పూల్ కాటేజీలకు రూ.3 కోట్లు

పాడేరు సమీపంలోని డల్లాపల్లిలో తొలివిడత కాటేజీల నిర్మాణానికి ప్రభుత్వం మూడు కోట్లు మంజూరుచేసింది. టెండర్లు ఖరారుచేసిన అధికారులు నెలాఖరులో పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కేరళలో మాదిరిగా డల్లాపల్లిలో పూల్ కాటేజీలు నిర్మించాలని ప్రతిపాదించారు. ప్రతి కాటేజీకి ఒక స్విమ్మింగ్‌పూల్ నిర్మిస్తారు. డల్లాపల్లిలో పది పూల్ కాటేజీలు ప్రతిపాదించినా ప్రస్తుతం మంజూరుచేసిన నిధులతో రెండు నుంచి మూడు మాత్రమే నిర్మించవచ్చు. ఇంకా రెస్టారెంట్, పార్కింగ్ ఏరియా, స్విమ్మింగ్‌పూల్ నిర్మించనున్నారు. ఆర్కిటెక్టు ప్రతిపాదనల మేరకు అన్ని నిర్మించాలంటే రూ.15 కోట్లు అవసరం.

ఇంకా రుషికొండ బీచ్‌లో మిగిలిన పనులకు, పార్కింగ్ ఏరియా విస్తరణ, బీచ్ ఫ్రంట్ పరిరక్షణకు రెండున్నర కోట్లు కేటాయించారు. ఇప్పటివరకు పార్కింగ్‌గా వున్న ప్రాంతాన్ని రోజువారీ కార్యక్రమాలకు కేటాయిస్తారు. అలాగే యారాడలో ఐదెకరాల విస్తీర్ణంలో బీచ్‌ఫ్రంట్ నిర్మిస్తారు. కేఫ్‌టేరియా, టాయ్‌లెట్లు, పర్యాటకులు కూర్చునేందుకు సదుపాయాలు కల్పిస్తారు. మంగమారిపేటలో రెండు కోట్లతో బీచ్‌ఫ్రంట్ అభివృద్ధి చేస్తారు. పర్యాటకులు తీరంలో పర్యటించేలా సదుపాయాలు కల్పిస్తారు. జిల్లాలో పర్యాటకాభివృద్ధి సంస్థ పరిధిలో వున్న కాటేజీల మరమ్మతు, స్థలాల పరిరక్షణకు మరో మూడు కోట్లు మంజూరయ్యాయి. ఈ మేరకు పనులు వెంటనే చేపట్టాలని పర్యాటక శాఖ ఉన్నతాధికారులు ఆదేశించారు.



లంబసింగి కాటేజీల నమూనా

రూ.5 కోట్లతో లంబసింగిలో రిసార్ట్స్

చింతపల్లి మండలం లంబసింగిలో రూ.5 కోట్లతో రిసార్ట్స్ నిర్మించనున్నారు. లంబసింగిలో సదుపాయాలకు భారీ ప్రణాళికలు వేసినా తొలివిడతగా రూ.5 కోట్లు మంజూరయ్యాయి. తాజాగా విడుదల చేసిన ఐదు కోట్లతో పది వరకు కాటేజీలు, రెస్టారెంట్, పార్కింగ్, యాంపీ థియేటర్, వ్యూపాయింట్, సమావేశ మందిరం నిర్మించనున్నారు. కాటేజీలు పూర్తిగా వెదురు, కలపతో నిర్మిస్తారు. నిర్మాణాలకు సంబంధించి టెండర్ ఖరారుచేసిన పర్యాటక శాఖ నెలాఖరులోగా పనులు చేపట్టాలని నిర్ణయించింది. వచ్చే జనవరికల్లా కనీసం రెస్టారెంట్, టాయ్‌లెట్లు సిద్ధం చేయాలని భావిస్తోంది.

మహిళపై దాడి చేసి బంగారు గొలుసు అపహరణ

మహారాణిపేట: నడిచి వెళుతున్న ఓ మహిళపై దాడి చేసి ఆమె పుస్తెలతాడును తెంచుకుపోయాడో గుర్తు తెలియని యువకుడు. వన్‌టౌన్ 23వ వార్డు ఆశిపాప వీధిలో నివాసముంటున్న కన్నం శ్రీదేవి(25) అనే మహిళ బుధవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఘోషాస్పత్రిలో చికిత్స పొందుతున్న తన సోదరి వద్దకు వెళ్లి తిరిగి వస్తోంది. గోడౌరి గోతులు వద్దకు వచ్చేసరికి మంకీ క్యాప్ పెట్టుకున్న సుమారు 25 సంవత్సరాల యువకుడు ఆమె వెంటపడుతూ వచ్చాడు. అమె ఇంటి సమీపాన చీకటిగా ఉన్న ప్రదేశంలో ఒక్కసారిగా దాడిచేశాడు. ఆమె ముఖంపై పిడి గుద్దులు గుద్ది మూడు తులాల బంగారు పుస్తెలతాడును తెంపుకుని పారిపోయాడు. ఆమె అరుపులకు చుట్టు పక్కల వాళ్లు వచ్చేలోగా మాయమయ్యాడు. స్థానికులు ఆమెను వెంటనే కేజీహెచ్‌కు తరలించారు. బాధితురాలి భర్త గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



బాధితురాలు శ్రీదేవి

చినవాల్తేరులో మిట్టమధ్యాహ్నం చోరీ

ఆశీల్‌మెట్ట: మిట్టమధ్యాహ్నం చినవాల్తేరులోని ఓ ఇంట్లో చోరీ జరిగింది. మూడు గ్రాముల బంగారం, 250 గ్రాముల వెండి, రూ.2500 నగదు అపహరణకు గురైంది. త్రీటౌన్ పోలీసుల కథనం ప్రకారం చినవాల్తేరుకు చెందిన సావిత్రి గురువారం మధ్యాహ్నం సుమారు 12.30 గంటలకు తమ స్నేహితుల గృహప్రవేశానికి కుటుంబ సభ్యులతో పెదవాల్తేరు వెళ్లింది. తిరిగి మధ్యాహ్నం 2.30 గంటలకు ఇంటికి వచ్చింది. ఇంటి తాళాలు పగులగొట్టి ఉండడంతో కంగారుపడి లోపలికి వెళ్లింది. బీరువా తెరిచి ఉండడంతో చోరీ జరిగినట్టు గుర్తించి త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బంగారం, వెండి ఆభరణాలు, నగదు అపహరణకు గురయ్యాయని ఫిర్యాదులో పేర్కొంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసుల అదుపులో ఫొటోల మార్ఫింగ్ నిందితుడు?

ఆశీల్‌మెట్ట: న్యాయశాస్త్ర విద్యార్థిని ఫొటోలను మార్ఫింగ్ చేసి అసభ్య చిత్రాన్ని సృష్టించి వాట్సాప్‌లలో పలువురికి పంపిన కేసులో ప్రధాన నిందితుడు జి.విజయ్‌బాబును హార్బర్ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది. ఎన్‌బీఎం లా కాలేజీలో ప్రథమ సంత్సరం చదువుతున్న విజయకుమార్ తోటి విద్యార్థిని ఫొటోలు మార్ఫింగ్ చేసి అందరికీ పంపించడంతో ఆ విద్యార్థిని కుటుంబసభ్యులతో కలసి ఈ నెల 11న ఎంవీపీ కాలనీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎంవీపీ కాలనీ పోలీసులు స్పందించలేదని ఆరోపిస్తూ నేరుగా డీసీపీ ఫకీరప్పకు ఫోన్ ద్వారా పోలీసుల తీరుపై ఫిర్యాదు చేశారు. ఈ కేసును మహిళా పోలీసులకు కేసు అప్పగించాలని కోరారు. వారికి మార్ఫింగ్ ఫొటోలు చూపిస్తానని చెప్పడంతో ఆయన కేసును హార్బర్ సీఐ బంగారుపాపకు బదలాయించారు. దీంతో బాధితురాలు ఆదివారం హార్బర్ స్టేషన్‌కు వెళ్లి సీఐ బంగారు పాపను కలిసి వివరించారు. మార్ఫింగ్ ఫొటోలు అందరికీ పంపకుండా ఉండాలంటే రూ.50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్టు తెలిపింది. కళాశాలలో కూడా చాలా మందికి ఫొటోలు పంపించాడని చెప్పింది.

లుక్ అవుట్ నోటీసు జారీకి రంగం

బాధితురాలు దీనిపై మానవ హక్కుల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేసింది. విజయ్ బాబు విదేశాలకు వెళ్లే అవకాశాలు ఉన్నాయని విశ్వసనీయ సమాచారం రావడంతో పాస్‌పోర్టు అధికారులను హార్బర్ పోలీసులు అప్రమత్తం చేశారు. విజయ్‌బాబుపై అధికారికంగా లుక్‌అవుట్ నోటీసులు జారీ చేయడానికి రంగం సిద్ధం చేసినట్టు తెలిసింది.

పోలీసులు నిందితుని అదుపులోకి విచారిస్తున్నట్టు సమాచారం. అసలు ఫొటోలు ఎక్కడ నుంచి వచ్చాయి?, ఎవరి సహాయంతో ఈ చర్యలకు పాల్పడ్డాడు?, ఎవరు ఎవరికి పంపించారు తదితర వివరాలపై ఆరా తీస్తున్నట్టు తెలిసింది.

'కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం అందించాలి'

నర్సీపట్నం: ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా రాష్ట్రంలోని అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సదుపాయం లభించేలా చర్యలు తీసుకోవాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.జి.నాథ్, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్‌ను కోరారు. గురువారం ఇక్కడ ప్రాంతీయ ఆస్పత్రికి వచ్చిన ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. అపోలో, కేర్ వంటి కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద వైద్యసేవలు అందించేందుకు నిరాకరిస్తున్నారని ఆయన చెప్పారు.

ఎన్నికలపై మహా సంకటం

... మొదటి పేజీ తరువాయి

భీమిలికి జీవీఎంసీకి మధ్య భౌగోళికంగా అనుసంధానం లేకుండా పోయింది. దీనివల్ల భవిష్యత్తులో పాలనాపరమైన ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం వుందని జీవీఎంసీ అధికారులు విశ్లేషిస్తున్నారు. పైగా బుధవారం జారీచేసిన ఉత్తర్వుల్లో ప్రభుత్వం కేవలం వార్డుల సంఖ్యను మాత్రమే నిర్ణయించింది తప్పితే తదుపరి చర్యలపై జీవీఎంసీ అధికారులకు ఎలాంటి సూచనలు లేదా ఆదేశాలుగానీ జారీ చేయలేదు. పైగా భీమిలి విలీనానికి వ్యతిరేకంగా కోర్టులో దాఖలైన కేసుల గురించి ఉత్తర్వుల్లో ఎక్కడా ప్రస్తావించలేదు. దీంతో తాము ఎలా ముందుకువెళ్లాలనే దానిపై జీవీఎంసీ అధికారులకు స్పష్టత లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో భీమిలి విలీనంపై కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతోపాటు కనెక్టివిటీ గురించి స్పష్టత కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని జీవీఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు భావిస్తున్నారు. భీమిలికి నగరానికి మధ్యన వున్న ఐదు గ్రామాలను విలీనం చేయాలని, అలాకాని పక్షంలో గంభీరం, ఆనందపురం, వేములవలస పంచాయతీలను కలిపే అంశాన్ని పరిశీలించాలని కోరాలని భావిస్తున్నట్టు జీవీఎంసీ అధికారి ఒకరు తెలిపారు.

దీనిపై స్పష్టత ఇస్తూనే వార్డుల పునర్విభజనకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా తగిన ఆదేశాలు ఇవ్వాలంటూ లేఖలో కోరనున్నట్టు సదరు అధికారి వివరించారు. వీటన్నింటిపైనా ప్రభుత్వం నుంచి స్పష్టత వస్తేనేగానీ ముందుకువెళ్లే అవకాశం లేదని వారు పేర్కొంటున్నారు.

సిటీ డైరీ

- ఉదయం 10 గంటలకు గ్రీన్‌పార్కులో ఇంధన పొదుపు, సంరక్షణ సదస్సు
- ఉదయం 10.30 గంటలకు ఏయూ కంప్యూటర్ సైన్స్ విభాగంలో స్మార్ట్ క్లాస్‌రూమ్‌లు ప్రారంభం
- ఉదయం 10.30 గంటలకు టౌన్‌కొత్తరోడ్‌లో సెల్ టవర్ నిర్మాణానికి వ్యతిరేకంగా మానవహారం
- ఉదయం 11 గంటలకు జిల్లా పరిషత్ సమావేశమందిరంలో ట్రాఫిక్ సమస్యపై సమావేశం
- సాయంత్రం 5.30 గంటలకు హవా మహల్‌లో ఫొటో ఎగ్జిబిషన్ ప్రారంభం
- సాయంత్రం 6.30 గంటలకు కళాభారతిలో వాల్మీకి మహర్షి పద్యనాటకం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. కుటుంబసభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లకు అనుకూలం. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. చర్చలు, ప్రయాణాలు లాభిస్తాయి.



మిథునరాశి: (మే21-జూన్21): బిల్లులు, చెక్కులు అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఈ విషయాల్లో కొత్త ఆలోచనలు అమలు చేసేందుకు తగిన సమయం. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.




సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): సినీ, రాజకీయ రంగాల వారు లక్ష్యాలు సాధిస్తారు. దీర్ఘకాలంగా వాయిదాపడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. అలజడి తగ్గి మనశ్శాంతి లభిస్తుంది. ఆధ్యాత్మిక దృక్పథం పెరుగుతుంది.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లు చేస్తారు. ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రక్షణ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రాజకీయ, బోధన, న్యాయ, రక్షణ రంగాల వారు ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల సహకారం లభిస్తుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలకు అనుకూలం. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): స్పెక్యులేషన్లు, పెట్టుబడులపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. శ్రీవారు, శ్రీమతి సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వృత్తిపరమైన సమావేశాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో భాగస్వామి సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల ఆరోగ్యం మెరుగుపడుతుంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. వైద్య, ఇంజనీరింగ్ విద్యార్థులకు శుభప్రదం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

–బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జంబ్లింగ్ వర్డ్స్

1. BONB ▸..................
2. YABB ▸..................
3. TOAC ▸..................
4. CHIR ▸..................
5. ICNH ▸..................

జంతర్‌మంతర్

1. ద్లయంని ▸..................
2. భఅయం ▸..................
3. దులుస్తు ▸..................
4. రోపక్షం ▸..................
5. యికిరా ▸..................

చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ
ముసుగులో లేను
జేబులో ఉన్నా కానీ జాబులో లేను
గీతలో ఉన్నా కానీ గీటులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

సమస్త తప్పిదాలకూ కారణం మనసు. దాన్ని సరిగ్గా ఉంచుకుంటే ఎప్పటికీ తప్పులు చేయవు.
- గౌతమ బుద్ధుడు

చిట్టీల్స్

'ఐక్యూ'లో ఐన్‌స్టీన్‌ను దాటేశాడు!



ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా రాహుల్ అనే కుర్రాడి ఐక్యూ (ఇంటెలిజెంట్ కోషంట్) గురించి గూగుల్‌ను ఎక్కువ శాతం అడుగుతున్నారట. బ్రిటన్‌లోని చానెల్ 4 టీవీలో 'చైల్డ్ జీనియస్' కార్యక్రమం ప్రారంభమైంది. తొలి రౌండ్‌లోనే గట్టోడు అనిపించుకున్న రాహుల్ ఓవర్‌నైట్ హీరో అయ్యాడు. ఈ బుడతడు భారత సంతతికి చెందినవాడు కావటం మరో విశేషం.

రాహుల్ కుటుంబం ఉత్తర లండన్‌లోని బార్నెట్ ప్రాంతంలో నివసిస్తోంది. రాహుల్ తండ్రి మనీష్ ఐటి కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. తల్లి కోమల్ ఫార్మసిస్ట్. రాహుల్ వయసు పన్నెండేళ్లు. బ్రిటన్‌లోని 4 చానల్‌లో ఓ వారం పాటు జరిగిన 'చైల్డ్ జీనియస్' కార్యక్రమంలో రాహుల్ పాల్గొంటున్నాడు. ఈ పోటీ కోసం సదరు కార్యక్రమ నిర్వాహకులు 8-12 ఏళ్లలోపు వయసున్న 20 మందిని ఎంపిక చేశారు. వారే పోటీలో పాల్గొంటారు. తొలి రౌండ్‌లోనే రాహుల్ కత్తిలాంటి కుర్రాడనిపించుకున్నాడు. స్పెల్లింగ్ టెస్ట్‌లో పూర్తి మార్కులు పొందాడు. జ్ఞాపకశక్తి పరీక్షలో 15 ప్రశ్నలకు గానూ 14 ప్రశ్నలకు సరైన సమాధానాలిచ్చాడు. అతని ఐక్యూ లెవల్‌ను 162గా నిర్ధారించారు. ఇది ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్ ఐక్యూ లెవల్ కంటే ఎక్కువ కావటంతో రాహుల్ మోస్ట్ పాపులరయ్యాడు. ఇక తదుపరి పరీక్షల తర్వాత ఈ వీకెండ్‌లో విజేతను ప్రకటిస్తారు.


4 చానల్ 'చైల్డ్ జీనియస్' కార్యక్రమానికి హాజరైన చిన్నారులు

లాటిన్ భాషపై ప్రేమ..

"మ్యాథ్స్, జీకే అంటే ఇష్టం. నా ఫేవరేట్ భాష లాటిన్. నాకు తెలిసి నేను మేధావి అనుకుంటా. ఏ విషయాన్నైనా సులువుగా గుర్తుంచుకుంటాను. ఎప్పుడూ అందరికంటే ది బెస్ట్ ఉండాలి.. అనుకునే మెంటాలిటీ నాది" అంటూ రాహుల్ చెప్పుకొచ్చాడు. ఏదైనా రివైజ్ చేసుకోలేకపోతే రాహుల్ బాధపడిపోతాడట. ఆటలాడుకునే ఆడుకునే ఎక్స్ బాక్స్ తన దగ్గర ఉంటే తెగ హ్యాపీగా ఫీలవుతాడట ఈ బాల మేధావి.

మా వాడే విజేత

రాహుల్ జ్ఞాపకశక్తి భేష్ అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. అన్నట్లు విశేషమేంటంటే రాహుల్ శిక్షణ తీసుకుంది స్వయాన తన తండ్రి దగ్గరే. మొత్తానికి రాహుల్ తలితండ్రులు మాత్రం ఈ పోటీలో తమ కొడుకు విజేతగా నిలుస్తాడని నమ్మకంగా చెబుతున్నారు. ఈ వారాంతంలో జరిగే ఫైనల్‌లో రాహుల్ విజేత కావాలని మనమూ కోరుకుందాం!


టంగ్ ట్విస్టర్స్

1. Who ever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan
5. A black bloke's back brake-block broke.


ఔనా!

ఎక్కువ ఐక్యూ (ఇంటెలిజెంట్) ఉన్న వాళ్లకు బ్రెయిన్ యాక్టివిటీ కూడా ఎక్కువే! ఆ కారణంగా వీళ్ల డిప్రెషన్‌కు గురైతే ఆ ప్రభావం మిగతా వాళ్లకంటే వీళ్లపై 3 రెట్లు ఎక్కువగా ఉంటుంది.


బొమ్మ గీయండి



రంగులు నింపండి




చుక్కలు కలపండి




నవ్వుల్ నవ్వుల్

టీచర్ : రోహిత్ కళ్లు మూసుకుని రాస్తున్నావేంటి?
రోహిత్ : పరీక్షల్లో చూసి రాయకూడదని మా అమ్మ చెప్పింది టీచర్.
టీచర్ : !!!

దారి కనుక్కోండి



జత పరచండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. NOBB 2. BABY 3. COAT 4. RICH 5. CHIN జంతర్‌మంతర్ : 1. నిర్దయం 2. అభయం 3. దుస్తులు 4. పరోక్షం 5. కిరాయి **చెప్పగలరా?** : విజేత

తిరుమల సమాచారం



వసతి గదులు: రూ.500: అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 16 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 16 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 16 వరకు ఉన్నాయి.
రూ.300 దర్శనం: ఆగస్టు 28 నుంచి నవంబర్ 30 వరకు ఉన్నాయి. (మధ్యలో సెప్టెంబర్ 2, 5, 19, 23, 27, 28, 29, 30, అక్టోబర్ 1, 7, 14 తేదీల్లో తప్ప)
రూ.50 దర్శనం: ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : డిసెంబర్ 18న ఉన్నాయి.
టీటీడీ కల్యాణ మండపం: ఆగస్టు నెలలో 19, 21, 22, 23, 24, 25, 26, 27, 28, 30, 31 ఖాళీ ఉంది.

-ఎంవీపీకాలనీ

సిటీ వెదర్ ఉష్ణోగ్రత

	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేర్	31.1	24.4
విమానాశ్రయం	32.2	26.0

శుక్రవారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ గురువారం ఉదయం 7.30 గంటలకు 85, ఎయిర్‌పోర్టులో 82, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 84, ఎయిర్‌పోర్టులో 79 శాతంగా నమోదైంది.



ఉల్లాసంగా..ఉత్సాహంగా

దివ్యాంగుల క్రికెట్ పోటీలు

ఉక్కు స్టేడియంలో ఘనంగా నార్త్ జోన్ క్రికెట్ టోర్నీ ప్రారంభం • మూడు రోజులపాటు పోటీలు • నాలుగు జిల్లాలకు చెందిన వందమంది క్రీడాకారులు హాజరు

పెంపొందుతున్న స్నేహ భావం



ఈ క్రీడల్లో పాల్గొనడం ద్వారా చాలా మంది స్నేహితులను కలుసుకునే అవకాశం దక్కింది. గత ఏడాది జరిగిన పోటీల్లో కలుసుకున్న మేమంతా మళ్లీ ఇప్పుడు కలుసుకున్నాం. గెలుపే లక్ష్యంగా పోటీల్లో పాల్గొంటున్నా. మమ్మల్ని చాలామంది తక్కువగా చూస్తున్నారు. అలా చూడవద్దని మా మనవి.

-ఎం.రాజు, విజయనగరం

ఉక్కు టౌన్‌షిప్, ఆగస్టు 17: ఏపీ నార్త్ జోన్ దివ్యాంగుల క్రికెట్ పోటీలు విశాఖ ఉక్కు స్టేడియంలో గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివ్యాంగుల క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో జరిగి ఈ పోటీల్లో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాల జట్లు పాల్గొన్నాయి. దివ్యాంగులు ఎంతో ఉల్లాసంగా..ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఒక చేతితో బౌలింగ్ చేయడంతో పాటు ఒక చేతితోనే బ్యాటింగ్ చేసి అందరినీ ఆశ్చర్యచకితుల్ని చేశారు. ఆద్యంతం దివ్యాంగులు అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి చూపరులను విశేషంగా ఆకట్టుకున్నారు. మూడు రోజులపాటు జరిగే ఈ పోటీల్లో నాలుగు జిల్లాలకు చెందిన సుమారు వంద మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ పోటీల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన వారిని సెంట్రల్ జోన్ క్రికెట్ పోటీలకు ఎంపిక చేస్తారు.

తొలుత ఈ పోటీలను ఉక్కు క్రీడా విభాగాధిపతి ఎంఎస్ కుమార్, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి కాటం ఎస్.చంద్రరావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ



బౌలింగ్ చేస్తున్న క్రీడాకారుడు

దివ్యాంగులమనే భావన లేకుండా క్రీడల్లో రాణించాలన్నారు. గెలుపే లక్ష్యంగా పోటీల్లో పాల్గొని... ఓటమి ఎదరైనా నిరుత్సాహపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దువ్వాడ సీఐ ఎన్.సాయి మాట్లాడుతూ దివ్యాంగులు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని, ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. మధుసూదన్ నాయక్, ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.అన్వేశ్, క్రీడా విభాగం అధికారులు శ్రీనివాసరావు, క్రాంతి కుమార్, స్టీల్‌ప్లాంట్ ఎస్ఐ ఎస్.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఇలాగే పరుగులు తీద్దాం..



బ్యాటింగ్ చేస్తున్న కోదండరావు

తొలిరోజు ఫలితాలు..

విశాఖపట్నం, విజయనగరం జట్లు తలపడగా... టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన విజయనగరం జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 14.1 ఓవర్లకు 76 పరుగులు చేసి ఆలౌట్ అయింది. తరువాత బ్యాటింగ్‌కు దిగిన విశాఖ జట్టు 9.3 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 77 పరుగులు చేసి విజయం సాధించింది. మరో మ్యాచ్‌లో శ్రీకాకుళం, తూర్పుగోదావరి జట్లు తలపడగా... తొలుత బ్యాటింగ్‌కు దిగిన శ్రీకాకుళం జట్టు 13.1 ఓవర్లలో 89 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన తూర్పుగోదావరి జట్టు 10.2 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసి విజయం సాధించింది.

ఓటమి ఎదురైనా నిరుత్సాహ పడొద్దు..

తొలుత ఈ పోటీలను ఉక్కు క్రీడా విభాగాధిపతి ఎంఎస్ కుమార్, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి కాటం ఎస్.చంద్రరావు ముఖ్య అతిథులుగా హాజరై



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉక్కు క్రీడా విభాగాధిపతి ఎం.ఎస్.కుమార్

ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దివ్యాంగులమనే భావన లేకుండా క్రీడల్లో రాణించాలన్నారు. గెలుపే లక్ష్యంగా పోటీల్లో పాల్గొని... ఓటమి ఎదురైనా నిరుత్సాహపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దువ్వాడ సీఐ ఎన్.సాయి మాట్లాడుతూ దివ్యాంగులు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని, ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మధుసూధన్ నాయక్, ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.అన్వేశ్, క్రీడా విభాగం అధికారులు శ్రీనివాసరావు, క్రాంతికుమార్, స్టీల్ ప్లాంట్ ఎస్ఐ ఎస్.రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యాలు బాగున్నాయి



ఇక్కడ అన్ని సౌకర్యాలు బాగున్నాయి. ముఖ్యంగా మైదానం చాలా బాగుంది. క్రికెట్ ఆడేందుకు ఎంతో అనువుగా వుంది. ఈ పోటీల్లో ఎలాగైన విజయం సాధించి జాతీయ స్థాయి పోటీల్లో ఆడాలన్నదే నా లక్ష్యం. ఈ పోటీల్లో పాల్గొనేందుకు శిక్షణ కూడా తీసుకున్నా.

-కోదండరావు, శ్రీకాకుళం

విజయమే లక్ష్యంగా..



విజయమే లక్ష్యంగా ఈ పోటీల్లో తలపడుతున్నాను. సమాజంలో మేమంటే ఓ చిన్న చూపు ఉంది. అలా కాకుండా బాగా ఆడి అందరితో పాటు మేమూ సమానమని చూపాలన్నదే నా లక్ష్యం. అందుకే ఎంతో కష్టపడి ఆడుతున్నా.

-బి.రాజు, తూర్పుగోదావరి

పోటీలో పాల్గొనడం అదృష్టం



ఇటువంటి పోటీల్లో పాల్గొన్నాలన్నదే నా జీవిత లక్ష్యం. అయితే ఈ పోటీల్లో ఎలాగైనా పాల్గొనాలని చాలా కష్టపడ్డాను. బాగా ఆడాను. నార్త్ జోన్ పోటీల్లో పాల్గొనే అవకాశం లభించింది. సెంట్రల్ జోన్ పోటీల్లో పాల్గొనాలన్నదే నా ముందున్న ధ్యేయం.

-నీలం నాగేశ్వరరావు, విశాఖపట్నం

చవితి ఉత్సవాలకు పలుచోట్ల పందిరి రాట



ఎంవీపీలో పందిరిరాట వేస్తున్న స్థానికులు

ఎంవీపీ కాలనీ/ఆరిలోవ/విశాలాక్షినగర్: వినాయక చవితి ఉత్సవాలకు తూర్పు నియోజకవర్గం సన్నద్ధమవుతోంది. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వాహక కమిటీలు గురువారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పందిరిరాట మహోత్సవం నిర్వ

నవరాత్రులకు భారీ ఏర్పాట్లు

హించాయి. ఎంవీపీ కాలనీలోని టీటీడీ సర్కిల్‌లో శ్రీగణేష్ ఉత్సవ కమిటీ గురువారం పందిరి రాట వేసింది. ఈకార్యక్రమంలో పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు. అలాగే హనుమంతవాక జంక్షన్ సమీపంలోని విజయదుర్గ కాలనీలోగల విజయదుర్గాదేవి ఆలయం వద్ద పందిరిరాట వేశారు. అర్చకుడు


విశాలాక్షినగర్ కార్యక్రమంలో స్థానికులు


విజయదుర్గ కాలనీ వద్ద కార్యక్రమం


సంపత్‌శర్మ ఆధ్వర్యంలో స్థానిక యువత ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈనెల 25వ తేదీ నుంచి తొమ్మిది రోజులపాటు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విశాలాక్షినగర్ రామాలయం వీధిలో పందిరిరాట మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో నిర్వాహక ప్రతినిధులు వై.శ్రీనివాసరెడ్డి, గోవిందరాజు, ముఖేష్, మద్దిరెడ్డి, రాజు పాల్గొన్నారు.

● రోడ్లపై పశువుల సంచారంతో ఇబ్బందులు

ఎంవీపీ కాలనీ సెక్టార్-11లో అన్ని రోడ్లలోను పశువుల సంచారం చాలా ఎక్కువగా ఉంది. గేదెలు, ఆవులు ఉదయం నుంచి రాత్రి వరకు రోడ్లమీదే సంచరిస్తున్నాయి. వీధుల్లోని చెత్త, వ్యర్థాలు తింటూ తిరుగుతున్నాయి. డస్ట్‌బిన్‌ల వద్ద ఇవి గుంపులుగా పడుకుంటున్నాయి. వీటినుంచి వచ్చే మలమూత్రాలతో వీధి రోడ్లు అపరిశుభ్రంగా తయారవుతున్నాయి. స్థానికులు తమ ఇళ్ల ముందు పెంచుకున్న మొక్కలు తినేస్తున్నాయి. లక్షల రూపాయలు ఖర్చు చేసి జీవీఎంసీ వారు రోడ్డు డివైడర్‌లో వేసిన గ్రీనరీని, మొక్కలదీ ఇదే పరిస్థితి. రోడ్లమీద తిరిగే పశువులను నియంత్రించాలని జీవీఎంసీ అధికారులకు విజ్ఞప్తి చేశాం. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- టి.ఆదినారాయణ, ఎంవీపీ కాలనీ

● మురుగునీటితో ఇబ్బందులు



జీవీఎంసీ 39వ వార్డు పరిధి మాధవధార దరి వంశీనగర్‌లో రైవాడ వాటర్ ట్యాంక్ ఎదురుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ మేన్ హోల్ నుంచి మురుగు వెలికి వచ్చేస్తున్నది. ఇది కొద్దిదూరం రోడ్డు మీదుగా ప్రవహిస్తూ డ్రైనేజీలో కలుస్తున్నది. యూజీడీ లైన్ నుంచి మురుగు దిగువకు పోయేందుకు వీలులేకుండా అది జామ్ అయ్యింది. నెల రోజులుగా ఇదే పరిస్థితి.ఈ మురుగు వల్ల ఈ ప్రాంతం అంతా దుర్వాసనతో నిండి ఉంటుంది. దోమలు విపరీతంగా వృద్ధి చెంది స్థానికులను బాధిస్తున్నాయి. అండర్ గ్రౌండ్‌డ్రైనేజీ సిస్టమ్ మేన్ హోల్ నుంచి మురుగు వెలికి వస్తున్న విషయమై జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశాం. సంబంధిత అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- ప్రసాద్, వంశీనగర్

మట్టి గణపతుల వినియోగించాలి

కాలుష్య నియంత్రణ మండలి ప్రచారం

మద్దిలపాలెం: కాలుష్యపరిరక్షణలో భాగంగా మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలకు పూజలు నిర్వహించాలని కాలుష్య నియంత్రణమండలి వినూత్న ప్రదర్శనల ద్వారా అవగాహన కార్యక్రమం చేపట్టింది. కెమికల్ రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల కలిగే నష్టాలను వివరిస్తు ప్రదర్శనలు నిర్వహించింది. మద్దిలపాలెం ఆర్టీసీ బస్టాండ్‌లో గురువారం విభూతి బ్రదర్స్ బృందం పర్యావరణంపై అవగాహన కలిగించే ప్రదర్శనలిచ్చారు. కెమికల్ పూతతో తయారు చేసిన విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేస్తే ఎలాంటి సమస్యలు వస్తాయో ప్రదర్శనల ద్వారా వివరించారు. కాలుష్యాన్ని నివారించే మార్గాలను తెలిపారు. ఈ సందర్భంగా బృందం నాయకుడు శివశంకర్ మాట్లాడుతూ పది రోజుల పాటు తమ ప్రదర్శనల ద్వారా పర్యావరణంపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ ఏడాది కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ అధికారి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతి



ప్రచారం నిర్వహిస్తున్న బృందం సభ్యులు

మలు తయారు చేసి విక్రయాలకు పెట్టానున్నారని చెప్పారు. నగర ప్రజలు మట్టి వినాయకునికి పూజలు చేసి పర్యావరణాన్ని రక్షించాలని కోరారు.

లలితాపీఠంలో కవితా గోష్ఠి

విశాఖపట్నం : విశాఖసాహితి ఆధ్వర్యంలో లలితాపీఠంలో గురువారం సాయంత్రం దేశభక్తి అంశంపై కవితాగోష్ఠి నిర్వహించారు. ఈ కవితా గోష్ఠిలో భాగవతుల కృష్ణారావు, జీకే సుబ్రహ్మణ్యం, భాగవతుల సత్యనారాయణమూర్తి, లలితా వాశిష్ట, పెద్దింటి శ్రావ్యలు కవితాగానం చేశారు. అలాగే కల్యాణ భారతి దేశభక్తిపై గానం చేశారు. ఈ కార్యక్రమంలో మంగు శివరామప్రసాద్, గండికోట విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుడిని పూజిద్దాం


విగ్రహాలు అందిస్తున్న కృష్ణారెడ్డి

పెదవాల్తేరు: ప్రతిఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని స్వాతి ప్రమోటర్స్ చైర్మన్ మేడపాటి కృష్ణారెడ్డి కోరారు. 'కాలుష్యాన్ని తరిమికొడదాం' అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈస్ట్ పాయింట్ కాలనీలోని షిర్డిసాయి ధ్యాన మందిరంలో గురువారం భక్తులకు గణేశుని మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటుప్రధాని నరేంద్రమోదీ, ఇటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రగతి లక్ష్యంగా విశాఖ స్మార్ట్ సిటీ పర్యావరణ రహితంగా మారి అదర్శవంతం కావాలన్నారు. వినాయక విగ్రహాలతో పాటు వ్రత పుస్తకాలను అందజేశారు. నగరంలో 35వేల మట్టి విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించి కాలుష్యాన్ని తరిమి కొట్టాలన్నారు. కార్యక్రమంలోఎం.ఎస్.ఎన్. రాజు, మళ్ల అప్పలరాజు,సూర్యారావు,వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఆరిలోవలో...

ఆరిలోవ : సంజయగాంధీ కాలనీలో వెలసిన షిర్డిసాయి సంస్థాన్ దేవాలయంలో స్వాతి ప్రమోటర్స్ ప్రతినిధులు గురువారం 300 మట్టి గణపతిప్రతిమలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. పర్యావరణం పరిరక్షించడంలో భాగంగా ఈ మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నటు తెలిపారు.



శ్రావణ శుక్రవారం పూజలకు ఏర్పాట్లు

విశాఖపట్నం: విశాఖ పాతనగరంలోని వివిధ ఆలయాల్లో శ్రావణ మాస చివరి శుక్రవారం పూజలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. వన్ టౌన్‌లోని కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం, కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవస్థానం, దుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానం, పోర్టు వేంకటేశ్వర స్వామివారి దేవస్థానాల్లో నాలుగో శుక్రవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

శ్రావణలక్ష్మి ప్రత్యేక పూజలు...

కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాస చివరి శుక్రవారం పురస్కరించుకుని శ్రావణలక్ష్మి ప్రత్యేక కుంకుమపూజలు ఉచితంగా నిర్వహించనున్నారు. ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు పూజలు జరుగుతాయన్నారు. ఆలయ మండపంలో లక్ష్మీహోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు.

బెదిరింపు కేసులో కానిస్టేబుల్ విచారణ

విశాఖపట్నం : నగరంలోని ఐదో పట్టణ పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న టి.రవి నుంచి తనకు రక్షణ కల్పించాలని కోరుతూ నగర పోలీసు కమిషనర్ యోగానంద్‌కు తాటిచెట్లపాలేనికి చెందిన అప్పలనాయుడు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ కేసును విచారణ చేపట్టాలని సీపీ కార్యాలయం నుంచి నాలుగో పట్టణ పోలీసుస్టేషన్‌కు ఆదేశాలు అందాయి. వివరాలు ఇలా ఉన్నాయి. తాటిచెట్లపాలేనికి చెందిన అప్పలనాయుడుకి జ్యోతి అనే యువతితో కొద్దికాలం క్రితం వివాహమైంది. ఆమెకు సోదరుడైన కానిస్టేబుల్ శంకర్, వారి తల్లిదండ్రులు వివాహం చేయించారు. అయితే జ్యోతి మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుం దని, ఆ విషయాన్ని అడిగితే శంకర్ తనను చంపుతానంటూ బెదిరిస్తున్నాడని సీపీకి ఇచ్చిన ఫిర్యాదులో అప్పలనాయుడు పేర్కొన్నాడు. సీపీ ఆదేశాల మేరకు సీఐ సత్యనారాయణ గురువారం కానిస్టేబుల్ శంకర్, ఇరువురు కుటుంబ సభ్యులకు విచారించారు. ఇరు కుటుంబాలు మాట్లాడుకొని వస్తామని తెలిపినట్లు సీఐ చెప్పారు. అప్పలనాయుడుకు పూర్తి స్థాయిలో రక్షణ కల్పిస్తామన్ని సీఐ తెలిపారు.

హోల్‌సేల్ మార్కెట్‌లో తగ్గిన క్యాప్సికం ధర

పది కిలోలు రూ. 350

దిగుమతుల ప్రభావం అంటున్న వర్తకులు

విశాఖపట్నం: కాన్వెంట్ జంక్షన్ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌లో గురువారం క్యాప్సికం ధర గణనీయంగా తగ్గింది. పదికిలోల ధర రూ.350 దాటలేదు. ధర తగ్గినప్పటికీ సాయంత్రానికి రెండు టన్నుల సరకు ఆవరణలో నిల్వ ఉంది. వాస్తవానికి నిత్యం మూడు టన్నుల సరుకు అవసరం అవుతుంది. అందుకు భిన్నంగా అయిదు టన్నుల సరకు హైదరాబాద్ నుంచి ఇక్కడి మార్కెట్‌కు దిగుమతి అయింది. ఇతర సరకులు యథావిధిగా దిగుమతి కావడంతో వేలం పాటల


మార్కెట్‌లో పుష్కలంగా చేరిన క్యాప్సికం

మధ్య పోటీ లేదు. దీంతో విక్రయ ధర తగ్గింది. అంతకు ముందు ఇదే సరకు రూ.500 పలికింది. ఈప్రభావం పరోక్షంగా ఇతర మార్కెట్లపై పడింది.



● ద్వారకా కాంప్లెక్సు గేట్ల వద్ద ట్రాఫిక్ జామ్

ఆర్టీసీ ద్వారకా బస్‌స్టేషన్ ఇన్‌గేట్, అవుట్ గేట్‌ల వద్ద ఎప్పటికప్పుడు ట్రాఫిక్ జామ్ అవుతోంది. నిత్యం ఆర్టీసీ బస్సుల రాకపోకలతో రెండు గేట్లు రద్దీగా ఉంటున్నాయి. ఇలాంటి సమయం గొలుసుకట్టుగా ఆటోలు గేట్ల ముందు నిలిపిఉంచడంతో ట్రాఫిక్ జామ్ అవుతోంది. ప్రయాణికులు వచ్చి ఆటోలో కూర్చొనే వరకు ఆటోలు తీయరు. అప్పటి వరకు కాంప్లెక్సులోనికి బస్సులు వెళ్లేందుకు, కాంప్లెక్సు నుంచి బస్సులు బటయకు వచ్చేందుకు వీలు కాని పరిస్థితి. ఈలోగా బస్సులన్నీ వరుసగానిలిచి పోయి ట్రాఫిక్ జామ్ అవుతోంది. రెండు గేట్ల ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బందికాని, ట్రాఫిక్ పోలీసులుకాని ట్రాఫిక్‌ను నియంత్రిస్తేతప్ప సమస్య పరిష్కారం కాదు. ఆర్టీసీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

హెచ్ మోహనరావు, డాబాగార్డెన్స్

నేడు 29వ వార్డులో ప్రజా దర్బార్

జ్ఞానాపురం: జీవీఎంసీ 29వ వార్డుకు చెందిన మనోరమ థియేటర్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహ ఆవరణలో ఈనెల 18న ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్టు టీడీపీ నాయకుడు బర్రి కోదండం తెలిపారు. శుక్రవారం ఉదయం 9గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రజలంతా తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై వినతులను అందజేసుకోవచ్చని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వార్డులోని ప్రజలందరూ పాల్గొనాలని కోదండం కోరారు.



సభ్యత్వ కార్డులు అందజేస్తున్న టీడీపీ నాయకులు

టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ

జ్ఞానాపురం: జీవీఎంసీకి చెందిన 29వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం నుంచి టీడీపీ సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ కార్యక్రమానికి టీడీపీ నేతలు శ్రీకారం చుట్టారు. ఈవార్డుకు 13 బూతు లున్నాయి. ఇక్కడ చాలా మందికి సభ్యత్వ కార్డులు లేవు. ఇది గ్రహించిన ఈ వార్డు నేతలు పుక్కళ్ల అప్పన్న, ఎన్.నాగేశ్వరరావు, రాజ్యలక్ష్మి తదితరులు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ఆదేశాల మేరకు గురువారం సభ్యత్వ కార్డులు అందజేశారు. గురువారం వార్డుకు చెందిన 43వ నంబరు బూతు ప్రతినిధులకు కార్డులను అందజేశారు. మిగిలిన వారికి కూడా అందజేస్తామని పేర్కొన్నారు.

ఎరుకుమాంబ ఆలయంలో అన్నదానం

విశాఖపట్నం: దొండపర్తిలోని ఎరుకుమాంబ ఆలయంలో గురువారం మధ్యాహ్నం అన్నదానం చేశారు. కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్తలు ముక్కి రామకృష్ణ, వెంకటసత్యనారాయణ, సిబ్బంది మురళీ, శ్రీనివాస్ పర్యవేక్షించారు. రెండోందల మందికి అన్నదానం చేశారు. ఆలయంలో ప్రతి గురువారం అన్నదానం నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

ధర తగ్గిన క్యాప్సికం

పది కిలోలు రూ. 350

దిగుమతుల ప్రభావం అంటున్న వర్తకులు

జ్ఞానాపురం: కాన్వెంట్ జంక్షన్ హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌లో గురువారం విక్రయించిన క్యాప్సికం ధర తగ్గింది. పదికిలోల ధర రూ.350దాటలేదు. ధర తగ్గినా సాయంత్రానికి రెండు టన్నుల సరకు ఆవరణలో నిల్వ ఉంది. వాస్తవానికి నిత్యం మూడు టన్నుల సరుకు అవసరం అవుతుంది. అందుకు భిన్నం గా అయిదు టన్నుల సరకు హైదరాబాద్ నుంచి ఇక్కడి మార్కెట్‌కు దిగుమతి అయింది. ఇతర సరకులు యదావిధిగా దిగుమతి కావడంతో వేలం పాటల మధ్య పొటీ లేదు. దీంతో విక్రయ ధర తగ్గింది. అంతకు ముందు ఇదే సరకు రూ.500 పలికింది.



మార్కెట్‌లో పుష్కలంగా చేరిన క్యాప్సికం

ఈప్రభావం ఇతర మార్కెట్లపై పడింది.

శ్రావణ శుక్రవారం పూజలకు ఏర్పాట్లు

ముస్తాబైన ఆలయాలు

వన్‌టౌన్: విశాఖ పాతనగరంలోని వివిధ ఆలయాల్లో శ్రావణమాస చివరి శుక్రవారం పూజలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. వన్‌టౌన్‌లోని కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం, కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవస్థానం, దుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానం, పోర్టు వేంకటేశ్వర స్వామివారి దేవస్థానాల్లో నాలుగో శుక్రవారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.

శ్రావణలక్ష్మి ప్రత్యేక పూజలు...

కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాస చివరి శుక్రవారం పురస్కరించుకుని శ్రావణలక్ష్మి ప్రత్యేక కుంకుమపూజలు ఉచితంగా నిర్వహించనున్నట్టు ఈవో ఎస్.జ్యోతి మాధవి తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు పూజలు జరుగుతాయన్నారు. ఆలయ మండపంలో లక్ష్మీహోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు.

కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో...

శ్రావణ చివరి శుక్రవారం సందర్భంగా కన్యకాపరమేశ్వరీ అమ్మవారు వి శేష అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉదయం అమ్మవారికి విశేష అర్చనలు, అభిషేకాలు నిర్వహించనున్నారు. ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ప్రత్యేక కుంకుమ పూజలు జరగనున్నాయి. 200 మంది మహిళలతో శ్రీచక్ర సహిత కుంకుమపూజలు, లలితా సహస్రనామ పారయణం, అష్టలక్ష్మి అష్టకం, మహిళలతో సామూహిక పారాయణం జరుగుతాయని ఆలయ కమిటీ తెలిపింది.



కనక మహాలక్ష్మి అమ్మవారు

దుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానంలో...

పూర్ణామార్కెట్ వద్ద ఉన్న శ్రీదుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాస చివరి శుక్రవారం పూజలు ఉదయం ప్రారంభకానున్నాయి. తెల్లవారుజామునుంచే అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించనున్నట్టు ఆలయ వర్గాలు తెలిపాయి. అలాగే ఆలయంలో ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించనున్నట్టు ఈవో భానురాజా తెలిపారు.

రాజకీయంగా ఎదుర్కొనలేకే వైసీపీ విమర్శలు

టీడీపీ నేత బుచ్చా రాముురెడ్డి

పూర్ణామార్కెట్: రాజకీయంగా తమను ఎదుర్కొనలేకే వైసీపీ చౌకబారు రాజకీయాలు చేస్తోందని టీడీపీ 26వ వార్డు అధ్యక్షుడు బుచ్చా రాముురెడ్డి విమర్శించారు. వార్డు కార్యాలయంలో గురువారం టీడీపీ వార్డు కమిటీ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌కు ప్రజల్లో వస్తున్న విశేష ఆదరణను చూసి తట్టుకోలేక వైసీపీ నేతలు ఆయనపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో 40 లక్షలు ఉన్న అశీలు ఈ ఏడాది అత్యదికంగా 96.6 లక్షలకు పాడినట్టు చెప్పారు. జీవీఎంసీకి వేలంపాటకు సంబంధించి మిగిలిన సొమ్ము చెల్లించడానికి సమయం ఉన్నప్పటికీ వైసీపీ నాయకులు తమపై బురదజల్లే ప్రయ త్నం చేస్తున్నారన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని ఈ విషయాలతో ఏమాత్రం సంబంధం లేని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌పై విమర్శలు చేస్తే ప్రజలే బుద్ధి చెపుతారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిన్న రెహమాన్, పిల్లి రమణ, బుచ్చా అప్పలనాయుడు, మున్నం బాలాజీ, సూరి అప్పారావు, నాయిన రాజారెడ్డి, నాగభూషణరావు, చిన్నారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాముురెడ్డి, చిన్న రెహమాన్



పరిసరాలు శుభ్రం చేస్తున్నరైల్వే సిబ్బంది

రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛ సంవాద్

విశాఖపట్నం: తూర్పుకోస్తా రైల్వే వాల్తేరు డివిజన్ నిర్వహిస్తున్న స్వచ్ఛతా పక్వాడా పక్షోత్సవాల్లో భాగంగా గురువారం రైల్వే స్టేషన్‌లో పరిశుభ్రతపై అవగాహన (స్వచ్ఛ సంవాద్) కార్యక్రమం నిర్వహించారు. నేరుగా ప్రయాణికులకు వద్దకు వెళ్లి పారిశుధ్య నిర్వహణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వాల్తేరు డివిజన్ డీసీఎం కో ఆర్డినేషన్ జి.సునీల్‌కుమార్, స్టేషన్ డైరెక్టర్ దివాకర్ పండా, కమర్షియల్ మేనేజర్ రామకృష్ణ, ప్రభాకర్‌తోపాటు సంత్ నిరంకారి మిషన్ సేవాదళ్ సభ్యులు, జ్ఞానాపురం ప్రవేశ ద్వారం వద్ద ఆటోడ్రైవర్ల యూనియన్ సభ్యులు పాల్గొని రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్‌లు శుభ్రం చేశారు. స్టేషన్ పరిసరాల్లో చెత్తను ఎత్తివేయడంతోపాటు పిచ్చిమొక్కలను తొలగించారు. స్వచ్ఛ సంవాద్ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత నిర్వహణ అనే అంశంపై పాఠశాలలో విద్యార్థులకు పెయింటింగ్, పోస్టర్ పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజేతలతోపాటు ప్రాతినిధ్యం వహించిన చిన్నారులందరికి ధ్రువ పత్రాలు అందజేశారు.



సినీ గీతాలు ఆలపిస్తున్న కళాకారులు

అలరించిన సినీ సంగీత విభావరి

డాబాగార్డెన్స్: రాగమాలిక సాంస్కృతిక, సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రేమ సమాజం ఆడిటోరియంలో గురువారం సాయంత్రం 97వ సినీ సంగీత విభావరి ఆధ్యంతం ప్రేక్షకులను అలరించింది. కార్యక్రమాన్ని సంస్థ అధ్యక్షులు చౌదరి అప్పారావు జ్యోతిప్రజల్వన చేసి ప్రారంభించారు. నీవేనా...నను పిలిచినది తదితర హుషారైన పాటలను కేవీ సత్యనారాయణ, చింతపల్లి సత్యనారాయణ, ఈశ్వరిప్రసాద్, ఇందిరాసాహిణి తదితర గాయనీగాయకులు ఆలపించి మైమరపించారు. కార్యక్రమంలో సన్ మూర్తి, బాదంగిర్ సాయి, సన్యాసిరాజు, సంగీత అభిమానులు పాల్గొన్నారు.

సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మొల్లి రమణబాబు



జగదాంబ సెంటర్: సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మొల్లి రమణబాబు నియమితులయ్యారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వుల్లిపాయల శంకరయ్య గురువారం నియామక పత్రాలు అందించారు. సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌చార్జిగా కూడా రమణబాబును నియమించినట్టు పేర్కొన్నారు. తనకు ఇంతటి బాధ్యతలు అప్పచెప్పిన సంఘ నాయకులకు మొల్లి రమణ కృతజ్ఞతలు తెలిపారు. బీసీల ఐక్యతకు, సంక్షేమానికి, సమస్యలు పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని రమణబాబు పేర్కొన్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

• రోడ్డుపైకి మురుగు నీరు

జీవీఎంసీ 39వ వార్డు పరిధి మాధవధార దరి వంశీనగర్‌లో రైవాడ వాటర్ ట్యాంక్ ఎదురుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ మ్యాన్‌హోల్ నుంచి మురుగు వెలికి వస్తున్నది. ఇది కొద్ది దూరం రోడ్డుమీదుగా ప్రవహిస్తూ కాలువలో కలుస్తున్నది. యూజీడీ లైన్ నుంచి మురుగు దిగువకు పోయేందుకు వీలు లేకుండా నిలిచిపోతున్నది. నెల రోజులుగా ఇదే పరిస్థితి. ఈ మురుగు వల్ల ఈ ప్రాంతం అంతా దుర్వాసనతో నిండి పోతున్నది. దోమలు విపరీతంగా వృద్ధి చెంది ఇబ్బందులకు గురవుతున్నాం. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ మ్యాన్‌హోల్ నుంచి మురుగు వెలికి వస్తున్న విషయమై జీవీఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశాం. సంబంధిత అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- ప్రసాద్, వంశీనగర్

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

అర్హులందరికీ ఇళ్లు

• ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు



సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

తాటిచెట్లపాలెం : అర్హులైన అందరికీ ఇళ్లు మంజూరయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు అన్నారు. కైలాసపురంలోని సంజీవయ్య కాలనీ కల్యాణమండపంలో గురువారం ఇళ్ల మంజూరుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని అన్నారు. నోట్ల రద్దుతో రూ.175 వేల కోట్ల నల్లదనాన్ని కేంద్రం వెలుగులోకి తెచ్చిందని, 2020 సంవత్సరానికి ప్రతి ఒక్కరికి సొంత గృహం ఉండేటట్టుగా చేయడమే బీజేపీ ధ్యేయమన్నారు. ఉత్తర నియోజకవర్గంలో వేలాది మంది ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీరందరికీ అర్హత ప్రమాణాల మేరకు దశల వారీగా గృహాలు కేటాయింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో యూసీడీ పీడీ శ్రీనివాస్, బీజేపీ ఉత్తరనియెజకవర్గం కన్వీనర్ డాక్టర్ సోమయాజులు, బీజేపీ 32, 33, 34, 35 వార్డుల అధ్యక్షులు మోకిన సత్తిబాబు, కొబ్బిశెట్టి శంకరావు, వాసుపల్లి రాజు, రాఘవమ్మ, నేతలు సింగపల్లి అమ్మోరు, ఈతలపాక విజయలక్ష్మి, కొప్పుల బద్రి, ఎన్.బాలకృష్ణ, జామి శ్రీనివాసరావు, గార ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


పందిరిరాట వేస్తున్న స్థానికులు

వినాయకచవితి పందిరిరాట

సీతంపేట : స్థానిక దుర్గాగణపతి ఆలయంలో నిర్వహించే వినాయకచవితి ఉత్సవాలకు సంబంధించిన ఉత్సవరాటను గురువారం ఆలయం బయట పూజచేసి వేశారు. ఆలయ ఈవో పైలా శేఖర్‌బాబు మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి నవరాత్రులు పూజలు నిర్వహిస్తామన్నారు. ఇందుకు స్థానికులు, భక్తుల సహకారం అవసరం అన్నారు. సెప్టెంబర్ 3న ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇమంది రమణ, రమాదాస్, పి.జగన్నాథరావు, గ్రంది గణేష్, వెంకటరావు, కమల్ కుమార్, సిత్తుల రమ, అరుణ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు


కంచరపాలెం : శంకుస్థాపన చేస్తున్న టీడీపీ, బీజేపీ నేతలు

కంచరపాలెం : జీవీఎంసీ 36వ వార్డు పరిధి రైతు బజార్ పక్కన గల శ్రీనగర్‌లో సీసీ రోడ్డు పనులకు టీడీపీ, బీజేపీ వార్డు నాయకులు గురువారం శంకుస్థాపన చేశారు. జీవీఎంసీ ఏఈ సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీనగర్‌లో హైవే నుంచి కింద రోడ్డు వరకు రూ.4.5 లక్షల నిధులతో సీసీ రోడ్డు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వి.కన్నారావు యాదవ్, బింగి రాజురెడ్డి, రంగుముద్ర రాంబాబు, యలమంచలి కనకేశ్, నమ్మి ఆనంద్, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మర్రిపాలెంలో..

మర్రిపాలెం : నగర పరిధి 41వ వార్డు మర్రిపాలెం జ్యోతినగర్‌లోని గౌతమీ గార్డెన్స్‌లో రూ.13.65 లక్షల తో సీసీ రోడ్ల నిర్మాణానికి శుక్రవారం టీడీపీ, బీజేపీ స్థానిక నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 41వ వార్డు టీడీపీ అధ్యక్షుడు పెంటకోట అజయ్, 40, 41 వార్డుల బీజేపీ అధ్యక్షులు కాళ్ల ఆదిబాబు, ఆళ్ల రమేష్, కార్యదర్శులు సదరం రామారావు, ఎం.కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

సీతంపేటలో..

సీతంపేట : జీవీఎంసీ 14వ వార్డు ఇందిరా ప్రియదర్శిని కాలనీ నుంచి సీతమ్మధార బాలయేసు చర్చి వెళ్లే రహదారి నిర్మాణ పనులను గురువారం బీజేపీ నగర ఉపాధ్యక్షురాలు శ్యామలదీపిక, జీవీఎంసీ డీఈ పద్మావతి శంకుస్థాపన చేశారు. సుమారు రూ.18 లక్షలతో 230 మీటర్లు పొడవు, 11 నుంచి 12 మీటర్లు వెడల్పున హాట్‌మిక్సర్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్టు జీవీఎంసీ ఏఈ రాఘవులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ, బీజేపీ నాయకులు, జీవీఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాము తదితరులు పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న శ్యామలదీపిక, డీఈ పద్మావతి

ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రంలో సేవల మెరుగుకు చర్యలు

• కేంద్రం కో-ఆర్డినేటర్ రాజేశ్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


ఆరోగ్య కేంద్రం కో-ఆర్డినేటర్ రాకేష్‌తో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

అక్కయ్యపాలెం : నగర పరిధి 12వ వార్డులోని ఎన్జీజీవోస్ కాలనీలోని ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాన్ని ఆ వార్డు బీజేపీ అధ్యక్షుడు దేముడు, 32వ వార్డు అధ్యక్షుడు మోకిని సత్తిబాబు, ఇతర నాయకులు గురువారం సందర్శించి పరిశీలించారు. రోగులకు వైద్య సేవలు అందిస్తున్న తీరును అడిగి తెలుసుకొన్నారు. ఈ నెల 12న 'ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రం.. సేవలు అంతంత మాత్రం' శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైన నేపథ్యంలో ఈ ఆస్పత్రిని సందర్శించి పరిస్థితిని తెలుసుకోవాలని ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు ఆదేశించారని బీజేపీ నేతలు తెలిపారు.

ముఖ్యమంత్రి ఆరోగ్యం కేంద్రం కో-ఆర్డినేటర్ రాకేష్ మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం ఎనిమిది నుంచి పన్నెండున్నర గంటల వరకు, సాయంత్రం నాలుగు నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు వైద్యుడితో పాటు సిబ్బంది రోగులకు వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. అలాగే ఇరవై ఎనిమిది రకాల వైద్య పరీక్షలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయన్నారు. రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు చేపట్టనున్నట్టు వెల్లడించారు. వార్డు అధ్యక్షులతో పాటు నాయకులు గౌరుపూటి అప్పారావు, సురేష్, సంతోష్ ఉన్నారు.

సంచార జాతుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ సంచార జాతుల సంఘం ఈనెల 31న నిర్వహించనున్న భారత విముక్త సంచార జాతుల దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెంద్రవీరన్న పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ భవనంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని సంచార జాతుల దినోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను, పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బొడ్డు కల్యాణ రావు మాట్లాడుతూ సంచార జాతుల ఐక్యతను చాటేందుకు ఇది మంచి వేదికన్నారు. సంఘం గౌరవాధ్యక్షుడు చింతపల్లి గురుప్రసాద్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు గడిచినా సంచార, అర్ధసంచార, విముక్త జాతులకు ఇంకా రాజ్యాంగ హక్కులు అందకపోవడం బాధాకరమన్నారు.

ఈ జాతులతో సమానం కాని కులాల జాబితాలో వీటిని చేర్చడం వల్ల తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఉనికిని కాపాడుకునేందుకుపోరాటం చేస్తున్నామని, తమకు టీడీపీ ప్రభుత్వం ప్రకటించిన కార్పొరేషన్‌ను పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకురావాలని కోరారు.జాతీయ సంచార జాతుల కమిషన్ సిఫార్సుల మేరకు పది శాతం ప్రత్యేక రిజర్వేషన్ సాధనే తమ లక్ష్యమన్నారు.

ఈ కార్యక్రమంలో కుంటుపల్లి పరదేశినాయుడు, మాటూరి చిన్నారావు, బొజ్జి అప్పారావు, పెడమట్ల తాతారావు, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

క్షయపై అవగాహన సదస్సు

మర్రిపాలెం : వరల్డ్ విజన్ (ఫ్యాక్ట్ ప్రాజెక్ట్) ఆధ్వర్యంలో సంస్థ కో-ఆర్డినేటర్ టి.మురళీ నేతృత్వంలో మర్రిపాలెం మహరాణివీధి కమ్యూనిటీ హాలులో గురువారం క్షయపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జడ్సీ-4 రమణమూర్తి మాట్లాడుతూ క్షయపై నివారణకు మందులు అందుబాటులో ఉన్నాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోన్-4 యూసీడీ ఏపీడీ చిట్టిబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణ, మేస్త్రి రామారావు, జోన్ పరిధిలో గల 10 గ్రూప్‌ల నుంచి 60 టీబీ కేర్ సంఘ మహిళలు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

• రూ.49 వేలు, సెల్‌ఫోన్లు స్వాధీనం


అరెస్టయిన పేకాటరాయుళ్లు

తాటిచెట్లపాలెం : బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న 14 మంది పేకాటరాయుళ్లను కంచరపాలెం పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 49 వేల రూపాయలు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

కంచరపాలెం పాత ఐటీఐ సిద్దార్థనగర్ వద్ద పేకాట ఆడుతూ వీరంతా పట్టుబడ్డారు. కంచరపాలెం సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ పి.సూర్యనారాయణ, సిబ్బంది కలిసి దాడులు చేశారు.

● సులాబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి

పారిశ్రామిక ప్రాంతానికి ప్రధాన కూడలిగా ఉన్న లంకెలపాలెం జంక్షన్‌లో సులాబ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి. ఇక్కడ సులాబ్ కాంప్లెక్స్ లేకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంతాల నుంచి బస్సుల్లో, ఆటోల్లో ప్రయాణించి వచ్చిన వారు బస్సు దిగిన వెంటనే అవసరాలు తీర్చుకునేందుకు సులాబ్ కాంప్లెక్స్ కోసం వాకబు చేస్తున్నారు. జంక్షన్‌లో అది లేదని తెలుసుకొని కొద్దిసేపు ఇబ్బంది పడుతున్నారు. తరువాత జంక్షన్ నుంచి అరకిలోమీటరు దూరం వెళ్లి అక్కడి బహిరంగ స్థలంలో మూత్రవిసర్జన చేసి తిరిగి వస్తున్నారు. ఇది ప్రయాణికులకు, స్థానికులకు ఇబ్బందికరం. జీవీఎంసీ అధికారులు సత్వరమే చర్యలు తీసుకొని ఇక్కడ సులాబ్ కాంప్లెక్స్‌ను నిర్మించాలని కోరుతున్నాం

- ఆర్‌వీ చంద్ర, లంకెలపాలెం

ఘనంగా షిర్డీసాయి విగ్రహ ప్రతిష్ఠ




నూతన విగ్రహం, శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న హరనాథ్

పెందుర్తి : చినముషిడివాడ శ్రమశక్తినగర్‌లోని షిర్డీసాయి ఆలయంలో గురువారం బాబా నూతన విగ్రహ ప్రతిష్ఠాపన జరిగింది. విశాఖ పోర్టు డిప్యూటీ చైర్మన్ హరనాథ్, పోర్టు సెక్రటరీ కనకాజు కార్యక్రమానికి హాజరయ్యారు. విగ్రహ ప్రతిష్ఠాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మట్టపల్లి చలమయ్య చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో భక్తులకు అన్నసమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో ముమ్మన దేవుడు, శేనాపతి శంకరరావు, ముమ్మన కొండబాబు, షేక్ మౌలా, కాలనీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వరావు, శంకరప్రసాద్, గౌరవ అధ్యక్షులు జగన్నాథస్వామి తదితరులు పాల్గొన్నారు.

బొట్టవానిపాలెంలో కృష్ణాష్టమి వేడుకలు

పరవాడ: రావాడ పంచాయతీ పరిధి బొట్టవానిపాలెంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రామాలయంలో శ్రీకృష్ణ విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. వైసీపీ పెందుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి అన్నంరెడ్డి అదీప్‌రాజ్, సీఈసీ మెంబర్ పైలా శ్రీనివాసరావు తదితరులు శ్రీ కృష్ణుడిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు చుక్క రామునాయుడు, పెదిశెట్టి శేఖర్, కావలి వాసు, బట్టు సన్యాసిరావు, కావలి రామస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు. గురువారం రాత్రి శ్రీకృష్ణుడిని గ్రామంలో ఊరేగించారు. ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, వియ్యపు చిన్న, కావలి రామస్వామినాయుడు స్వామిని దర్శించుకున్నారు.

సామాజిక భవనం నిర్మాణానికి శంకుస్థాపన

పరవాడ: వాడచీపురపల్లి సతకం పట్టు వద్ద సామాజిక భవనం నిర్మాణానికి ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు గురువారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కృషి మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.12 లక్షల నిధులతో భవన నిర్మాణం చేపడుతున్నామని ఎంపీపీ తెలిపారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సబ్బవరపు రామస్వామి, ఉపసర్పంచ్ కూండ్రపు శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జునరావు, స్థానిక నాయకులు నారాయణరావు, పైడిరెడ్డి, అప్పారావు, రమణమూర్తి, అప్పలనాయుడు, తులసీరావు పాల్గొన్నారు.

కొలతల్లో అవకతవకలపై ఆందోళన

● వినియోగదారుల ఫిర్యాదుతో బంగ్లా జంక్షన్ వద్ద ఐవోసీ బంక్‌లో తనిఖీలు ● పెట్రోల్ గన్ సీజ్



ఆందోళన చేస్తున్న వినియోగదారులు



తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

పరవాడ: స్థానిక బంగ్లా జంక్షన్‌లోని ఐవోసీ పెట్రోల్ బంకు వద్ద బుధవారం రాత్రి కొందరు వినియోగదారులు ఆందోళకు దిగారు. పెట్రోల్ కొలతల్లో అవకతవకలకు పాల్పడుతున్నారని, బంక్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలంటూ నినాదాలు చేశారు. దీనికి సంబంధించి వివరాలిలావున్నాయి. గొర్లెవానిపాలేనికి చెందిన చిప్పాడ రామారావు, గొర్లె గోపాలకృష్ణ పెట్రోల్ కోసమని తమ ద్విచక్రవాహనాలతో బంకుకు వెళ్లారు. అక్కడ సిబ్బంది పెట్రోల్ గన్‌ను బండి ట్యాంకులో పెట్టి పెట్రోల్ కొడుతుండగా రీడింగ్‌లో తేడాను గమనించారు. బండి ట్యాంకులో పెట్రోలు పడకముందే రూ.20 పెట్రోల్ బండిలోకి వెళ్లినట్లు రీడింగ్ చూపించింది. దీంతో వారితో పాటు అదే సమయానికి అక్కడికి చేరుకున్న మరికొందరు సిబ్బందిని నిలదీశారు. విషయాన్ని అక్కడి నుంచే పరవాడ తహసీల్దార్ మల్లేశ్వరరావుకు ఫోన్‌లో సమాచారం ఇచ్చారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు పరవాడ పోలీసులు బంకుకు వెళ్లి తప్పుడు రీడింగ్ చూపిస్తున్న పెట్రోల్ గన్‌కు తాళం వేసి వెళ్లిపోయారు.

బంకులో తనిఖీలు

పెట్రోల్ కొలతల్లో అవకతవకలు జరిగాయన్న ఫిర్యాదు మేరకు పౌర సరఫరాల శాఖ ఏఎస్‌వో వీవీకెవిస్ పంతులు, సీఎస్‌డీటీ లీలాకుమారి, ఆర్‌ఐ భాగ్యలక్ష్మితో పాటు ఐవోసీ అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్ గురువారం బంక్‌లో తనిఖీలు చేపట్టారు. తప్పుడు రీడింగ్ చూపిస్తున్న పెట్రోల్ గన్‌ను పరిశీలించారు. వాహనంలోకి పెట్రోల్ పడకముందే రీడింగ్ తిరుగుతున్న విషయాన్ని గుర్తించారు. సంబంధిత యజమానిని ప్రశ్నించగా తప్పుడు రీడింగ్ జరగడం వాస్తవమేనని అంగీకరించాడని అధికారులు వెల్లడించారు. బంకులో జరిగిన అవకతవకలుపై జేసీకి నివేదిక ఇస్తామన్నారు. అంతకముందు అధికారులు బంక్ రికార్డులను పరిశీలించారు. కాగా జేసీ ఆదేశాలు వచ్చే వరకు రీడింగ్ తప్పు చూపిస్తున్న గన్‌ను సీజ్ చేసి ఉంచుతామని అధికారులు వెల్లడించారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

అధికారులకు టెక్కలిపాలెం ప్రజల విజ్ఞప్తి



రైవాడ కాలువను పరిశీలిస్తున్న అధికారులు

సబ్బవరం,రూరల్ : గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని టెక్కలిపాలెం ప్రజలు అధికారులుకు విజ్ఞప్తి చేశారు. టెక్కలిపాలెంలో గురువారం 'మన గ్రామం-మన విశాఖ' కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు గ్రామ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. టెక్కలిపాలెం ఏఎన్‌ఎం సెంటర్ గుల్లేపల్లి పీహెచ్‌సీ పరిధిలో ఉందని, అక్కడికి వెళ్లేందుకు రోగులు ఇబ్బంది పడుతున్నారని, దానిని సబ్బవరం పీహెచ్‌సీ పరిధిలోకి తేవాలని కోరారు. పారమ్మచెరువు నుంచి ఆయకట్టుకు నీరు రైవాడ కాలువ మీదగా వెళుతుందని, కాలువ నిర్మాణం సమయంలో 35 ఏళ్ల క్రితం వేసిన కాంక్రీట్ పైపులు శిథిలమయ్యాయని నీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామ పెద్దలు సమస్యను అధికారులకు విన్నవించారు. ఎంపీపీ గొర్లి ఉమామహేశ్వరరావు, తహసీల్దార్ రామారావు, ప్రత్యేకాధికారి శాస్త్రి, మండల ఇంజనీరింగ్ అధికారులు వెంటనే రైవాడ కాలువను పరిశీలించారు. తక్షణమే జిల్లా కలెక్టర్‌కు ఇరిగేషన్, జీవీఎంసీ అధికారులకు లేఖ రాసి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సూర్యనారాయణ, ఏఈ చిట్టిబాబు, ఏవో శ్రీదేవి, సీడీపీవో శ్రీగౌరి ఇతర అధికారులు పాల్గొన్నారు.

సబ్బవరంలో జోరుగా వరినాట్లు



నారు తీస్తున్న మహిళలు

సబ్బవరం,రూరల్ : కొద్ది రోజులుగా అడపదడపా కురుస్తున్న వర్షాలకు సబ్బవరం మండలంలో పలు గ్రామాల్లో రైతులు వరినాట్లు వేస్తున్నారు. మండలంలో అమృతపురం, పెదనాయుడుపాలెం, గొర్లివానిపాలెం, వంగలి, మలునాయుడుపాలెం, మొగలిపురం, అంతకాపల్లి తదితర గ్రామాల్లో నీటి వసతి ఉన్న భూముల్లో దాదాపు 20శాతం వరినాట్లు వేశారని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. చెరువులు నిండేంత వర్షాలు లేకపోవడంతో చాలామంది వెనకడుగు వేస్తున్నారని, మండల వ్యాప్తంగా వర్షపాతం ఒకే విధంగా ఉండడం లేదని అధికారులు తెలిపారు. కొన్ని చోట్ల మడుల్లో నీళ్లు ఉండగా, కొన్ని గ్రామాల్లో అస్సలు నీరు లేదన్నారు. ఈనెలాఖరు వరకు నాట్లు వేసుకునేందుకు అదును ఉందని వ్యవసాయాధికారులు తెలిపారు.

మోనోక్రోటోఫాస్‌తో వరి నారు సంరక్షణ

వరి నారును ఆశించే రసం పీల్చే పురుగును నివారించేందుకు రైతులు మోనోక్రోటోఫాస్ మందును నారు తడిచేలా పిచికారి చేసి తర్వాత నాట్లు వేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎస్. శ్రీదేవి సూచించారు. ముందుగా నాట్లు వేసుకుంటే మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉంటుంది. ఆలస్యం అయిన కొద్ది నారు ముదిరి దిగుబడులు తగ్గిపోతాయి. ఇప్పటి వరకూ 20 శాతం నాట్లు పడ్డాయని ఆమె తెలిపారు.

నేడు ఎమ్మెల్యే పీలా గోవింద్ జన్మదిన వేడుకలు



పెందుర్తి : అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ జన్మదినం సందర్భంగా శుక్రవారం భారీ వేడుకలకు పెందుర్తికి చెందిన పీలా ఫ్రెండ్స్ అండ్ ఫాలోవర్స్, అయ్యప్ప సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. గురువారం రాత్రి 12గంటలకు పెందుర్తిలోని ఎమ్మెల్యే పీలా స్వగృహంలో కుటుంబసభ్యుల మధ్య భారీ కేకును గోవింద్ కత్తిరించనున్నారు. శుక్రవారం పెందుర్తిలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం పీలా అనకాపల్లి వెళతారు. అక్కడ నూకాంబిక అమ్మవారిని దర్శించుకుని టీడీపీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన కేకును కట్ చేస్తారు.

వాకర్స్ అప్రమత్తంగా ఉండాలి



వాకింగ్ చేస్తున్న మహిళకు జాగ్రత్తలు చెబుతున్న ఎస్‌ఐ బాబు

పెందుర్తి : పెందుర్తి బీఆర్టీఎస్ రహదారి, ప్రధాన కూడళ్లలో మార్నింగ్ వాకింగ్ చేస్తున్న మహిళలకు పోలీసులు పలు సూచనలు చేశారు. ఈ మేరకు క్రైమ్ ఎస్‌ఐ జేడీ బాబు పెందుర్తి, వేపగుంట, సుజాతనగర్, అప్పన్నపాలెం, గోశాల తదితర ప్రాంతాల్లో గురువారం ఉదయం పర్యటించారు. చైన్ స్నాచర్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని మహిళలను హెచ్చరించారు. ఒంటరిగా వాకింగ్ రావద్దన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం కావాలని ఎస్‌ఐ బాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం వాహనాల తనిఖీ చేపట్టారు.

తడి, పొడి చెత్తను సిబ్బందికి వేర్వేరుగా ఇవ్వండి



స్థానికులతో మాట్లాడుతున్న ఏఎంహెచ్‌వో జయరామ్

లంకెలపాలెం : ప్రతిఒక్కరూ తడి, పొడి చెత్తను వేరు చేసి సిబ్బందికి ఇవ్వడం ద్వారా పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని గాజువాక ఏఎంహెచ్‌వో ఎస్.జయరామ్ సూచించారు. జీవీఎంసీ 56వార్డు పరిధి మంత్రిపాలెం జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం గృహసముదాయంలో గురువారం ఆయన పర్యటించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని ప్రజలను కోరారు. అనంతరం పారిశుధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ బీవీ. రామారావు, సూపర్‌వైజర్లు పైడిరాజు, నాయుడు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

● ఫుట్‌పాత్ ఆక్రమణలు తొలగించండి

ఎన్ఏడీ కొత్తరోడ్డు జంక్షన్ నుంచి గోపాలపట్నం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్‌లు ఆక్రమణకు గురయ్యాయి. రోడ్డు పక్కన ఉన్న వ్యాపార సంస్థలు, హ్యాకర్లు, ఫాస్ట్‌ఫుడ్ స్టాల్స్ నిర్వాహకులు వీటిని ఆక్రమించుకుని దర్జాగా వినియోగించుకుంటున్నారు. వ్యాపార ప్రకటన బోర్డులు మొదలుకొని అన్ని రకాల వ్యాపారాలు ఈ ఫుట్‌పాత్‌లమీదే ఉంటున్నాయి. వీటి కోసం వచ్చిన వారు తమ వాహనాలను రోడ్డు మీదనే నిలుపుతున్నారు. ఫుట్‌పాత్‌ల మీదుగా వెళ్లాల్సిన పాదచారులు రోడ్డు మీదనే నడవాల్సిన పరిస్థితి వచ్చింది. జీవీఎంసీ ఏ లక్ష్యంతో వీటిని ఏర్పాటు చేసిందో అది అమలు కావడం లేదు. సంబంధిత అధికారులు దీనిపై చర్యలు తీసుకోని, ఆక్రమణలను తొలగించాలని కోరుతున్నా

– ఎస్ కుమార్, ఎన్ఏడీ కొత్తరోడ్డు

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నంబర్: 70136 42413

శిథిలమైన మెట్లతో అవస్థ

ఎన్ఏడీ జంక్షన్ : జీవీఎంసీ 67వ వార్డు పరిధి లక్ష్మీనగర్ ఎఫ్ బ్లాక్ ప్రాంతంలో ని మెట్లమార్గం శిథిలమయ్యింది. దీంతో స్థానికుల రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతవాసులు రాకపోకలకు ఇదే మార్గం. ఈ మెట్లు నిర్మించి చాలా కాలం అయ్యింది. ప్రస్తుతం ఇవి పూర్తి శిథిలమయ్యాయి. రాకపోకల సాగించే క్రమంలో పలువురు ప్రమాదాలకు గురయ్యారు. మెట్లకు మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు అధికారులను కోరామని, ఎవ్వరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.


శిథిమైన మెట్ల మార్గం ఇదే

ఎంఆర్ వ్యాక్సిన్ కోసం బారులు


సెయింట్ ఆన్స్ పాఠశాలలో జనం


గోపాలపట్నం బాలాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో..

ఎన్ఏడీ జంక్షన్ : స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాలలో గురువారం మీజెల్స్, రుబెల్లా (ఎంఆర్) టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమాచారం తెలిసి పరిసర ప్రాంతాల్లో నివాసముంటున్న వారు కూడా తరలివచ్చారు. పాఠశాల విద్యార్థులతో పాటు, బయట వారు కూడా రావడంతో జనం బారులు తీరారు. సుమారు 3000 మంది విద్యార్థులు తరలివచ్చారు. అయితే పాఠశాల యాజమాన్యం కేవలం నాలుగు కౌంటర్లు మాత్రమే ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. గంటల తరబడి క్యూలైన్లలో నిలబడి ఉండాల్సి వచ్చింది. తాగునీరు కూడా అందుబాటులో లేకపోవడంతో పలువురు చిన్నారులు సొమ్మసిల్లి పడిపోయారు. జీవీఎంసీ కానీ పాఠశాల యాజమాన్యం కానీ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.

గోపాలపట్నంలో..

గోపాలపట్నం : పదిహేనేళ్లలోపు పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా వేయించాలని పెందుర్తి పీహెచ్‌సీ వైద్యులు పిలుపునిచ్చారు. స్థానిక బాలాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గురువారం ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. పెందుర్తి పీహెచ్‌సీ సిబ్బంది పిల్లలకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.మదనమాల మాట్లాడుతూ ఈ టీకా ద్వారా పిల్లలు తట్టు వ్యాధి బారిన పడకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మండవ రవికుమార్, కోఆర్డినేటర్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు

గోపాలపట్నం : ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ అర్బన్ జిల్లా కార్యదర్శి కేవీ బాలసుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. పాతగోపాలపట్నం గ్రామంలో ఎన్టీఆర్ గృహనిర్మాణం పథకంలో నిర్మించిన పలు గృహాలను వార్డు టీడీపీ నేతలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు కృషి చేస్తున్నారని అన్నారు. అదే విధంగా వార్డులో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించడంతో పాటు పెండింగ్ సమస్యలను దశలవారీగా పరిష్కరించడానికి తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు ఎన్.సత్తిరాజు, గ్రామాధ్యక్షుడు పీఎన్ రాజు పాల్గొన్నారు.


ఎన్టీఆర్ గృహాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ఆటోడ్రైవర్లు నిబంధనలు పాటించాలి


ఆటోడ్రైవర్లతో మాట్లాడుతున్న సీఐ భరత్‌కుమార్

విశాఖపట్నం : ఆటోలను ఓవర్ లోడ్ లేకుండా నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని నాలుగో పట్టణ పీఎస్ ట్రాఫిక్ సీఐ భరత్‌కుమార్ స్పష్టం చేశారు. నగరంలోని శాంతిపురం కూడలిలో ఆటోడ్రైవర్లతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఆటోల ముందు భాగంలో పాసింజర్లను ఎక్కించకూడదని, అలాగే స్కూలు పిల్లలను తీసుకువెళ్లే ఆటో డ్రైవర్లు ఆటోలకు సేఫ్టీ రాడ్లు వేయించాలని, పరిమిత సంఖ్యలో పిల్లలను ఎక్కించాలన్నారు. ఆటో సామర్థ్య ధ్రువపత్రం, డ్రైవింగ్ లైసెన్స్ లేనిదే ఆటో నడపరాదని, ఒకవేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

బెదిరింపు కేసులో కానిస్టేబుల్ విచారణ

విశాఖపట్నం : నగరంలోని ఐదో పట్టణ పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న టి.రవి నుంచి తనకు రక్షణ కల్పించాలని కోరుతూ నగర పోలీసు కమిషనర్ యోగానంద్‌కు తాటిచెట్లపాలేనికి చెందిన అప్పలనాయుడు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ కేసును విచారణ చేపట్టాలని సీపీ కార్యాలయం నుంచి నాలుగో పట్టణ పోలీసుస్టేషన్‌కు ఆదేశాలు అందాయి. వివరాలు ఇలా ఉన్నాయి. తాటిచెట్లపాలేనికి చెందిన అప్పలనాయుడుకి జ్యోతి అనే యువతితో కొద్ది కాలం క్రితం వివాహమైంది. ఆమెకు సోదరుడైన కానిస్టేబుల్ శంకర్, వారి తల్లిదండ్రులు వివాహం చేయించారు. అయితే జ్యోతి మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుం దని, ఆ విషయాన్ని అడిగితే శంకర్ తనను చంపుతానంటూ బెదిరిస్తున్నాడని సీపీకి ఇచ్చిన ఫిర్యాదులో అప్పలనాయుడు పేర్కొన్నాడు. సీపీ ఆదేశాల మేరకు సీఐ సత్యనారాయణ గురువారం కానిస్టేబుల్ శంకర్, ఇరువురు కుటుంబ సభ్యులకు విచారించారు. ఇరు కుటుంబాలు మాట్లాడుకొని వస్తామని తెలిపినట్టు సీఐ చెప్పారు. అప్పలనాయుడుకు పూర్తి స్థాయిలో రక్షణ కల్పిస్తామన్ని సీఐ తెలిపారు.

ఘనంగా ఉట్టి సంబరం


ఉట్టి సంబరంలో కృష్ణుని వేషధారణలో ఉన్న యువకులు

మల్కాపురం: కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా పారిశ్రామిక ప్రాంతంలోని పలు చోట్ల గురువారం ఉట్టి సంబరాలు జరిగాయి. మల్కాపురం, వెంకన్నపాలెం, కొత్తనక్కావానిపాలెం, శ్రీహరిపురం ప్రాంతాల్లో శ్రీకృష్ణుని వేషధారణలో సందడి చేశారు. యువకులు రంగులు పూసుకుని ఉత్సాహంగా వేడుక నిర్వహించుకున్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

సింహాచలం రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛ భారత్



ర్యాలీ చేస్తున్న దృశ్యం

గోపాలపట్నం : సింహాచలం రైల్వే స్టేషన్ ప్రాంగణంలో రైల్వే అధికారులు, ఆటోస్టాండ్ సిబ్బంది గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. స్టేషన్ ప్రాంగణం, ప్లాట్‌ఫారాలపైన పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. చెత్తాచెదారాన్ని ఏరి చెత్తకుండీల్లోకి చేర్చారు. అనంతరం స్టేషన్ ప్రాంగణంలో ర్యాలీ నిర్వహించారు.

31న జరిగే సంచార జాతుల సభను విజయవంతం చేయాలి

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ సంచార జాతుల సంఘం ఈనెల 31న నిర్వహించనున్న భారత విముక్త సంచార జాతుల దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెంటి వీరన్న పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ భవనంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని సంచార జాతుల దినోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను, పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బొడ్డు కల్యాణరావు మాట్లాడుతూ సంచార జాతుల ఐక్యతను చాటేందుకు ఇది మంచి వేదికన్నారు. సంఘం గౌరవాధ్యక్షుడు చింతపల్లి గురుప్రసాద్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యంవచ్చి 70 సంవత్సరాలు గడిచినా సంచార, అర్ధసంచార, విముక్త జాతులకు ఇంకా రాజ్యాంగ హక్కులు అందకపోవడం బాధాకరమన్నారు. ఉనికిని కాపాడుకునేందుకు పోరాటం చేస్తున్నామని, తమకు టీడీపీ ప్రభుత్వం ప్రకటించిన కార్పొరేషన్‌ను పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకురావాలని కోరారు. జాతీయ సంచార జాతుల కమిషన్ సిఫార్సుల మేరకు పది శాతం ప్రత్యేక రిజర్వేషన్ సాధనే తమ లక్ష్యమన్నారు. కుంటుపల్లి పరదేశినాయుడు, మాటూరి చిన్నారావు, బొజ్జి అప్పారావు, పెదమట్ల తాతారావు, దానయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
7386125891 ikm.krishnamurty@gmail.com

గోతుల మయంగా సిద్ధేశ్వరం మెయిన్ రోడ్డు

పెదగంట్యాడ ఫైర్ స్టేషన్ జంక్షన్ నుంచి వినాయకనగర్ వెళ్లే రోడ్డు సిద్ధేశ్వరం జంక్షన్ వద్ద గోతులు పడింది. రోడ్డు మధ్యలో గోతులు పడడం అందులో నీరు చేరి ఉండడం వల్ల గోతులు ఎంత లోతు ఉన్నాయో తెలియక దిచక్ర వాహనచోదకులు దాని మీదుగా ప్రయాణించి గోతుల్లో దిగబడి ప్రమాదానికి గురవుతున్నారు. రాత్రి వేళల్లో ప్రయాణించే ద్విచక్రవాహనచోదకులు ఇక్కడ రోడ్డులో గోతులు ఉన్న విషయాన్ని గుర్తించక వేగంగా ప్రయాణిస్తూ గోతుల్లో పడుతున్నారు. జీవీఎంసీ అధికారులు తగిన చర్యలు తీసుకొని గోతులు పూడ్చాలని కోరుతున్నాం

రామిరెడ్డి, నెల్లిముక్కు

జూనియర్ ట్రైనీ పరీక్షలు నిర్వహించాలి

స్టీల్‌ప్లాంట్‌లో వివిధ విభాగాల్లో జూనియర్ ట్రైనీ, ఫీల్డ్‌స్టాప్ నియామకానికి రాత పరీక్షలు నిర్వహించారు. ప్రశ్నపత్రం ముందుగా లీకయ్యిందన్న అభియోగంతో పరీక్షలు రద్దు చేశారు. ఇది జరిగి మూడు నెలలు గడిచినా తిరిగి పరీక్షలు నిర్వహించ లేదు. ఎప్పుడు నిర్వహిస్తారో తెలియని పరిస్థితి. పరీక్షలు రద్దు కావడంతో చాలామంది తీవ్ర నిరాశకు గురవుతున్నారు. మరికొద్ది నెలలు పరిస్థితి ఇలాగే కొనసాగితే వయోపరిమితి రీత్యా అనేక ఉద్యోగార్థత కోల్పోయే ప్రమాదం ఉంది. అందువల్ల రద్దు అయిన పరీక్షలు వెంటనే నిర్వహించాలని కోరుతున్నాం

గొందేశి కుంచయ్యరెడ్డి, సిద్ధేశ్వరం

క్లిక్.. పోస్ట్

Click.. Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.

వాట్సాప్ నంబర్: 7013642413

సిద్ధేశ్వరం మెయిన్ రోడ్డు గోతులమయం



పెదగంట్యాడ ఫైర్ స్టేషన్ జంక్షన్ నుంచి వినాయకనగర్ వెళ్లే రోడ్డు సిద్ధేశ్వరం జంక్షన్ వద్ద గోతులు పడింది. రోడ్డు మధ్యలో గోతులు పడడం అందులో నీరు చేరి ఉండడం వల్ల గోతులు ఎంత లోతు ఉన్నాయో తెలియక దిచక్ర వాహనచోదకులు దాని మీదుగా ప్రయాణించి గోతుల్లో దిగబడి ప్రమాదానికి గురవుతున్నారు. రాత్రి వేళల్లో ప్రయాణించే ద్విచక్రవాహనచోదకులు ఇక్కడ రోడ్డులో గోతులు ఉన్న విషయాన్ని గుర్తించక వేగంగా ప్రయాణిస్తూ గోతుల్లో పడుతున్నారు. జీవీఎంసీ అధికారులు తగిన చర్యలు తీసుకొని గోతులు పూడ్చాలని కోరుతున్నాం.

రామిరెడ్డి, నెల్లిముక్కు

నిర్వాసిత నిరుద్యోగుల్లో నిరాశ

పరీక్ష రద్దుతో అసహనం

నోటిఫికేషన్ విడుదల చేయాలని వినతి

అగనంపూడి: స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగాల కోసం నిర్వాసిత నిరుద్యోగులు ఎదురుచుస్తున్నారు. మేనేజ్‌మెంట్ ట్రైనీ, జూనియర్ ట్రైనీ, ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్‌లకు ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసి పరీక్షలు నిర్వహించడంలో విఫలమైన ఉక్కు యాజమాన్యం పరీక్షలను రద్దు చేసిన సంగతి తెలిసిందే. రద్దు చేసి నెలరోజులు గడుస్తున్నప్పటికీ నేటికీ యాజమాన్యం ఉద్యోగాల ఎంపికపై నోరు మెదపకపోడంతో నిర్వాసిత నిరుద్యోగలు ఆందోళన చెందుతున్నారు. అగనంపూడి ఉక్కు నిర్వాసిత కాలనీల్లో నిర్వాసిత నిరుద్యోగులు 1250 మంది వున్నామని, వారిలో వయస్సు పూర్తికావస్తున్న వారు 250 మంది వరకు వున్నట్లు నిర్వాసితులు చెబుతున్నారు. రద్దు చేసిన ఉద్యోగాలకు ఇప్పట్లో నోటిఫికేషన్ జారీ చేయకపోతే తమకు వయోపరిమితి దాటిపోయి అర్హత కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రసుత్తం రద్దు చేసిన మేనేజ్‌మెంట్ ట్రైనీ, జూనియర్ ట్రైనీ, ఫీల్డ్ అసిస్టెంట్ పోస్ట్‌లకు తక్షణమే నోటిఫికేషన్ జారీ చేసేందుకు యాజమాన్యం చర్యలు తీసుకోవాలని నిర్వాసితులు కోరుతున్నారు.

నోటిఫికేషన్ జారీ చేయాలి

నరసింగరావు, ఉక్కు నిర్వాసిత కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ నాయకుడు



రద్దు చేసిన ఉద్యోగాలకు తక్షణమే నోటిఫికేషన్ జారీ చేయాలి. ఇప్పటికే చాలా మంది నిర్వాసిత యువకులకు వయస్సు మించిపోతోంది. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి చర్యలు తీసుకోవాలి.

యాజమాన్యం స్పందించాలి

కరణం జగదీశ్, నిర్వాసిత నిరుద్యోగి, అగనంపూడి



ఉక్కు యాజమాన్యం స్పందించాలి. రద్దు చేసిన ఉద్యోగాల ఎంపికకు తక్షణమే నోటిఫికేషన్ జారీ చేయాలి. ఉక్కు నిర్మాణంలో సర్వం కోల్పోయిన నిర్వాసితులకు ఉపాధి, ఉద్యోగాలు పూర్తిస్థాయిలో లేక పోవడంతో చాలాచాలా ఇబ్బందులు పడుతున్నారు.

'దళితులపై అనుచిత వ్యాఖ్యలు తగదు'

ఉక్కుటౌన్‌షిప్: దళితులపై అనుచిత వాఖ్యలు చేసిన రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలని స్టీల్‌ప్లాంట్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.జగీవన్‌రామ్ డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ఐటీఐ జంక్షన్ వద్ద మాలమహానాడు, డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. దళితుల ఓట్లతో మంత్రి పదవులు అనుభవిస్తున్న వారు దళితులపై చిన్నచూపు చూడడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బి.వెంకటరావు, బయ్యే మల్లయ్య, వై.మస్తానప్ప, బూసి పరమేశ్వరి, ఎస్.మోహన్, గంటా రాజు పి.ఎస్.ఎన్.మూర్తి, కృష్ణారావు, యధు భూషణ్, జె.వెంకటరావు, కార్మిక నాయకులు యేల్లేటి శ్రీనివాసరావు, జెర్రిపోతుల మోహన్ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న మాలమహానాడు, డీహెచ్‌పీఎస్ నాయకులు

కేవీపీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో నగర అధ్యక్షుడు టి.చిరంజీవి, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.అన్వేష్, నాయకులు బి.తౌడన్న, వై.టి.దాసు, కె.పరందామయ్య తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ పాఠశాలలో అదనపు గదులు ప్రారంభం

అగనంపూడి: అగనంపూడి జల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు భవనాల్లో గురువారం హెచ్‌పీసీఎల్ సౌజన్యంతో సమకూర్చిన బెంచీలను, తరగతి గదులను పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మెన్ ఈగల చిన రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చొరవతో పాఠశాలలో వసతి సమస్య లేకుండా పూర్తి స్థాయిలో భవనాల ఏర్పాటు చేశారన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు బలిరెడ్డి సత్యనారాయణ, సింగిడి సింహాచలం, ఉపాధ్యాయులు శ్రీనువాస్, మేరీకుమారి, భవాని, రాణి, స్వర్ణలత సుజాత, రాజు, తదితరులు పాల్గొన్నారు.



తరగతి గదుల ప్రారంభోత్సవంలో ఛైర్మన్ తదితరులు

రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛ సమ్‌వాద్

విశాఖపట్నం: తూర్పుకోస్తా రైల్వే వాల్తేరు డివిజన్ నిర్వహిస్తున్న స్వచ్ఛతా పక్వాడా పక్షోత్సవాల్లో భాగంగా గురువారం రైల్వే స్టేషన్‌లో పరిశుభ్రతపై అవగాహన (స్వచ్ఛ సమ్‌వాద్) కార్యక్రమం నిర్వహించారు. నేరుగా ప్రయాణికులకు వద్దకు వెళ్లి పారిశుధ్య నిర్వహణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వాల్తేరు డివిజన్ డీసీఎం కో-ఆర్డినేషన్ జి.సునీల్‌కుమార్, స్టేషన్ డైరెక్టర్ దివాకర్ పండా, కమర్షియల్ మేనేజర్ రామకృష్ణ, ప్రభాకర్‌తోపాటు సంత్ నిరంకారి మిషన్ సేవాదళ్ సభ్యులు, జ్ఞానాపురం ప్రవేశ ద్వారం వద్ద ఉన్న ఆటో డ్రైవర్ల యూనియన్ సభ్యులు పాల్గొని రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్‌లను శుభ్రం చేశారు.



శుభ్రం చేస్తున్న దృశ్యం

చిత్రలేఖనంలో విద్యార్థుల ప్రతిభ

ఉక్కుటౌన్‌షిప్: సంస్కార భారతి, వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో స్టీల్‌ప్లాంట్ అరబిందో పాఠశాల విద్యార్థులు అవార్డులు సాధించారు. ఎస్.వి.సాయికృష్ణ ద్వితీయ బహుమతి, ఎం.డి.అక్బర్ తృతీయ బహుమతి సాధించారు.

వీరిని ప్రిన్సిపాల్ ఓవీ రమణ, కో-ఆర్డినేటర్ టి.ఎల్లేశ్వరరావు గురువారం అభినందించారు.

'కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి'

పెదగంట్యాడ: ఉక్కు కార్మిక సమస్యల పరిష్కారానికి టీఎన్‌టీయుసీ ఎల్లవేళలా కృషి చేస్తుందని యూనియన్ ప్రధాన కార్యదర్శి బొడ్డు పైడిరాజు అన్నారు. గురువారం నడుపూరులో కార్మిక సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉక్కు కార్మికుల పెండింగ్ సమస్యలపై ఇంటింటి ప్రచారం నిర్వహించామన్నారు. సమస్యలను ఉక్కు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో యలమంచిలి అప్పలరాజు, కరణం సత్యారావు, బొంగురాజు, కాశి, రాజేశ్వరరావు, నక్కా మహాలక్ష్మి, రమణ, సత్యం, సత్యనారాయణ, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ కోత

పెదగంట్యాడ: సిద్ధేశ్వరం, దయాళ్‌నగర్ ప్రాంతాల్లో 11 కేవీ నిర్వహణ పనులు శుక్రవారం జరుగుతాయని ఏఈ రాంబాబు తెలిపారు. ఈనేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఉక్కు ఉద్యోగులకు వాహన రుణాలు

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు వాహన రుణాలను యాజమాన్యం మంజురు చేసిందని ఉక్కు గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ తెలిపారు. 400 మంది ఉద్యోగులకు ద్విచక్ర వాహనాల రుణాలు, 600 మందికి కార్ రుణాలను యాజమాన్యం మంజురు చేసిందని తెలిపారు. కార్మికులకు వాహనాల లోన్‌లు ఇవ్వాలని గతంలో యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చామని, ఈ నేపథ్యంలో లోన్‌లు మంజురు చేసేందుకు యాజమాన్యం ముందుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు.

సినిమా గైడ్

కన్య స్క్రీన్ 1: జయ జానకీ నాయక
స్క్రీన్-2: దర్శకుడు
శ్రీకన్య స్క్రీన్-3: జయ జానకీ నాయక
విశేష్: దండుపాళ్యం-2;
లక్ష్మి: నేనే రాజు.. నేనే మంత్రి
లక్ష్మీకాంత్: నేనే రాజు.. నేనే మంత్రి
మోహిని(70ఎంఎం): జయ జానకీ నాయక
మోహిని (35 ఎంఎం): లై
మోహిని (మినీ): నక్షత్రం
అరుణ(పెదగంట్యాడ): నేనే రాజు నేనే మంత్రి (మ్యాట్నీ, సెకెండ్ షో); జయ జానకీ నాయక(మార్నింగ్ షో, ఫస్ట్ షో
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): జయ జానకీ నాయక(మార్నింగ్ షో, ఫస్ట్ షో) నేనే రాజు నేనే మంత్రి (మ్యాట్నీ, సెకెండ్ షో)
ఎస్‌వీసి లిఖిత (శ్రీహరిపురం): జయ జానకీ నాయక **ఎస్‌టీబీఎల్ స్క్రీన్1:** నేనేరాజు.. నేనే మంత్రి (ఫస్ట్ షో, సెకెండ్ షో);
స్క్రీన్2: జయ జానకీ నాయక (ఆల్ షోస్)
స్క్రీన్3: లై

ఆంధ్రజ్యోతి
5
విశాఖ తూర్పు
విశాఖ సిటీ। శుక్రవారం 18 ఆగస్టు 2017
ఎంవీపీ కాలనీ। ఆరిలోవ। ఏయూ క్యాంపస్। ఆశీల్‌మెట్ట। బీచ్‌రోడ్
మద్దిలపాలెం। పెదవాల్తేరు। చినవాల్తేరు। విశాలాక్షినగర్। వెంకోజీపాలెం। రామ్‌నగర్। సిరిపురం

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... ఇతర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

ఎంవీపీ కాలనీ	7386551742
వెంకోజీపాలెం	7794831614
బీచ్ రోడ్డు	9393394747
పెదవాల్తేరు	8341850044
ఆరిలోవ	9247894287
విశాలాక్షినగర్	9246778829
రామ్‌నగర్	8341632746
ఆశీల్‌మెట్ట	9394123457
సిరిపురం	9705295939
మద్దిలపాలెం	9704995599

గుర్రపు రేసుల కేంద్రం వద్ద ఘర్షణ

పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన వివాదం

ఆరిలోవ: జాతీయ రహదారిని ఆనుకుని ఆదర్శనగర్ వద్ద ఉన్న గుర్రపు రేస్‌ల కేంద్రం వద్ద గురువారం నిర్వాహకులు, ప్రేక్షకుల మధ్య వివాదం నెలకొంది. పరిస్థితి తీవ్రమవుతున్న సమయంలో నిర్వాహకులు ఆరిలోవ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి సర్దిచెప్పారు. వివరాల్లోకి వెళితే... గురువారం ఉదయం పది గంటల సమయానికి దాదాపు 150 మంది ప్రేక్షకులు కేంద్రం వద్దకు చేరుకున్నారు. సాధారణంగా వీరిలో చాలామంది రేస్‌లో పందెం కాస్తుంటారు.వీరంతా కేంద్రం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా నిర్వాహకులు రానివ్వలేదు. ఈ రోజుకు రేస్ లేదని, వెళ్లిపోవాలని కోరారు. అయితే తాము కేంద్రం వరకు వచ్చాక రేస్ లేదంటే ఎలా అని, నిర్వహించి తీరాలని పట్టుబట్టారు. అయినప్పటికీ నిర్వాహకులు ససేమిరా అనడంతో వివాదం ఘర్షణకు దారితీసింది. పరిస్థితి విషమిస్తోందని గుర్తించిన నిర్వాహకులు ఆరిలోవ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు రంగంలోకి దిగి ముందు ప్రేక్షకులతో మాట్లాడారు. అనంతరం నిర్వాహకులతో మాట్లాడగా కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఆట నిర్వహించలేక పోయామని చెప్పడంతో అదే విషయాన్ని ప్రేక్షకులకు వివరించి సర్దిచెప్పి పంపివేశారు.

వర్షంతో పూల వర్తకులు విలవిల



ఎంవీపీ రైతుబజార్‌లో అంతంతగా ఉన్న కొనుగోలుదారులు

ఎంవీపీ కాలనీ: ఎంవీపీ రైతుబజార్‌లోని పూల వర్తకులు గురువారం విలవిల్లాడారు. శ్రావణమాసంలో శుక్రవారానికి ప్రత్యేకత ఉండడంతో గడచిన మూడు వారాలు భలే వ్యాపారం సాగింది. దండిగా లాభాలు ఆర్జించిన వ్యాపారులకు చివరి వారం మాత్రం షాక్ తగిలింది. ఆఖరి శుక్రవారం కావడంతో పూలకు విపరీతమైన గిరాకీ ఉంటుందన్న ఉద్దేశంతో పెద్ద మొత్తంలో పూలతో రైతుబజార్‌కు వచ్చారు. అయితే వినియోగదారులు వచ్చే సమయానికి భారీ వర్షం కురవడంతో కొనేవారే కరువయ్యారు. అరకొర వ్యాపారంతో పెద్ద సంఖ్యలో పూలు మిగిలిపోయి లబోదిబోమన్నారు.

ఆటోడ్రైవర్లు నిబంధనలు పాటించాలి

లేదంటే కఠినంగా వ్యవహరించక తప్పదు

విశాఖపట్నం : ఆటోలను ఓవర్ లోడ్ లేకుండా నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని నాలుగో పట్టణ పీఎస్ ట్రాఫిక్ సీఐ భరత్‌కుమార్ స్పష్టం చేశారు. శాంతిపురం కూడలిలో ఆటోడ్రైవర్లతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఆటోల ముందు భాగంలో పాసింజర్లను ఎక్కించకూడదని, అలాగే స్కూలు పిల్లలను తీసుకువెళ్లే ఆటో డ్రైవర్లు ఆటోలకు సేఫ్టీ రాడ్లు వేయించాలని, పరిమిత సంఖ్యలో పిల్లలను ఎక్కించాలన్నారు. ఆటో సామర్థ్య ధ్రువపత్రం, డ్రైవింగ్ లైసెన్స్ లేనిదే ఆటో నడపరాదని, ఒకవేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ఆశీల్‌మెట్ట: పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించినప్పుడే పచ్చదనం పెంపొంది కాలుష్య నివారణ సాధ్యమవుతుందని ఐరిస్ నేషనల్ డెంటల్ కేర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వింజమూరి అనిల్ దేవ్‌దత్ అన్నారు. 'వనం మనం' కార్యక్రమంలో భాగంగా డెంటల్ కేర్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నగరంలో వీఐపీ రోడ్, లాసన్స్ బే కాలనీ, ఆర్‌కే బీచ్, వుడా పార్క్ సమీపంలో దాదాపు మూడు వందలకు పైగా జామ మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ దేవ్ దత్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా ఏటా తాము పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

జోన్-2 పరిధిలో

నేడు రుణమేళా

ఎంవీపీ కాలనీ: మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ జోన్-2 పరిధి ఏడు నుంచి 18వ వార్డుల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్‌ల రుణమేళా జరగనుంది. ఆశీల్‌మెట్టలో ఉన్న జోన్-2 కార్యాలయంలో ఈనెల 18వ తేదీన మేళా జరుగుతుందని జోనల్ కమిషనర్ నల్లనయ్య తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు ఉదయం 11 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూల అనంతరం రుణమంజూరు ఉంటుందని చెప్పారు. దరఖాస్తుదారులు తమతోపాటు ఒరిజినల్ అప్లికేషన్, ఆధార్‌కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం తీసుకురావాలని సూచించారు.

ఘనంగా ఉట్టి పండుగ

వెంకోజీపాలెం: జీవీఎంసీ తొమ్మిదో వార్డులోని పాతవెంకోజీపాలెంలో శ్రీరాధాకృష్ణ యాదవ సేవా సంఘం యూత్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఉట్టి పండుగ ఘనంగా జరిగింది. యువకులు శ్రీకృష్ణుని రూపాన్ని దాల్చి వీధులలో సందడి చేశారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. రంగులు, పసుపు, కారం కలిపిన నీటిని ఉట్టికొట్టే వారిపై చల్లుతూ హడావుడి చేశారు. చివరికి ఒకరిపై ఒకరు ఎక్కి ఉట్టిని కొట్టి సరదాగా గడిపారు.

ఈస్ట్ షిర్డీసాయి ఆలయం ఉచిత వైద్య శిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

పెదవాల్తేరు: చినవాల్తేరులోని ఈస్ట్ షిర్డీసాయి ధ్యాన మందిరంలో గురువారం ఉదయం మైక్యూర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆలయానికి వచ్చిన దాదాపు 300 మంది భక్తులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. రక్త పరీక్షతోపాటు బ్లడ్‌ప్రజర్, బీపీ, షుగర్ పరీక్షలు ఉచితంగా చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జి.వి.రమణారెడ్డి, ఎం.వి.ఆర్.మణిధర్, ఎం.సూరి బాబు, ఆసుపత్రి సిబ్బంది ఎస్.నాగేశ్వరరావు, ఎ.గౌరినాయుడు, కె.సురేష్, అంహికా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

వీనులవిందుగా సాగిన సంగీత కచేరీ



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రముఖులు



కచేరీ నిర్వహిస్తున్న శంకరశాస్త్రి

విశాఖ కల్చరల్: విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ వార్షికోత్సవాల్లో భాగంగా కళాభారతి ఆడిటోరియంలో గురువారం జరిగిన కర్ణాటక సంగీత కచేరీ సంగీత అభిమానులను అలరించింది. బెంగుళూరు వాస్తవ్యులు శంకరశాస్త్రి, గాత్రకచేరీలో సావేరి రాగం వర్ణం, నాట రాగం పురవదన్ దశ, పంతువరాళీ రాగం రఘువరా , కల్యాణి రాగం హిమాద్రిసుతే పాహిమాం వంటి కీర్తనలు అభిమానుల మనసు రంజింపజేశాయి. ఈయనకు వైలన్‌పై ఎం.ఎస్.ఎన్.మూర్తి, మృదంగంపై పి.జయభాస్కర్, ఘటంపై ఎస్.హనుమంతరావు వాద్య సహకారం అందించారు. ఆద్యంతం కచేరీ రక్తికట్టడంతో ప్రేక్షకులు తన్మయత్వం చెందారు. తొలుత ఆంధ్రాబ్యాంక్ సర్కిల్ జీఎం శ్యామల ఘోష్‌రే, డిప్యూటీ జీఎం ఆంధ్రా బ్యాంక్ ఇ.కోటిరెడ్డి, కళాభారతి అధ్యక్ష, కార్యదర్శులు సి.ఎస్.ఎన్.రాజు, రాంబాబు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి సినీనటుడు, సాహితీవేత్త గొల్లపూడి మారుతీరావు, ఎస్.విజయకుమార్, ఐ.వి.ఎల్.శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

సంచార జాతుల దినోత్సవం జయప్రదం చేయాలి



సభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న సంఘం ప్రతినిధులు

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ సంచార జాతుల సంఘం ఈనెల 31న నిర్వహించనున్న భారత విముక్త సంచార జాతుల దినోత్సవాన్ని జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెంద్రవీరన్న పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ భవనంలో గరువారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని సంచార జాతుల దినోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను, పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బొడ్డు కల్యాణ రావు మాట్లాడుతూ సంచార జాతుల ఐక్యతను చాటేందుకు ఇది మంచి వేదికన్నారు. సంఘం గౌరవాధ్యక్షుడు చింతపల్లి గురుప్రసాద్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యంవచ్చి 70 సంవత్సరాలు గడిచినా సంచార, అర్ధసంచార, విముక్త జాతులకు ఇంకా రాజ్యాంగ హక్కులు అందకపోవడం బాధాకరమన్నారు. ఈ జాతులతో సమానం కాని కులాల జాబితాలో వీటిని చేర్చడం వల్ల తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఉనికిని కాపాడుకునేందుకు పోరాటం చేస్తున్నామని, తమకు టీడీపీ ప్రభుత్వం ప్రకటించిన కార్పొరేషన్‌ను పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకురావాలని కోరారు. జాతీయ సంచార జాతుల కమిషన్ సిఫార్సుల మేరకు పది శాతం ప్రత్యేక రిజర్వేషన్ సాధనే తమ లక్ష్యమన్నారు. కుంటుపల్లి పరదేశినాయుడు, మాటూరి చిన్నారావు, బొజ్జి అప్పారావు, పెడమట్ల తాతారావు, దానయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛ సమ్‌వాద్



కార్యక్రమంలో పాల్గొన్న రైల్వే అధికారులు, ఇతర సభ్యులు

విశాఖపట్నం: తూర్పుకోస్తా రైల్వే వాల్తేరు డివిజన్ నిర్వహిస్తున్న 'స్వచ్ఛతా పక్వాడా' పక్షోత్సవాల్లో భాగంగా గురువారం రైల్వే స్టేషన్‌లో పరిశుభ్రతపై అవగాహన (స్వచ్ఛ సమ్‌వాద్) కార్యక్రమం నిర్వహించారు. నేరుగా ప్రయాణికులకు వద్దకు వెళ్లి పారిశుధ్య నిర్వహణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వాల్తేరు డివిజన్ డీసీఎం కో-ఆర్డినేషన్ జి.సునీల్‌కుమార్, స్టేషన్ డైరెక్టర్ దివాకర్ పండా, కమర్షియల్ మేనేజర్ రామకృష్ణ, ప్రభాకర్‌తోపాటు సంత్ నిరంకారి మిషన్ సేవాదళ్ సభ్యులు, జ్ఞానాపురం ప్రవేశ ద్వారం వద్ద ఉన్న ఆటో డ్రైవర్ల యూనియన్ సభ్యులు పాల్గొని రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్‌లను శుభ్రం చేశారు. స్టేషన్ పరిసరాల్లో చెత్తా చెదారాన్ని ఎత్తివేయడంతోపాటు పిచ్చిమొక్కలను తొలగించారు. స్వచ్ఛ సమ్‌వాద్ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత నిర్వహణ అనే అంశంపై పాఠశాలలో విద్యార్థులకు పెయింటింగ్, పోస్టర్ పోటీలను నిర్వహించారు. అనంతరం పోటీల్లో పాల్గొని విజయం సాధించిన వారందరికీ, ప్రాతినిధ్యం వహించిన చిన్నారులందరికీ ధ్రువ పత్రాలు అందజేశారు.

కాలనీ సమస్యలు పట్టవా?


అధ్వానంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ

జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో వసతుల కరువు
అస్తవ్యస్తంగా డ్రైనేజీ మ్యాన్‌హోల్స్
వీధి మధ్యలో మురునీరు నిల్వ
దోమలతో ప్రబలుతున్న వ్యాధులు
పట్టించుకోని సంబంధిత అధికారులు

జ్ఞానాపురం: జీవీఎంసీ 44వ వార్డు జ్ఞానాపురం సమీపంలోని జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో సమస్యలు తిష్ఠ వేశాయి. ఈ కాలనీవైపు అధికారులు కన్నెత్తి చూడరు. నాయకులు పట్టించుకోరు. ఫలితంగా ఇక్కడ సమస్యలు తాండవిస్తున్నాయి. నిత్యం ఏదో ఓ సమస్య కాలనీవాసులను బాధిస్తోంది. సంబంధిత అధికారుకు దీనిపై వినతులు సమర్పించినా స్పందన అంతంతమాత్రమేనని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాలనీలో సమస్యలివి


కాలనీ సమీపంలో పెరిగిన పిచ్చిమొక్కలు

కాలనీ వాసుల మురుగునీటిని తరలించే రీత్యా భూగర్భ డ్రైనేజీలు ఏర్పాటు చేశారు. ఈనీటిని శుద్ధి చేసే యంత్రభవనానికి తరలించే రీత్యా ప్రత్యేకంగా కాలనీ ఆవరణలో మేన్ హోల్స్ నిర్మించివాటికి భూగర్భ డ్రైనేజీ కనెక్షన్ ఇచ్చారు. వీటి నిర్వహణ బాధ్యతలను సంబంధిత శాఖా ధికారులకు అప్పగించారు. అయితే ఆరు నెలలుగా వారు తమ బాధ్యతలను విస్మరించారు.

ప్రస్తుతం డ్రైనేజీల దుస్థితి ఇది

కాలనీలో సుమారు 43 మ్యాన్‌హోల్స్ ఉన్నాయి. వీటిని ఎప్పటికప్పుడు శుద్ధి చేయాల్సి ఉంది. ఈ పనులు సక్రమంగా సాగక ఇందులోని మురుగు నీరంతా రోడ్లు, వీధుల్లోనికి ప్రవే శించి దుర్గంధభరితంగా మారుతోంది. వీటిలోనికి మురుగు నీటిని తరలించే గొట్టాలు బ్లాక్ అయ్యాయి.


నిర్మాణంలో ఉన్న సుయాజ్ భవనం

అంతేకాకుండా వీధుల మధ్యలో మురుగు నీరు నిల్వ ఉంటోంది. దీంతో స్థానికులు అసౌకర్యానికి లోనవుతున్నారు. దుర్గంధభరిత వాతావరణంలో ఉండలేకపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం సమీపించడంతో మున్ముందు సమస్య మరింత తీవ్రంగా మారే అవకాశం ఉందని, ముందుగానే ఈ పరిస్థితిని చక్కదిద్దాలని పలువురు కోరుతున్నారు.


అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ మ్యాన్‌హోల్స్

అధికారులకు ఫిర్యాదు చేశాం



కాలనీలోని సమస్యలపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేశాం. జీవీఎంసీ కమిషనర్ ఈ కాలనీ సందర్శించిన సందర్భంలో ఆయనకు సైతం ఇక్కడి సమస్యలను నేరుగా వివరించాం. అయినా నేటివరకు ఎలాంటి స్పందన లేదు.

రాజాన శ్రీనివాస్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు

దోమల బెడదతో సతమతమవుతున్నాం



భారతీయ ఆహార సంస్థ గోదాం సమీపాన ఉండడంతో పెంకుపురుగుల బెడదతో సతమతమవుతున్నాం. దీనికి డ్రైనేజీల సమస్య కూడా తోడవడంతో దోమల బెడద పెరిగింది. రాత్రుళ్ల నిద్ర పట్టడంలేదు. ఇప్పటికైనా అధికారులు సమస్యలు పరిష్కరించాలి.

సీహెచ్ లక్ష్మి, 44వ వార్డు, కాలనీ

రాత్రి సమయంలో కునుకుపట్టడం లేదు



ఇళ్ల మధ్యలో డ్రైనేజీ నీరు నిల్వ ఉండడంతో రాత్రి సమయంలో దోమల బెడద మరింత అధికంగా ఉంది. దీంతో కునుకు పట్టడం లేదు. చంటి పిల్లలతో మరింత ఇబ్బందిగా ఉంటోంది.

ఈశ్వరమ్మ, కాలనీ గృహిణి

వ్యాధులు ప్రబలుతున్నాయి



కాలనీ ఆవరణలో డ్రైనేజీలు అధ్వానంగా ఉండడంతో దుర్గంధం వ్యాపిస్తోంది. దీనివల్ల ముక్కుమూసుకోవాల్సి వస్తోంది. దోమలు పెరగడంతో వ్యాధులు ప్రబలుతున్నాయి. చిన్న పిల్లలకు జ్వరాలు వస్తున్నాయి.

బి.లక్ష్మి, కాలనీ మహిళ


సమావేశంలో మాట్లాడుతున్న శంకరరావు

చంద్రబాబును విమర్శిస్తే సహించేది లేదు

టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు గంట్యాడ శంకరరావు

విశాఖపట్నం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడను విమర్శిస్తే సహించేదిలేదని ఆ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు గంట్యాడ శంకరరావు వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డిని హెచ్చరించారు. దొండపర్తిలోని కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో చంద్రబాబుపై జగన్ ఇష్టానుసారంగా విమర్శలు చేయడం తగదన్నారు. రాష్ట్రంలో టీడీపీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి జగన్ ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. ప్రజలంతా టీడీపీ వైపే మొగ్గు చూపిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అది చూసి తట్టుకోలేకే జగన్ విమర్శలు చేస్తున్నారన్నారు. సమావేశంలో ఎస్సీ నాయకులు వంకర ఆనంద్, పెద్దాడ పైడిరాజు, ముక్కి రామ కృష్ణ, బంగారు రవి శంకర్, ఈ ప్రసాద్, జి.శాంతకుమారి పాల్గొన్నారు.

నేడు ఆలయాల్లో శ్రావణ మాసం ప్రత్యేక పూజలు

అల్లిపురం: అల్లిపురం డీబీకే కాలనీ భవానీ శంకర ఆలయంలో ఈనెల 18న శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. రైల్వే రిజర్వేషన్ కార్యాలయం సమీపాన ఉన్న కనకదుర్గ ఆలయం, వైర్లెస్‌కాలనీ కోదండరామాలయం, బౌడరా రోడ్డు రామలింగేశ్వర ఆలయాల్లో శుక్రవారం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

కొనుగోలుదారులతో కిటకిట

నగరంలోని పలు మార్కెట్లు గురువారం కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. ఈనెల 18న శ్రావణ మాసం చివరి శుక్రవారం కావడంతో ఆలయాల్లోను, ఇళ్లలోనే లక్ష్మిదేవికి పూజలు నిర్వహించేందుకు భక్తులు పూజా సామగ్రి కొనుగోలు చేసేందుకు మార్కెట్లకు పోటెత్తారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు మార్కెట్లన్నీ కొనుగోలుదారులతో రద్దీగా కనిపించాయి. కొన్ని రకాల పూజా సామగ్రి ధరలు కూడా వ్యాపారులు పెంచేశారు. అల్లిపురం, రైతుబజారు, దొండపర్తి, రైల్వేన్యూకాలనీ తదితర ప్రాంతాల బజార్లన్నీ రద్దీగా ఉన్నాయి.

మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

కనకమహాలక్ష్మి ఆలయ ఈవో జ్యోతిమాధవి

వన్‌టౌన్: పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక ప్రతిమలను వాడాలని కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఈవో ఎస్.జ్యోతి మాధవి, స్వాతి ప్రమోటర్స్ చైర్మన్ మేడపాటి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం అమ్మవారి దేవస్థానానికి వచ్చిన భక్తులకు స్వాతి ప్రమోటర్స్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను, వినాయకచవితి వ్రతం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలుష్యాన్ని ఇచ్చే రంగుల ప్రతిమల స్థానంలో మట్టి ప్రతిమలను పూజించాలని కోరారు. ఈ ఏడాది 35 వేల మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నట్టు కృష్ణారెడ్డి తెలిపారు.



షిర్డీ సాయిబాబాకు ప్రత్యేక పూజలు

జ్ఞానాపురం: అల్లిపురం సౌత్‌జైలు రోడ్డులోని షిర్డీసాయిబాబాకు గురువారం ప్రత్యేక పూజలు, విశేష అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. రైల్వే న్యూకాలనీ షిర్డీసాయి ధ్యాన మందిరంలోని బాబాకు విశేష అర్చనలు జరిపారు. మధ్యాహ్నం అన్నదాన సేవలు ఏర్పాటుచేశారు. జెండా చెట్టువీధి, అంబేడ్కర్‌కాలనీ, పోలీస్ బ్యారెక్స్, అల్లిపురం సాయిబాబావీధిలోని షిర్డీ సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేశారు. గురువారం స్వామివారికి ప్రీతికరమైనరోజు కావడంతో పరిసర ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి పూజలు నిర్వహించారు.

ఘనంగా షిర్డీసాయి తిరువీధి ఉత్సవం

అల్లిపురం: అల్లిపురం సమీపాన ఉన్న వైర్లెస్‌కాలనీ కోదండ రామాలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి షిర్డీసాయికి తిరువీధి ఉత్సవాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాన్ని పురస్కరించుకుని స్వామి వారిని పల్లకీలో ప్రతిష్ఠించి వైర్లెస్‌కాలనీ, డీబీకే కాలనీ, దొండపర్తి, అల్లిపురం ప్రాంతాలమీదుగా సాగింది. తొలుత సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ప్రతినిధులు పి.ఆదిమోహనరెడ్డి, కాశాచారి పాల్గొన్నారు.

నేడు లక్షకుంకుమార్చనలు

జ్ఞానాపురం: జ్ఞానాపురం ఎర్నిమాంబ అమ్మవారి దేవస్థానంలో ఈనెల 18న శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి లక్ష కుంకుమార్చనలు నిర్వహిస్తున్నట్టు ఈవో కీర్తి శ్రీనివాసరావు తెలిపారు. అమ్మవారికి పూజలు నిర్వహించాలనుకునే భక్తులు ముందుగా వంద రూపాయలు చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. పూజాసామగ్రిని దేవస్థానం అందిస్తుందన్నారు. ఉదయం 9గంటలకు ఈపూజలు ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు.

నడవడానికి సరైన రహదారి సౌకర్యమే లేదు. పార్కింగ్‌కు స్థలం కానరాదు.. కానీ ఆ ప్రాంతంలో ఎంచక్కా మూడు అంతస్థుల భవన నిర్మాణం సజావుగా కొనసాగుతుండడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. జీవీఎంసీ 32వ వార్డులోని రామాలయం వీధి సమీపంలో ఈ అక్రమ నిర్మాణాన్ని చేపడుతున్నారు. జీవీఎంసీ నుంచి అనుమతి పొందిన ప్లానింగ్‌లో కాకుండా నిబంధనలకు విరుద్ధంగా తమకు నచ్చిన విధంగా నిర్మాణాన్ని కొనసాగిస్తున్నా అధికారులు మిన్నకుంటున్నారు.

అంతా ప్లానింగ్ మాయ

- 32వ వార్డులో అక్రమ నిర్మాణాలు
- ప్లానింగ్ మార్చి నిర్మిస్తున్నా పట్టించుకోని అధికారులు
- ఫిర్యాదులు అందినా స్పందించని గ్రేటర్
- రెండుసార్లు తొలగించినా నిర్మాణాలు కొనసాగింపు


అనుమతులు లేకుండా అదనపు భవన నిర్మాణాన్ని చేపడుతున్న దృశ్యం

తాటిచెట్లపాలెం : నగర పరిధిలోని 32వ వార్డులో అక్రమ నిర్మాణాలు బహిరంగ రహస్యమే.. అయినా అధికారులు కిమ్మనడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. స్వయంగా జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ ఆదేశించినా అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడంపై గ్రేటర్ అధికారులు అడ్డుకోవడం లేదన్న విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి.

జీవీఎంసీ 32వ వార్డు అక్కయ్యపాలెం రామాలయం వీధి సమీపంలో ఇం.నెం. 45-10-17లో ఓ వ్యక్తి అక్రమ నిర్మాణం చేపట్టారు. ఆ ఇంటి వైపు వెళ్లేందుకు ఐదు అడుగుల రహదారి కూడా లేదు. భవనం చుట్టూ ఎలాంటి ఖాళీ ప్రదేశం లేదు. ఇంకా చెప్పాలంటే ఆటో కూడా భవనం వద్దకు చేరే పరిస్థితి లేదు. కానీ, ఇక్కడ జీ+2 నిర్మాణాన్ని చేపట్టడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం సాగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. అత్యవసర పరిస్థితిలో అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకునే అవకాశమే లేదు. పార్కింగ్ చేసేందుకు సెల్లార్ సదుపాయం కూడా లేదు. ఇన్ని ప్రతికూలతలు ఉన్న స్థలంలో భారీ భవనం నిర్మాణానికి టౌన్‌ప్లానింగ్ అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారన్న సందేహం కలుగుతున్నది.

దీనికి తోడు అదనంగా మరో భవన నిర్మాణానికి బిల్డర్ శుక్రవారం నుంచి సెంట్రింగ్ పనులు చేపడుతున్నారు. అసలు ఈ భవనాలకు అనుమతులు ఎలా లభిస్తున్నాయో అర్థం కావడం లేదని స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. టౌన్‌ప్లానింగ్ విభాగానికి చెందిన కొందరు అధికారుల 'ఇతోధిక సహాయం' వల్లే ఇది సాధ్యపడుతున్నదని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ భవన నిర్మాణానికి లభించిన ప్లానింగ్ అనుమతి ఒకటైతే, నిర్మాణాన్ని మాత్రం మరో విధంగా చేపడుతున్నారని అంటున్నారు. ఇరుకు సందులో నిర్మిస్తున్న ఈ భారీ భవనాల వల్ల భవిష్యత్తులో పరిసర ఇళ్లవాసులకు ఇబ్బందులు ఎదురవడం ఖాయమని, అయినప్పటికీ అధికారులు అవేవీ పట్టించుకోకుండా ఇలాంటి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తుండడం అన్యాయమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ భవనాల అక్రమ నిర్మాణాలపై టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశామని, వారు


ద్విచక్ర వాహనం వెళ్లేందుకు వీలు లేని ప్రాంతంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం

స్పందించకుంటే జీవీఎంసీ కమిషనర్ దృష్టికి విషయాన్ని తీసుకెళతామని స్థానికులు కొందరు తెలిపారు. ఈ ప్రాంతంలో ఒకసారి పర్యటించిన జీవీఎంసీ కమిషనర్ ఇటువంటి అక్రమ నిర్మాణాలు ఈ ప్రాంతంలో జరుగుతున్నట్టు గుర్తించి అడ్డుకట్ట వేయాలని టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని, కానీ కమిషనర్ ఆదేశాలను ఎవరూ పట్టించుకోవడం లేదనిస్థానికులు అంటున్నారు.

ఇప్పటికి రెండుసార్లు తొలగించాం..

ఈ విషయమై జీవీఎంసీ వార్డు చైన్‌మన్ శ్రీనివాస రావు వద్ద ప్రస్తావించగా.. ఈ భవనాల నిర్మాణం జరుగుతున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయ న్నారు. గతంలో రెండుసార్లు అక్రమ నిర్మాణాలను తొలగించా మని, వరుస నాలుగు రోజులు సెలవులు వచ్చిన నేపథ్యంలో గుట్టు చప్పుడు కాకుండా బిల్డర్ అక్రమ నిర్మాణాలు సాగిస్తున్నారన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

అక్కయ్యపాలెం : జోన్-1 డివిజన్ పరిధిలోని 11 కేవీ సీతంపేట ఫీడర్‌కు మరమ్మతుల కారణంగా శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్టు ఈపీడీసీఎల్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ పి.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. సీతంపేట, విజయ ఆస్పత్రి, గురుద్వార్, శాంతిపురం, జీవీకే ప్లాజా, రామా ఆస్పతి ప్రాంతాల్లో ఉదయం తొమ్మిదిన్నర నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

లలితాపీఠంలో కవితా గోష్ఠి

అక్కయ్యపాలెం : విశాఖసాహితి ఆధ్వర్యంలో లలితాపీఠంలో గురువారం సాయంత్రం దేశభక్తి అంశంపై కవితాగోష్ఠి నిర్వహించారు. ఈ కవితా గోష్ఠిలో భాగవతుల కృష్ణారావు, జీకే సుబ్రహ్మణ్యం, భాగవతుల సత్యనారాయణమూర్తి, లలితా వాశిష్ట, పెద్దింటి శ్రావ్యలు కవితాగానం చేశారు. అలాగే కల్యాణ భారతి దేశభక్తిపై గానం చేశారు. ఈ కార్యక్రమంలో మంగు శివరామప్రసాద్, గండికోట విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

బెదిరింపు కేసులో కానిస్టేబుల్ విచారణ

సీతంపేట : నగరంలోని ఐదో పట్టణ పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న టి.రవి నుంచి తనకు రక్షణ కల్పించాలని కోరుతూ నగర పోలీసు కమిషనర్ యోగానంద్‌కు తాటిచెట్లపాలేనికి చెందిన అప్పలనాయుడు బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ కేసును విచారణ చేపట్టాలని సీపీ కార్యాలయం నుంచి నాలుగో పట్టణ పోలీసుస్టేషన్‌కు ఆదేశాలు అందాయి. వివరాలు ఇలా ఉన్నాయి. తాటిచెట్లపాలేనికి చెందిన అప్పలనాయుడుకి జ్యోతి అనే యువతితో కొద్ది కాలం క్రితం వివాహమైంది. ఆమెకు సోదరుడైన కానిస్టేబుల్ శంకర్, వారి తల్లిదండ్రులు వివాహం చేయించారు. అయితే జ్యోతి మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుం దని, ఆ విషయాన్ని అడిగితే శంకర్ తనను చంపుతానంటూ బెదిరిస్తున్నాడని సీపీకి ఇచ్చిన ఫిర్యాదులో అప్పలనాయుడు పేర్కొన్నాడు. సీపీ ఆదేశాల మేరకు సీఐ సత్యనారాయణ గురువారం కానిస్టేబుల్ శంకర్, ఇరువురు కుటుంబ సభ్యులకు విచారించారు. ఇరు కుటుంబాలు మాట్లాడుకొని వస్తామని తెలిపినట్టు సీఐ చెప్పారు. అప్పలనాయుడుకు పూర్తి స్థాయిలో రక్షణ కల్పిస్తామన్ని సీఐ తెలిపారు.

షిర్డీ సాయి ధ్యాన మందిరంలో అన్నదానం

అక్కయ్యపాలెం : రైల్వే ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న షిర్డీ సాయి ధ్యానమందిరంలో గురువారం మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మందిరం వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు మాట్లాడుతూ బాబా ధ్యాన మందిరంలో కొన్నేళ్ల నుంచి పేదలకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సాయంత్రం బాబా విగ్రహాన్ని ఊరేగించారు.


రుణాల గురించి వివరిస్తున్న అధికారులు

రుణమేళాకు భారీ స్పందన

అక్కయ్యపాలెం : జీవీఎంసీ జోన్-4కు సంబంధించి గురువారం స్థానిక షాదీఖానాలో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. వార్డుల వారీగా కేటాయించి స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జోనల్ కమిషనర్-4 రమణమూర్తి మాట్లాడుతూ రుణమేళాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. జీవీఎంసీ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్యాబ్యాంకు, ఏపీజీవీబీకి మూడొందలు, ఇతర బ్యాంకుల నుంచి మరో అయిదొందల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ 12, 32 వార్డుల అధ్యక్షులు దేముడు, మోకిని సత్తిబాబు, ఏపీడీ చిట్టిబాబు, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్లు నిబంధనలు పాటించాలి

సీతంపేట : ఆటోలను ఓవర్ లోడ్ లేకుండా నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని నాలుగో పట్టణ పీఎస్ ట్రాఫిక్ సీఐ భరత్‌కుమార్ స్పష్టం చేశారు. శాంతిపురం కూడలిలో ఆటోడ్రైవర్లతో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఆటోల ముందు భాగంలో పాసింజర్లను ఎక్కించకూడదని, అలాగే స్కూలు పిల్లలను తీసుకువెళ్లే ఆటో డ్రైవర్లు ఆటోలకు సేఫ్టీ రాడ్లు వేయించాలని, పరిమిత సంఖ్యలో పిల్లలను ఎక్కించాలన్నారు. ఆటో సామర్థ్య ధ్రువపత్రం, డ్రైవింగ్ లైసెన్స్ లేనిదే ఆటో నడపరాదని, ఒకవేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.


ఆటోడ్రైవర్లతో మాట్లాడుతున్న సీఐ భరత్‌కుమార్

రూ.40 వేలు చోరీ

తాటిచెట్లపాలెం : గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తలుపు తాళం పగులగొట్టి కప్‌బోర్డులో ఉన్న రూ.40 మే చోరీ చేశారంటూ బాధితుడు జి.ముత్యారాజు కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బర్మాక్యాంపునకు చెందిన ముత్యంరాజు ఈ నెల 11న కుటుంబ సభ్యులతో కలిసి అన్నవరంలో ఉంటున్న బంధువుల వివాహానికి వెళ్లారు. ఇంటికి చేరుకొనేసరికి తలుపు తాళం పగులగొట్టి ఉంది. లోపలకు వెళ్లి చూడగా కప్‌బోర్డులో ఉన్న నగదు చోరీ జరిగినట్టు గుర్తించారు. కంచరపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు.

మహిళ హ్యాండ్‌బ్యాగ్‌లో రూ15 వేలు, అర తులం బంగారం చోరీ

తాటిచెట్లపాలెం : ఆటోలో ప్రయాణిస్తుండగా తన హ్యాండ్‌బ్యాగులో ఉన్న పదిహేను వేలు రూపాయలు, అరతులం బంగారం చోరీ జరిగినట్టు బాధితురాలు ఎయిర్‌పోర్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కరాసలోని దుర్గాపురానికి చెందిన ఎ. దివ్యశ్రీ పూర్ణామార్కెట్ నుంచి ఆటోలో వస్తుండగా తన బ్యాగులో నగదు బంగారం చోరీ జరిగిందని తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

పెందుర్తి	7396660208	లంకెలపాలెం	9160903339
సబ్బవరం	9885969119	నరవ	7396557667
పరవాడ	9866787641	సబ్బవరం రూరల్	9885323135
వేపగుంట	9963949649		

శతశాతం అక్షరాస్యత సాధనకు కృషి చేయాలి



మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఎంపీపీ

పరవాడ: గ్రామాల్లో శతశాతం అక్షరాస్యత సాధనకు కృషి చేయాలని ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు పిలుపునిచ్చారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం సాక్షర భారత్ విలేజ్ కో ఆర్డినేటర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత కో ఆర్డినేటర్లపై ఉందన్నారు. క్రమం తప్పకుండా వయోజన కేంద్రాలను తెరిచి విధులను నిర్వర్తించాలని సూచించారు. అనంతరం ఈ నెల 20న నేషనల్ లిటరసీ మిషన్ అథారిటీ నిర్వహించనున్న ఎన్ఐవోఎస్ పరీక్షలకు సంబంధించి మెటీరియల్‌ను ఎంపీపీ అందజేశారు. ఈ కార్యక్రమంలో సాక్షర భారత్ మండల కో ఆర్డినేటర్ చీపురపల్లి శ్రీనివాసరావు, టీఎన్‌టీయుసీ నాయకులు రొంగలి గోపాలకృష్ణ, కోఆర్డినేటర్లు కోరుకొండ శ్రీనివాసరావు, లక్ష్మి, సన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభ తర్వాతే పరిహారం నిర్ణయిస్తాం

- భూములిచ్చిన వారికి అన్యాయం జరగదు
- అమృతపురం రైతులతో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బరాజు

సబ్బవరం,రూరల్ : అనకాపల్లి - ఆనందపురం ఆరు లేన్ల రహదారి విస్తరణకు భూములిచ్చిన రైతులకు అన్యాయం జరగనివ్వమని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (జాతీయ రహదారుల) ఎ.సుబ్బరాజు పేర్కొన్నారు. మండలంలోని అమృతపురం రెవెన్యూ పరిధిలో సూరెడ్డి పాలెం వద్ద గురువారం సర్వే ప్రారంభించారు. అక్కడకు వచ్చిన రైతులు పలు అనుమానాలను ఆయన వద్ద ప్రస్తావించారు. రైతులకు ఎంత పరిహారం ఇస్తారు. భూముల్లో ఉన్న ఏ చెట్టుకు ఎంత ఇస్తారన్నదీ తేల్చలేదన్నారు. ఇంత వరకూ ఏ అధికారులు రైతులతో సమావేశం ఏర్పాటు చేయాలేదన్నారు. అనంతరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్బరాజు మాట్లాడుతూ సర్వే ముగిసిన అనంతరం 3జీ నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత సబ్బవరం తహసీల్దార్ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహిస్తామన్నారు. ఏ రైతు వద్ద ఎంత భూమి తీసుకున్నాం, అందులో ఏ పంట ఉంది, ఎన్ని చెట్లు ఉన్నాయి తదితర




రైతులతో మాట్లాడుతున్న సుబ్బరాజు

వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. ఆయా వివరాల ప్రకారం పరిహారం ఎంతో అక్కడే ప్రకటిస్తామన్నారు. రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే అక్కడే నివృత్తి చేస్తామన్నారు. పూర్తిగా భూమి కోల్పోతున్న వారికి ఏదైనా ఉపాధి కల్పించాలని పలువురు విజ్ఞప్తి చేయగా అటువంటి వారి కోసం ప్రత్యేక జాబితా తయారుచేయాలని స్థానిక అధికారులను సుబ్బరాజు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమణ, సర్వేయర్ వెంకటేష్, రామారావు, వీఆర్వో సురేష్, రైతులు సూరెడ్డి అప్పలనాయుడు, పైడిం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

22న నర్సింగబిల్లి అమ్మవారి పండగ

వేపగుంట : నాయుడుతోట రవినగర్‌లో ఉన్న నర్సింగబిల్లి అమ్మవారి పండగను ఈనెల 22న నిర్వహించేందుకు గ్రామ పెద్దలు నిర్ణయించారు. పండుగ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నసంతర్పణ తదితర కార్యక్రమాలు నిర్వహించేందుకు, ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు నిర్ణయించారు. వేపగుంట నాయుడుతోట పరిసర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా కమిటి, గ్రామ పెద్దలు ఏర్పాట్లు చేస్తున్నారు.



'ఆదినారాయణరెడ్డిపై రాజద్రోహం కేసు పెట్టాలి'

- ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధుల డిమాండ్



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సభ్యులు

పరవాడ: రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డిపై రాజద్రోహం కేసు నమోదు చేయాలని మండల ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పరవాడ తహసీల్దార్ మల్లేశ్వరరావును కలిసి వినతి పత్రం అందజేశారు. దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రిని పదవి నుంచి తొలగించి తక్షణమే అరెస్టు చేయాలని అందులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ముకలపల్లి డేవిడ్ రాజు, ఈరుగుల ప్రసాద్, శివలంక నర్సింగరావు, రాంబాబు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

భూలోకమాంబ ఆలయానికి ముఖద్వారం ఏర్పాటు

పరవాడ: పరవాడ మండల పరిషత్ జంక్షన్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న భూలోకమాంబ అమ్మవారి ఆలయ ముఖద్వారం ఏర్పాటు కార్యక్రమాన్ని గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఆలయం ముఖద్వారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చుక్క రామునాయుడు, ఎంపీటీసీ సభ్యులు పైలా శ్రీనివాసరావు, శిరపురపు అప్పలనాయుడు, స్థానిక నాయకులు పైలా రమణబాబు, పోతల అప్పలనాయుడు, పైలా పోతినాయుడు, పైలా హరీశ్, బండారు రామారావు తదితరులు పాల్గొన్నారు.

రైతు బజారులో స్టాళ్ల కొరత

నేలపైనే దుకాణాల ఏర్పాటు
వర్షమొస్తే సాగని విక్రయాలు
గోపాలపట్నంలో రైతుల ఇబ్బందులు
స్టాళ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్

గోపాలపట్నం: రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు నగర ప్రజలకు తక్కువ ధరలకే కూరగాయలు అందించడానికి ఏర్పాటు చేసిన రైతుబజారుల్లో వర్తకులకు స్టాళ్ల కొరత ఏళ్ల తరబడి వెధిస్తోంది. చాలా మంది వర్తకులు తమ ఉత్పత్తులను నేలపైన పెట్టే వ్యాపారం చేస్తున్నారు. అయితే వర్షం కురిస్తే మాత్రం వ్యాపారం సాగక వర్తకులు దుకాణాలు మూసుకుంటున్నారు. నగరంలోని గోపాలపట్నం రైతుబజారులో 200 మందికి పైగా కూరగాయాలు తదితర నిత్యావసర సరుకులను విక్రయిస్తుంటారు. వీరిలో 70శాతం మంది రైతులు ఉండగా, డ్వాక్రా సంఘాల సభ్యులు, ఎగ్‌స్టాల్‌లు, పూలు, గృహమిత్ర, సూపర్ బజారు, డెయిరీ కౌంటర్, దివ్యాంగ వ్యాపారులు కలిపి 30శాతం మంది ఉంటారు. బజారులో వ్యాపారం చేసే వారు 200 మందికి పైగా ఉంటే బజారులో కేవలం 170 స్టాళ్లు మాత్రమే ఉన్నాయి. దీంతో చాలా మంది నేలపైనే తమ వస్తువులు పెట్టి విక్రయించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. నేలపై వ్యాపారం చేస్తే నీడ లేకపోవడంతో కూరగాయలు పాడవుతున్నాయని వారు వాపోతున్నారు. దీంతోపాటు బజారులో విక్రయించగా మిగిలిన కూరగాయలను నిల్వచేసేందుకు ఇబ్బందిగా కూడా ఉంటుంది. ఇక వర్షాలు కురిస్తే దుకాణాలు మూసివేయాల్సిన పరిస్థితి ఉంది.



నేలపై సరుకులు వేసి విక్రయిస్తున్న దృశ్యం

బజారులో స్టాళ్ల కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతుబజారులో రెండేళ్ల కిందట చెట్లను ఆనుకుని నిర్మించిన కొన్ని స్టాళ్ల ప్రస్తుతం శిథిలావస్థకు చేరుతున్నాయి. వీటిలో సాధారణ రోజుల్లోనే వ్యాపారం చేసేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక వర్షాలు కురిస్తే మాత్రం కూరగాయలు తడిసిపోయే ప్రమాదం ఉండడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. బజారులో సువిశాలమైన ప్రాంగణం ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో స్టాళ్ల నిర్మాణం చేపట్టడానికి అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో వర్తకులు, వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా మార్కెటింగ్ శాఖ అధికారులు దృష్టిసారించి బజారు అభివృద్ధి చేపట్టడానికి చర్యలు చేపట్టాలని వర్తకులు కోరుతున్నారు.



హెచ్‌ఎం సుబ్బారావును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులే భవిష్యత్తు మార్గ నిర్దేశకులు

జీవీఎంసీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సుబ్బారావు

మల్కాపురం: విద్యార్థులే రేపటి భారత దేశానికి మార్గదర్శకులని వారి ఉన్నత భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు అన్నారు. ఆగస్టు 15న ఉత్తమ పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా ఆయనను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గురువారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా హెచ్‌ఎం సుబ్బారావు మాట్లాడుతూ ఈ అవార్డులు తనపై మరింత బాధ్యతను పెంచాయన్నారు. తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల సహకారంతోనే మంచి ఫలితాలను సాధిస్తున్నామని తెలిపారు. విద్యార్థులను అభ్యున్నతికి తన సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయుడు కుమార్ అధ్యక్షత వహించారు. జీవీఎంసీ ప్రాథమిక పాఠశాల సూపర్‌వైజర్ రమణకుమారి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాటాడుతున్న మళ్ల విజయప్రసాద్

గ్రేటర్ ఎన్నికలకు సిద్ధం కావాలి

వైసీపీ నేత మళ్ల విజయప్రసాద్

గోపాలపట్నం: గ్రేటర్ ఎన్నికలకు సిద్ధం కావాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసి వైసీపీ అభ్యర్థుల విజయానికి పార్టీ కృషిచేయాలని వైసీపీ పశ్చిమ ఇన్‌చార్జి మళ్ల విజయప్రసాద్ కోరారు. నగరంలోని మళ్ల క్యాంప్ కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వార్డు అధ్యక్షులు, ముఖ్య నేతలతో గురువారం రాత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విజయప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ అధ్యక్షుడు జగన్మోహనరెడ్డి ఇటీవల ప్రకటించిన నవరత్నాల పథకాలను ప్రజలకు తెలియజేయాలని టీడీపీ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రచారం చేసి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జియ్యాని శ్రీధర్, ట్రేడ్‌యూనియన్ అధ్యక్షుడు కె.బద్రినాథ్, వార్డు అధ్యక్షులు దొడ్డికిరణ్, ప్రసాదరెడ్డి,గొర్లె అప్పలస్వామినాయుడు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛ సంవాద్

విశాఖపట్నం: తూర్పుకోస్తా రైల్వే వాల్తేరు డివిజన్ నిర్వహిస్తున్న స్వచ్ఛతా పక్వాడా పక్షోత్సవాల్లో భాగంగా గురువారం రైల్వే స్టేషన్‌లో పరిశుభ్రతపై అవగాహన (స్వచ్ఛ సంవాద్) కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వాల్తేరు డివిజన్ డీసీఎం కో ఆర్డినేషన్ సునీల్‌కుమార్, స్టేషన్ డైరెక్టర్ దివాకర్ పండా, కమర్షియల్ మేనేజర్ రామకృష్ణ, ప్రభాకర్‌తోపాటు సంత్ నిరంకారి మిషన్ సేవాదళ్ సభ్యులు, జ్ఞానాపురం ప్రవేశద్వారం వద్ద ఆటోడ్రైవర్ల యూనియన్ సభ్యులు రైల్వేస్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్‌లు శుభ్రం చేశారు.



చంద్రనగర్‌లోని ఫుట్‌ఓవర్ వంతెన

ఫుట్ ఓవర్ వంతెనపై అంధకారం

వెలగని విద్యుత్ దీపాలతో ముసురుకున్న చీకట్లు
రాత్రివేళలో ఫుట్‌ఓవర్‌పై మలమూత్ర విసర్జన
ఇబ్బందులు పడుతున్న పాదచారులు

గోపాలపట్నం: సింహాచలం రైల్వేస్టేషన్ నుంచి చంద్రనగర్ గ్రామాన్ని కలిపే ఫుట్‌ఓవర్ వంతెనపై మూడు రోజులుగా విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. ఫుట్‌ఓవర్ దిగువన వున్న చంద్రనగర్, యల్లపువానిపాలెం, సూర్యనగర్, గణేష్‌నగర్ ప్రాంతాలకు చెందినవందలాది మంది పాదచారులు గోపాలపట్నం ప్రధాన రహదారిని చేరాలంటే ఈ ఫుట్‌ఓవర్ వంతెనే ఆధారం. తెల్లవారుజాము నుంచి రాత్రి 10 గంటల వరకూ ఫుట్‌ఓవర్ వంతెనపై పాదచారులు రాకపోకలు సాగిస్తూనే ఉంటారు. ఈ క్రమంలో చీకటి పడితే ఫుట్‌ఓవర్ వంతెనపై విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో పాదచారులు భీతిల్లుతున్నారు. ఫుట్‌ఓవర్ వంతెనపై గతంలో పలు సందర్భాల్లో చోరీలు జరగడంతో పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు. వెంటనే ఫుట్‌ఓవర్ వంతెనపై విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఫుట్‌ఓవర్ వంతెనపై మలమూత్రవిసర్జన..

ఫుట్‌ఓవర్ వంతెనపై పాతగోపాలపట్నంను కలిపే కనెక్టింగ్ వంతెన వద్ద కొంతమంది మలమూత్ర విసర్జన చేయడంతో పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. వంతెనపై రాకపోకలు సాగించే సమయంలో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం చీకటిగా ఉండటంతో వంతెన మరింత దుర్భరంగా మారి పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. ఫుట్‌ఓవర్ వంతెనపై మలమూత్ర విసర్జన చేయకుండా చర్యలు చేపట్టాలని పాదచారులు కోరుతున్నారు.



ఉత్సవ రాటను వేస్తున్న పోతలనాయుడు

ఘనంగా వినాయక చవితి రాట ఉత్సవం

ఆర్పీపేట: జీవీఎంసీ 41వ వార్డు తుమ్మడిపాలెంలో నిర్వహించనున్న వినాయక నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం రాట ఉత్సవాన్ని నిర్వహించారు. మూడు దశాబ్దాలుగా ఈ ప్రాంతంలో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. రాట మహోత్సవంలో టీడీపీ స్థానిక నాయకులు పోతలనాయుడు, పి.కృష్ణవేణి, వైసీపీ నాయకులు ముర్రువాణి, నానాజీ, కె.రామకృష్ణ, కె.శ్రీను పాల్గొన్నారు.

సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మొల్లి రమణబాబు

విశాఖపట్నం: సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మొల్లి రమణబాబు నియమితులయ్యారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వుల్లిపాయల శంకరయ్య గురువారం నియామక పత్రాలు అందించారు.

రాత్రి వేళల్లో ఆక్రమ నిర్మాణాలు

జిల్లా పరిషత్ స్థలంలో షాపుల నిర్మాణం

గోపాలపట్నం: జిల్లా పరిషత్ అధికారుల తత్సారం, భూపరిరక్షణలో నిర్లక్ష్యం వెరసి గోపాలపట్నంలోని రూ.కోట్లు విలువ చేసే జిల్లా పరిషత్ స్థలం ఆక్రమణలలో చిక్కుకుంటోంది. ఈ స్థలంలో ఆక్రమణలపై అధికారులు దృష్టిసారించకపోవడంతో రాత్రి వేళల్లో నిర్మాణాలు నిరాటంకంగా సాగుతున్నాయి. వివరాల్లోకి వెళితే గోపాలపట్నం రైల్వేస్టేషన్ సమీపంలోని సుమారు 2 ఎకరాల జిల్లా పరిషత్ స్థలంలో దశలవారీగా జరిగిన ఆక్రమణదారుల చేతుల్లోకిపోగా ప్రస్తుతం కేవలం 500 గజాల స్థలం మాత్రమే మిగిలింది. గోపాలపట్నం ప్రధాన రహదారికి ఆనుకుని నడిబొడ్డున ఉన్న ఈ స్థలం విలువ ప్రస్తుతం రూ.కోట్లులో ఉంటుంది. అయితే ఈ స్థలంలో నాలుగుదశాబ్దాల కిందట అప్పన్న భక్తుల కోసం నిర్మించిన వసతి గృహాలు శిథిలావస్థకు చేరడంతో ప్రస్తుతం ఈ వసతి గృహాలు నేడు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయి. ఇదిలా ఉంటే వసతి గృహాలకు ఆనుకుని ఉన్న స్థలాలు కొద్ది కొద్దిగా ఆక్రమణదారుల చేతుల్లోకి పోతున్నాయి. గతంలో కొంతమంది ఈ స్థలాన్ని ఆక్రమించి దుకాణాలు నిర్మించారు. ప్రస్తుతం మళ్లీ ఈ స్థలంపై ఆక్రమణదారుల కన్నుపడింది. ఇటీవల రెండు రోజుల నుంచి జడ్పీ స్థలాన్ని ఆక్రమిస్తూ రాత్రివేళల్లో కొందరు నిర్మాణాలు చేపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా పరిషత్ అధికారులు దృష్టిసారించి ఆక్రమణల బారిన పడుతున్న జిల్లా పరిషత్ స్థలాన్ని పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు.



జిల్లా పరిషత్ స్థలంలో నిర్మిస్తున్న దుకాణం

తాగునీరు వృథా!



52వ వార్డులో ఎక్కడికక్కడే పైప్‌లైన్లు లీక్

నీటికి అవస్థలు.. పట్టించుకోని అధికారులు

మరమ్మతులు చేపట్టాలని కోరుతున్న ప్రజలు



రోడ్డుపై పారుతున్న తాగునీరు

పెదగంట్యాడ: నిరంతరం తాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చర్యలు చేపడుతుండగా కింది స్థాయి సిబ్బంది మాత్రం ఇదేమీ తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. జోనల్ నీటి సరఫరా అధికారుల తీరే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ. జీవీఎంసీ 52వ వార్డు హెచ్‌బీ కాలనీ, బాబూజగ్జీవన్‌రామ్ కాలనీలకు ఆనుకుని ఉన్న పైప్ లీక్ అయి కొద్దికాలంగా తాగునీరు వృథాగా మురుగుకాలువలో కలిసి పోతోంది. ఓవైపు తాగునీరు సక్రమంగా సరఫరా జరగక ప్రజలు సతమతమవుతుంటే మరోవైపు ఇలా వృథాగా పోతున్నా అధికారులు స్పందించడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై ఇప్పటికే అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందన శూన్యమని చెబుతున్నారు. ఇప్పటికైనా పైప్‌లైన్ల మరమ్మతులపై దృష్టిసారించాలని స్థానికులు కోరుతున్నారు.

పైప్‌లైన్లకు మరమ్మతులు చేయాలి

వరలక్ష్మి, బాబూజగ్జీవన్‌రామ్ కాలనీ



పైప్‌లైన్లు లీక్ అయి బాబూ జగ్జీవన్‌రామ్ కాలనీలో నీరు వృథాగా మురుగు కాలువలో కలిసిపోతోంది. రోజులు తరబడి నీరు వృథాగా పోతున్నా అధికారుల్లో మాత్రం చలనం రావడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

నీటి కోసం అవస్థలు

పెంటారావు, హెచ్‌బీ కాలనీ



తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. మునిసిపల్ కొళాయిల నుంచి నీటి సరఫరాలో సమయ పాలన లేకపోవడం, తగినంత నీరు రాక ట్యాంకర్లపై ఆధారపడవలసి వస్తోంది. అధికారులు పైప్‌లైన్ల మరమ్మతులపై దృష్టిపెట్టాలి.

ఆరాధన

షిర్డీసాయికి ప్రత్యేక అలంకరణ



అగనంపూడి: షిర్డీ సాయి ఆలయంలో గురువారం సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తెల్లవారుజాము నుంచే స్వామివారికి దర్శించికొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సేవా సమితి ప్రతినిధులు ప్రసాద వితరణ చేపట్టారు. భక్తి గీతాలు, భజనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రతినిధులు కొయ్య వెంకటరమణరెడ్డి, రామారావు, కె.వి.నరసింహం, గోవిందరావు, శంభుడు పాల్గొన్నారు.

రేపటి నుంచి సత్తెమ్మతల్లి పండుగ



గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ఉత్సవకమిటీ సభ్యులు

పెదగంట్యాడ: భానోజీ కాలనీలో సత్తెమ్మతల్లి అమ్మవారు పండుగ ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన గోడ పత్రికను గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో దొడ్డి రమణ, విల్లూరి శ్రీనివాసరావు, సుజాత, తాతారావు, శివ, నాయుడు, కోటి, నర్సింగరావు, సింహాచలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

20న మాతృభాషా దినోత్సవం

ఉక్కుటౌన్‌షిప్: విశాఖ స్టీల్‌ప్లాంట్ కల్చరల్ అసోసియేషన్ (విస్కా) ఆధ్వర్యంలో ఈ నెల 20న మాతృభాషా దినోత్సవం నిర్వహించనున్నామని కార్యదర్శి ఎ.కేశవరావు తెలిపారు. తెలుగు వ్యాసరచన పోటీలు స్టీల్ ప్లాంట్ స్టీల్ క్లబ్‌లో నిర్వహించనున్నామని తెలిపారు. ఈ వ్యాస రచన పోటీల్లో పాల్గొనదలచిన విద్యార్థులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9701348760, 8333018605 నంబర్లలో సంప్రతించాలని సూచించారు.

20న 'నిధి అన్వేషణ' పోటీలు

ఉక్కుటౌన్‌షిప్: యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉక్కునగరం యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఈ నెల 20న 'నిధి అన్వేషణ'పై పోటీలు నిర్వహించనున్నామని చైర్మన్ కృష్ణమూర్తి తెలిపారు. ఈ పోటీల్లో విజయం సాధించిన వారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు. పోటీల్లో పాల్గొదలచిన వారు 9849142476, 8985080595 నంబర్లలో సంప్రతించాలని సూచించారు.

'భక్తిభావం అలవర్చుకోవాలి'

అగనంపూడి: దివ్య జ్యోతి భవనం వద్ద ప్రజాపిత ఈశ్వరీయ విశ్వవిద్యాలయం బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలను సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ బీకే సోమేశ్వరి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలంతా భక్తిభావాలతో మెలగాలని సూచించారు. అనంతరం శ్రీకృష్ణ లీలలు వివరించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రామకోటి, గోవిందరావు, రాజు, మమత, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ఆర్థిక ప్రయోజనాలే ఇంటక్ ధ్యేయం: మంత్రి



మాట్లాడుతున్న మంత్రి రాజశేఖర్

ఉక్కుటౌన్‌షిప్: ఉక్కు ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించడమే ఇంటక్ ప్రధాన ధ్యేయమని గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. యూనియన్ కార్యాలయంలో గురువారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటక్ గుర్తింపులోకి వచ్చిన తరువాత చాలా వరకు కార్మికులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించామన్నారు. ఉద్యోగుల సమస్యలపై ప్రధానంగా దృష్టిసారించి పరిష్కరించామన్నారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు గంధం వెంకటరావు, నాయకులు డి.సంపూర్ణం, బి.మురళీరాజు, నీరుకొండ రామచంద్రరావు, నమ్మి అప్పలనాయుడు, మరిసె రామచంద్రరావు, ఎండి.రఫీ, గోపిశెట్టి వెంకటరావు, మిండి దేముడు, అప్పలనాయుడు, దుర్గాప్రసాద్, పైడికొండ, రసూల్‌బేగ్, రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆదిభట్ల నారాయణదాసుకు ఘన నివాళి



నారాయణదాసుకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పెదగంట్యాడ: హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు 154వ జయంతి సభ సాహిత్యసుధ ఆధ్వర్యంలో బర్మా కాలనీలో గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రుషి సేవా సంస్థ అధ్యక్షుడు చిక్కా సత్యనారాయణ ఆదిభట్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిక్కా మాట్లాడుతూ ఆదిభట్ల బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు. కార్యక్రమంలో అద్దంకి రాఘవాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

అగనంపూడి: షిర్డీసాయి మందిరంలో స్వామి ప్రమోటర్స్ సౌజన్యంతో గురువారం 500 మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు. సంస్థ ప్రతినిధి కృష్ణారెడ్డి విచ్చేసి విగ్రహాలను భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతిఒక్కరూ మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు కొయ్య వెంకటరమణరెడ్డి, వ్యాసశర్మ, కేవీ నర్సింహం శ్రీదేవి, లాలీవతి, పంకజం, సుజాత పాల్గొన్నారు.

'డిజైర్' పిల్లలకు చేయూత

శ్రీనగర్: డిజైర్ చిన్నారులకు సేవ చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని సేవామార్గ్ సొసైటీ అధ్యక్షులు ప్రభుదాస్ అన్నారు. 61 వార్డు శ్రీనగర్‌లో గురువారం సేవామార్గ్ సొసైటీ ఆధ్వర్యంలో డిజైర్ చిన్నారులు ప్రవీణ్, గీతకు జన్మదినం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతు ఆపదలో ఉన్నవారికి సాయం చేసే గుణం ఉండాలన్నారు. హెచ్ఐవీ చిన్నారులకు నిత్యావసర వస్తువులు, విద్యా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముత్యాలు, శివప్రసాద్, టి.శ్రీను, లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడి చేరిన సత్యసాయి రథం

అగనంపూడి: ఒడిశాలోని పూరీ నుంచి అనంతపురంలో సత్యసాయి ఆశ్రమానికి వెళ్తున్న సత్యసాయి రథయాత్రకు అగనంపూడిలో స్థానిక సత్యసాయి భజన మండలి ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. 14న పూరీలో 30 మంది భక్త బృందంతో రథయాత్ర బయలుదేరినట్టు చెప్పారు. ఈనెల 25 నాటికి పుట్టపర్తిలోని సత్యసాయి ఆశ్రమానికి చేరుకునే లక్ష్యంతో రథయాత్ర సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో భజన మండలి ప్రతినిధులు బలిరెడ్డి సత్యనారాయణ, అల్లం శ్రీనివాస్, రామకృష్ణ, విందుల రామారావు, ఎల్వీ రామన్, వరహాలు, రమాదేవి, వరలక్ష్మి, సుజాత, పద్మలత, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు చీరలు పంపిణీ

పెదగంట్యాడ: నడుపూరులో నూకాంబిక అమ్మవారి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం అనుపు మహోత్సవం సందర్భంగా వేకువజాము నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పేదలకు చీరలు పంపిణీ చేశారు. సాయంత్రం అమ్మవారిని ఊరేగించారు. కార్యక్రమంలో ఇందల ఈశ్వరరావు, వెంకటరమణ, రాముునాయుడు, అప్పారావు, రాంబాబు, అప్పారావు, సోమునాయుడు, రాంబాబు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి చేయాలి

పెదగంట్యాడ: దయాళ్‌నగర్‌లోని వసతి గృహ విద్యార్థులకు సత్యసాయి ఆదర్శ సేవా కేంద్రం సభ్యులు వాటర్ ఫిల్టర్, రగ్గులు, స్టీల్ సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి గల్లా శంకరసాయిరామ్ మాట్లాడుతూ విద్యార్థులంతా క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో అన్నపూర్ణ, మోహన్‌కుమార్, అనురాధ, అప్పారావు, ముసలయ్య, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.